Vol No II
No 2

27th March, 1967
(Monday)
6th, Chaitra, 1889 S E

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Papers laid on the Table | |
| Amendment to Rule 22 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 .. | 105 |
| Point of Information | |
| *re* Rationalisation of land revenue .. | 105 |
| Presentation of the supplementary Demands for Grants for further expenditure for 1966-67 | 108 |
| Vote on Account (Budget) for the year 1967-68. (Discussion not concluded) . | 109 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

---

*Seventh Day of the First Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 27th March, 1967
The House met at Half Past Eight of the Clock

*(Mr Speaker in the Chair)*

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENT TO RULE 22 OF THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES RULES, 1964

The Minister for Co-operation (Sri K Vijaya Bhaskara Reddy) - Sir, I beg to lay on the Table a copy of the Notification issued in G O Ms No 2515 F & A dated 22 8-66 relating to the amendment to Rule 22 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964, and published in the Extraordinary issue of the *Andhra Pradesh Gazette* dated 23-8-1966, notification issued in G O Ms 2905 F & A dated 15-10-1966, relating to the amendment to rule 18 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964, and published in the Extraordinary issue of the *Andhra Pradesh Gazette* dated 15-10-1966 and the notification issued in Memorandum No 944/Legislation/66 3 dated 15 11-1966 relating to further amendment to the notification issued in G O Ms No 2905, F & A dated 15-10-1966 as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Co-operatives Societie Act, 1964

Mr Speaker – Papers laid on the Table of the House

## POINT OF INFORMATION

### *re* –RATIONALISATION OF LAND REVENUE

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య (సత్తెనపల్లి) –అధ్యక్షా, నేను బ్రీచ్ ఆఫ్ కన్వెన్షన్ తమ దృష్టికి తీసుకురావలసివుంది ఇది వరకు కన్వెన్షన్ ఏమిటంటే ముఖ్యమైన నోటిఫికేషన్స్ ఏమైన వుంటే మన హౌస్ సమావేశం అవుతూవుంటే

ముందు అక్కడ చేయాలని ఇవాళ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ డెయిలీలో రేషన లైజేషన్ ఆఫ్ లాండ్ రెవిన్యూ స్కీమ్ ఫైనలైజ్డ్ అని వచ్చింది అది ఎగ్జాటిప్ డిటైల్స్‌తో వచ్చింది

మిస్టర్ స్పీకర్ - పాలసీ స్టేట్‌మెంటా ?

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య - అవునండి తమరు ఇది వరకు రూలింగ్ ఇచ్చారు

Mr Speaker — When the House is in session, the Government must first bring it to the notice of the House before they release it to the press or the general public, that is what he is saying Please pass it on

Sri Vavilala Gopalakrishnayya —It reads "Rationalisation of Land Revenue Scheme finalised "

Mr Speaker — He need not read the whole thing Let us see what the Minister has got to say about that

The Minister for Revenue (Sri V B Raju) — We are as innocent as you and we don t know anything about it We have not given it to the press and I don't know how it has found a place there

Sri S Vemayya (Sarvepalli) — We are very sorry to imagine how it can go without the knowledge of the Government

Sri T Nagi Reddy (Ananthapur) — Or can it be said, Sir, that the Government thinks that what has come in the press is not true and is entirely false

Sri V B Raju — I have already submitted we are innocent

Sri T Nagi Reddy — Innocent of what ? Innocent of getting out of their hands or innocent of the very authority itself ?

Sri V B Raju — We don't know anything about it

Sri C V K Rao (Kakinda) — Are the facts stated therein correct ? Can the Minster

Sri V B Raju — I have not gone through it If there is anything, I will submit to the House

Sri C V K Rao — I wish to ask the Minister whether we may take the facts mentioned therein as correct or not If they are correct, is he prepared to go into the whole thing ?

Sri T Nagi Reddy — He need not take time to go into the detailed proceedings of the report The point is, he can just glance it and say whether it has emanated from the Secretariat of his own or it has emanated from the minds of the Express News Service itself He can do it in a matter of minutes It does not take much time

Mr Speaker — Please pass it on to me

(The newspaper was passed on to the Hon'ble Speaker)

Sri V B Raju — I can assure the House that nothing has gone from the Minister and if anything has gone from the Secretariat I will enquire and let the House know tomorrow

Sri C V K Rao — We are not prepared to accept the Minister s statement

Mr Speaker — Let him go through it Whether the hon Member accepts or not, he is making a statement of fact It is for him to believe or not If he does not believe nobody can help it

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - దీనిలో వున్న కంటెంట్స్‌కు గవర్నమెంటు పాలసీకి సంబంధంలేదంటె we will accept innocence అది లేకుండా కాగితం వెళ్ళింది మాకు రెస్పాన్సిబిలిటి లేదంటే that cannot be accepted

Mr Speaker — The point is like this Even if the contents of that statement are correct, the question is as to how that information has leaked out to the press Whether that information was furnished to the press by a member of the Government, any Minister or some Secretary or anybody, that is a thing which we have got to ascertain Now the concerned Minister says that he has absolutely no knowledge as to how it came into the hands of the press people, that they have not released any statement to the press, that they have not leaked out this information to the public That is what he has said

Sri V B Raju — Exactly, Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అసలు స్టేట్మెంటు ఎవరు ఇచ్చారో మాకు తెలియదు స్టేట్‌మెంట్‌లో కంటెంట్సు మాకు తెలియదంటున్నారు. అది చెప్పండి

Sri V B Raju — I can assure the House that I am not even aware of the contents of this statement either The Minister had no scope to go through such a document till now after assuming charge, Sir We don t know from where it has come suddenly We are taken by surprise and Government should be allowed time to know about it

Mr Speaker — It looks from that statement as though the Government have taken a decision regarding the Policy of Land Revenue etc etc

Sri V B Raju — I can submit that the Government has not taken a Policy decision on this matter As it was stated by the Chief Minister yesterday, also, the Government is still considering many alternatives and it has not taken any policy decision till now

శ్రీ టి నాగిరెడ్డి - ఇప్పుడొచ్చిన సమస్యంతా ఒకటే, వారు నాకు తెలియదు, నేను చూడలేదు అని అంటున్నారు

Mr Speaker — He goes beyond and says that they have not taken any decision

Sri T Nagi Reddy — They may not have taken any decision, but one thing I would like to know is, even in the process of discussion when we have been questioning about it in the course of our

speeches and questions here every day, it was the duty of the Government to give out whatever opinions they think they are discussing to the House first — instead of giving it to the press - especially when the Legislature is sitting But when such a thing appears in the press even without the knowledge of the Minister, then it is such a serious matter that one of the points which are under the consideration of the Government comes out of his own Department without his knowledge Then, something has to be done very seriously with that and I wish to ask does the Government and the Minister propose to take this as a serious derilection of duty

Mr Speaker — Now that he has brought it to the notice of the Government, let us see what action they are taking

Sri T Nagi Reddy — Number of times they have said when the questions are not answered properly, they will take action At least for this thing what action are they going to take ?

Sri V B Raju — In fact, I had no time physically this morning to go through the paper I entered the House and this matter has been brought to the notice of the Government and then the Government must be allowed an opportunity to know what exactly it is

Mr Speaker — Let us wait and see

Sri T Nagi Reddy — That is, he must know who is the Super Minister behind the back

Sri V B Raju — We can't be taken by surprise We cannot be compelled to say everything immediately

## PRESENTATION OF THE SUPPLEMENTARY DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE FOR 1966-67

The Chief Minister (Sri K Brahmananda Reddy) — Sir, I beg to present the supplementary statement of Demands for Grants for further expenditure for 1966-67

Mr Speaker — Supplementary Demands presented

Now, I am to announce to the House that the latest hour for the receipt of Cut motions on supplementary estimates of expenditure is 3 P M 28th March, 1967, i e , tomorrow and such motions that are on received afterwards will not be accepted Now, we will take up general discussion on the budget for 1967-68

Sri C V K Rao — Sir, on a matter of clarification Now, along with the presentation of the supplementary estimates of expenditure, it has been the practice that Demands for Excess Expenditure also should be presented How is that the Chief Minister who is also the Minister for Finance has not done so That has been done at the last session,

Mr Speaker — There are no Excess demands, only supplementary demands

Sri C V K Rao — We take it that there are no excess demands in the past years

Mr Speaker — It means that If there are excess demands, they have to take the approval of the Legislature

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - 5, 6 సంవత్సరాల క్రిందట మనకు Excess Demands, వచ్చినాయి Supplementary Demands additional గా వారు అడిగిన డబ్బునే వస్తుంది గాని Excess demands ఎట్లా వస్తాయి ? దానికి Appropriation కావాలి Public Accounts Committee కి వెళ్ళాలి వాళ్ళు Excess ఎంత వచ్చిందో చెప్పాలి That should have been done

## VOTE ON ACCOUNT (BUDGET) FOR THE YEAR 1967-68

Mr Speaker — How much time does Sri Vemayya require ?

Sri S Vemayya — As you like Sir, I want one hour

Mr Speaker — One hour ? I allow 45 Minutes Number of Members would like to speak I wish to give them opportunity

Sri K Brahmananda Reddy — Just like the Finance Department Sir, if I ask for two hours, you will say 1 1/2 hours

(Laughter)

శ్రీ ఎస్ వేమయ్య — అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం తదుపరి వెంటనే Budget రావటం ఆ ప్రసంగంలో చాలా విషయాలు తేవలి చెప్పి అటువైపునుంచి, ఇటువైపునుంచి చెప్పారు Budget కాస్త ఆశా జనకంగా ఉంటుందని ఆశిస్తే గవర్నరుగారి ప్రసంగం కాస్తా నిరాశా నిష్ప్రహాకలిగేం వేదిగా Budget Speech అంతా జనబడింది పై పెచ్చు ఈ Budget ఎట్లా ఉన్న దంటే లోగడ చెప్పేదానికి ఎన్నికల ప్రచారం సందర్భంలో చేసే దానికి ఏమీ తారతమ్యం కన్పించటంలేదు సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మిస్తాం అని చెప్పి అధికారం చేపట్టిన మంత్రి వర్గం—మంత్రులుగాని, మిత్రులుగాని చెప్పేది—ఈ Budget సోషలిస్టు తరహాగాని, సోషలిజంగాని ఆశించినటువంటి ప్రధానం అయినటువంటి అంశాలు లేవు సమాజంలో ఆదాయంలో వ్యత్యాసం తగ్గించే విషయంలోగాని, పన్నులు విషయంలోగాని, నిరుద్యోగం మాఫీ విషయంలోగాని, అట్టడుగున పడిఉన్నటువంటి Weaker Section అభివృద్ధి కోసంగాని కృషి జరగడంలేదు ఈ Budget ఏ విధంగా సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించడానికి, ఆదాయవ్యయాల వ్యత్యాసం తగ్గించడానికి ఇది చాలా సత్య దూరంగా కన్పిస్తోంది 20 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 3 ప్రణాళికల తదుపరి, 15 సంవత్సరములు అయిపోయి, 4వ ప్రణాళికలో ఉన్నప్పటికి కూడా దాన్ని నిజమైనటువంటి అభివృద్ధి అంటే – అట్టఅడుగున పడిఉన్నటువంటి Weaker Section అభివృద్ధి కోసం పనికి వచ్చే తరహా ఈ Budgetలో కన్పించటంలేదని చెప్పి, చాలా నిరాశగాను, ఇంకా నిరుద్యోగాన్ని పెంచేదిగాను, ఆదాయ వ్యత్యాసాల్లో వ్యత్యాసం పెంచేదిగాను కన్పడు ఉన్నదేగాని సోషలిస్టు తరహా సమాజాన్ని పురోభివృద్ధిగావించే

Budget గా కన్పించటంలేదు అని ప్రప్రథమంగా చెప్పాలి ప్రధానంగా Budget చెప్పే విషయంలో ముఖ్యమంత్రిగారు డబ్బు లేదుగదా అనవచ్చు డబ్బు వచ్చే మార్గం చూపండి మేము అంతా పరిశీలిస్తాం, ఆలోచిస్తాం అని చెబుతూనే ఉంటారు అది సహజంగా చెప్పే మాట అనుకోండి కాని ప్రతి సారి కూడా మేము పదే పదే చెబుతున్నాం మీరు చెబుతున్నదే చెబుతున్నారు దానితో లాభంగాని, పసగానిలేదని అనటం అలవాటు అయిపోయింది కాని ప్రధానంగా మనం ఆర్థికంగా పటిష్టంకావాలంటే మనం మొదటినుంచీ ప్రధాన అంశం—మనది వ్యవసాయక దేశం అయినందువల్ల, ఈ భూసంస్కరణల గురించి చెబుతున్నాం కరాచీ కాంగ్రెస్ తీర్మానం నుంచి కూడా జరుగుతూనే వస్తున్నది సమగ్రమైనటువంటి భూసంస్కరణలు చేసి, పటిష్టం చేస్తేనే మనం ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి వీలవుతుందని పదే పదే చెబుతున్నాం ఆ భూసంస్కరణలు రానూ వచ్చాయి—ఆ భూసంస్కరణలు భూపంపకంగా తయారైనట్లు మనకందరకు తెలుసు లోతుకు పోవలసిన అవసరం లేదు ఇప్పటికయినా ఈ intermediares ను తొలగించి, భూమిని అంటిపెట్టుకొనే కూలీలకుగాని, రైతులకుగాని రక్షణ ఇచ్చే విధానాన్ని అసలు చేయుటకు ప్రభుత్వం సరిగా పూనుకోలేదు ఇక పూనుకుంటుందో లేదో తెలియదు. ప్రక్క రాష్ట్రంలో సాధారణ ఎన్నికల తదుపరి దేశంలో వచ్చిన మార్పులు, కాంగ్రేసేతర ప్రభుత్వాలు రావటం,—వాటి ప్రభావం కూడా తప్పకుండా పడుతుంది. ఇక ముందు అయినా పాఠం నేర్చుకొని, కనీసం అయినటువంటి దేశాన్నీ రాష్ట్రాన్నీ పటిష్టం చేసుకొనేదానికి కావలసిన సంస్కరణలు తీసుకు రావడానికి ఇప్పటికైనా పూనుకొంటారని ఆశిస్తున్నాను దీని లోతుకు పోవాలంటే గంటల పర్యంతం పడుతుంది దీనికి ఎంతో డబ్బు తగలేశాం చట్టం ఎప్పుడో pass అయింది ఏ విధంగా అమలు జరుగుతోంది, మంత్రి గారు ఎంత మిగులు భూమి వచ్చిందో, ఎంత పంచిపెట్టారో చెబుతారేమో చూడాలి. అది ఏమీ ఇప్పటి వరకు కన్పించటంలేదు ఇక ముందు ఏమి అయినా కనబడుతుందేమో తెలియదు

ఇక Tenancy Act ఉంది అది Select Committeeలో Pass అయి వచ్చినా, అది నిద్రపోతోందో, ప్రాణం ఉందో లేదో తెలియదు దాని విషయమై గవర్నర్ Speechలోగాని, Budgetలోగాని — దాని మాటే ignore కావటం చాలా ఆశ్చర్యంగా ఉంది ప్రభుత్వం దీని విషయమై ఏమి చెబుతుందో, కౌలుదార్లకు రక్షణ ఎప్పుడు ఇస్తారో తెలుసుకోవాలని కూడా కోరుతున్నాను, ఇక మూడవ అంశం బంజరు భూములు అన్నిటికీ పట్టాలు యిచ్చి అట్టడుగున పడిఉన్నటువంటి వ్యవసాయ కూలీలకు పంచిపెట్టితే— ప్రధానం Scheduled Castes, Scheduled Tribes, ఇంకా ఇతర వెనుకబడి ఉన్నటువంటి వ్యవసాయంమీదనే ఆధారపడి, వ్యవసాయం పనులు తప్ప, వేరే తెలియనటువంటి వారికి, వాళ్ల ఆర్థిక స్థోమతకు దోహదకారి అవుతుంది చాలా అట్టడుగున పడిఉన్నది గనుక, ప్రణాళిక యొక్క ఉద్దేశ్యం కూడా వారి అభివృద్ధిచేయాలని వున్నప్పటికి కూడా—

కనీసం ఏ ఇబ్బందులు లేనటువంటి, ఈ బంజరు భూములకు పట్టాలు ఇస్తే బాగా ఉంటుంది కాని ఆ విషయం అప్పటి నుంచి ఇప్పటి వరకు నానుతూనేఉంది గవర్నరుగారు చేసిన epeech లో కూడా చెప్పారు ప్రత్యేకమైన సిబ్బందిని 1,2 తాలూకాల్లో వేశాం అన్నారు నల్లగొండ, ఖమ్మం అని చెప్పారు ఆ రెండు జిల్లాలలోనే ప్రత్యేకంగా ఎందుకు వేయవలసి వచ్చింది ఏ Vested interests లేకపోతే, ప్రత్యేకంగా ఎన్నికలలో పలుకుబడి సంపాదించుకోనడానికా ? అదే విధంగా రాష్ట్రం అంతటా కూడా ఎందుకు వేయ లేదని ప్రశ్న రాష్ట్రం అంతటా వేయవచ్చుగదా ? అక్కడ భూములు ఏమి అయినా Excessగా ఉన్నాయని వేశారా ? దానికి ప్రత్యేకమైన కారణాలు ఎందుకు వచ్చాయి ఆ కారణాలు ఇతర చోట్ల ఎందుకు లేకుండా పోయాయో గవర్నమెంటు తరపునుంచి జవాబు రావాలి ఇప్పటికీ కూడా, ఎదో ఒక ఆడ్డంకిపెట్టి Military వాళ్ల పేరుతో కొంత కాలం, Market value అంటూ కొంత కాలం జాప్యం చేసే దానికంటె, ఇప్పటికి అయినా త్వరపడి special Staff వేసి అయినా సరే, చేస్తే, దానివల్ల కొంతరాబడి రావడానికి వీలవు తుంది దానివల్ల నష్టం వచ్చేది ఏమీ లేదు, పంటలు అభివృద్ధిచెందుతాయి పన్నులు వస్తాయి ఇంకో విధంగా Penalties ఇష్టం వచ్చినట్లు వెస్తూనే ఉన్నారు ఇప్పటికి అయినా పట్టాలు పంచితే బాగా ఉంటుంది బంజరు భూములు వారికి పంచిపెట్టితే ఇది నా భూమి దేశం కోసం ఎక్కువ పంట పండించాలనే ఉత్సాహం వారికి కలుగుతుంది దీనికి ఏమీ ఆక్షేపణ లేదని చెబుతున్నాను అంతేగాదు బంజరు భూములు అనేకమైనవి ఉన్నాయి చెరువు కట్టు భూములకు ఏ ఆక్షేపణ లేదు కాని సాగు చేయడానికి వీలులేదని ఏదో ఆక్షేపణ పెడుతూ ఉంటే, దానికి Weight ఇస్తున్నారేగాని వ్యవసాయం మీద ప్రధానంగా జీవించే వ్యవసాయ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వటం లేదు అవన్నీ కూడా దర్యాప్తు చేయడానికి కమిటీలు వేసి, అన్నిటికి పట్టాలు ఇవ్వాలని పదే పదే చెబుతున్నాం ప్రభుత్వం వెంటనే చెరువు తట్టు ఆక్షేపణ లేని పై భాగంగాని, ఎత్తివేసిన చెరువుల్లోగాని abandon చేస్తే మనకు కావలసినంత పంట రావడానికి వీలవుతుంది అదీగాక అధిక పంటకు కూడా దోహదం చేస్తుంది అదే విధంగా forest భూములు ఉన్నాయి ఏ చెట్టు లేనటువంటి forest భూమి కావలసినంత ఉంది. ఏదో ఒక policy పెట్టుకొని' Forests తగ్గిపోతున్నాయి అనిగాక, అధిక పంట పండించాలనే విధానం' అదేవిధంగా, బంచరాయి భూములు, కొన్ని పశువులకోసం ఉంచాలనేదానికంటె' సాగుకు లాయకీ అయినటువంటి భూములన్నీకూడా తొలగించి, తక్షణం సాగులోకి తీసుకువచ్చినట్లయితే అధిక పంటలు పండించడానికి వీలవుతుంది. ప్రభుత్వం ఈ బంజరు భూముల విషయంలో, ఆక్షేపణ లేనటువంటి భూములకు పట్టాలు ఇవ్వవచ్చు అదేవిధంగా Forest లో సాగుకు లాయికీ అయినటువంటి వాటిలో పంటలు పండించడానికి ఏ విధమైన ఆక్షేపణ లేదు తిమ్మారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు వాటికి పట్టాలు ఇవ్వాలని order వేశారు ఇప్పటికి సంవత్సరాల పర్యంతం అయినా ఆ order ఇప్పటి వరకు అమలు జరగలేదు

వారికి forest భూములు ఇవ్వమని order అయింది. G O కూడా వచ్చింది అయినప్పటికీ కూడా Revenue Department కి hand over అయినా వారికి పంచిపెట్టటంగాని, సాగుచేయడంగాని చాలాచోట్ల జరగలేదు రాష్ట్రం మొత్తంమీద చూసుకొంటే అటువంటి cases చాలా ఉన్నాయి నిజంగా గవర్నమెంటుకు అధిక పంటలు పండించాలనే ఆతృతే ఉంటే, దేశాన్ని బాగుపర్చుకోవాలంటే, తక్షణం ఈ చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను అధిక పంటలు మనం పండించాలి, ఇప్పటికి మనం ఇతరదేశాలమీద ఆధారపడుతున్నాం మన రాష్ట్రంచాలా అభివృద్ధి రమైన రాష్ట్రం రాష్ట్రంలో పంటలు పండిస్తున్నాం ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నాం అనిచెబుతున్నాం కాని అధికంగా పండించడానికి రైతులకు అవసరమైనవాటికి పటిష్టంగా జరగటంలేదు మనకు ఎరువులు కావాలి మనకు కావలసిన ఎరువులు రావటంలేదు వచ్చిన వాటిని సరిగా distribute చేయటం లేదు వాటికోసం దెబ్బలాడుకొంటున్నారని చెబుతున్నారు అది ఏఏ Agencies ద్వారా జరుగుతున్నాయో అవి సక్రమంగా జరగటంలేదు Non-Official Committee లు పెట్టండి రోజూ Reports వింటున్నాం మెట్టగా ఉన్న భూములుకూడా మాగాణి భూములని చెప్పి ఎరువులన్నీ తీసుకుపోతున్నారు ఉన్నదానిలో అయినా సక్రమంగా. ఎవరికి అవసరమో వారికి అందడంలేదు ఉన్నదానిలో అయినా సక్రమంగా పంచడానికి వీలుపడటంలేదు అందువల్ల రైతుకు Encouragement రావటం లేదు Loan విషయంలోకూడా, ఎవరికి అవసరమో వారికి ముట్టడంలేదు ఆ Loans అన్నీ కొంతమంది చేతుల్లోకే పోతున్నాయి Fertilizers అట్లాగే వెళ్లిపోతున్నాయి ఏది అయినా Seeds వస్తే అవీ కొంతమంది చేతుల్లోకే పోతున్నాయి అవి సరిగా రావటంలేదు ఇవి ఎవరికి అవసరమో, ఎవరికి ఇవ్వదగింది వారికి ఇవ్వడానికికూడా, ఈ Machinery సరిగా పనిచేయటం లేదు ఉన్నదంతా blackmarket లోకి పోతోంది ఇది పటిష్టంగా చేయాలని మనవి చేస్తున్నాను ప్రతి Leval లోను మళ్లీ Non-Official Committees వేసి. Distribution ఎందుకు ఇట్లా జరుగుతోందో ప్రయత్నం చెయ్యాలని, ఆ విధంగా కొంత పంట పండించ వీలవుతుందిగాని— ఊరికే రేడియోలలో, పత్రికలలో అధికంగా పంటలు పండించాలని ముఖ్య మంత్రిగారు ఉపన్యాసం చేసినంత మాత్రాన అధిక పంటలు పండవు ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారు Serious గా ఆలోచించాలని కోరుతున్నాను Land Revenue చెప్పారు రైతుకు ఇంత ఇవ్వవలసి ఉంటుందని చెప్పారు దానికి ఏ చట్టం తీసుకువస్తారంటే ఆలోచిస్తున్నాం అంటున్నారు పత్రికలలో పడినదానిని కాదని అంటున్నారు, ఇతర రాష్ట్రాలలో Land Revenue తీసివేస్తాం అంటున్నారు తప్పకుండా ఈ Land Revenue తీసివేయవలసిందే తప్పకుండా 5 ఎకరాల లోపు వాళ్ళకి తీసివేయాలి Graded గా ఒక figure పెట్టుకొని అట్లాచేస్తే బాగా ఉంటుంది కర్నూలులో ఉన్నప్పుడు ప్రకాశంగారు 10 ఎకరాలలోపు శిస్తు తీసివేస్తాం అన్నారు కాని అది అమలు జరగలేదు ఆ ఎలక్షన్‌తోటే అది గాలికి ఎగిరిపోయింది ఇప్పటికైనా graded income పెట్టండి Land Revenue తీసి

వేసి, దానిస్థానే Agricultural Income Tax పెట్టితే, దానివల్ల అంతా తప్పించుకొని పోతారని చెప్పవచ్చు. కాని 5 ఎకరాలలోపు ఉండేవాళ్ళకి మానివేస్తాం, పైవాళ్లకి వేస్తాం అంటే, అందరూ 5 ఎకరాలలోపు పంచుకొంటే ఏమిచేస్తావు అనవచ్చు ఏదో ఒక ఆలోచనచేసి, కొంతవరకు మినహాయించే విధానం అయినా చూడాలి Land Revenue విషయంలో, స్వాతంత్ర్య పోరాటం సమయంలో మనం అందరం భాగస్వాములం, దానికోసం మనం అంతా పోట్లాడటం జరిగింది అప్పుడు జమీందారులతో పోట్లాడాం, పాటలు పాడాం కూడా ఎకరాకు 70 ఇస్తే ఎట్లా బ్రతుకుతాం అని ఎకరాకు 70 అంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, శిస్తులను మినహాయించి, Penalties, శిస్తులు పెంచారు ఇతర రాష్ట్రాలను అయినా ఆదర్శంగా తీసుకొని ఏదో ఒకటి చేస్తారని ఆశిస్తున్నాం Penalties తగ్గించి graded గా పెట్టండి, Penalties విషయంలో అంత కఠినంగా ప్రవర్తించరాదు రైతు ఎన్నో కష్టాలకోర్చి ఒక తడి నీళ్లు గనుక తీసుకొన్నట్లతే ఇరవై రెట్లు వేసేది Assembly లో చర్చించిన తరువాత 10 రెట్లకు తగ్గిస్తాం అన్నారు 10 రెట్లు అంటే ఎకరాకు దాదాపుగా రెండు వందల రూపాయలు దాన్ని గనుక తగ్గించే అధికారం ఉన్నట్లైతే 5 రెట్లకు తగ్గిస్తే ఆక్షేపణ ఉన్నా లేకపోయినా penalties తప్పకుండా కట్టవలసింది ఆయకట్టు అంతా కడతారు రైతుగాని, పేదలు సాగుచేసే శివాయి భూముల మీదగాని ఈ విధంగా 419 G O తీసుకువచ్చి దాని Rules అన్నీ మార్చి penalties వేసే అధికారం గాని తగ్గించే అధికారం లేకుండాచేసే విధానం మంచిది కాదు దాని విషయమై ముఖ్యమంత్రిగార్కి నేను ఉత్తరం వ్రాశాను ఇది చాలా న్యాయంగానే కనపడుతోందని ఉత్తరం వ్రాశారుగాని ఏవిధమైనటువంటి ఉత్తరువులు ఇంతవరకు రాలేదు ఇది చాలా దారుణంగా వుంది ఏ ఆక్షేపణా లేకుండా water rate penalties 20 రెట్లు 10 రెట్లు వేశే విధానం అధిక పంటలు పండించే దాని కవరోధం కలుగజేస్తోంది దానిని వెంటనే పునరాలోచన చేయాలి లక్షలాది డబ్బు penalties ద్వారా వసూలు చేశారు Land Revenues 25 కోట్లు దానిలో పట్టి Land Revenue అని మాత్రమే చెప్పారు గనుక penalties గాని cess లు గాని లేవని భావిస్తున్నాను Penalties కూడా అధికంగా ఉన్నాయి దగ్గర దగ్గరగా అంచనా వేసుకొన్నా 50 కోట్లదాకా వుంది ఇవన్నీకూడా పరిగణనలోకి తీసుకొన్నట్లైతే మనది కోట్లకొలది లోటు budget లోటు బడ్జెట్ అనేదానికి మనము బాధపడవలసిన అవసరంలేదు లోటు budjetలో మనకు కావలసిన కార్యక్రమాలన్నీ ఏవిధమైన కట్టూ లేకుండా చేయవలసిన ప్రధాన బాధ్యత వుంది ఈ penalties అధికంగా పండించడానికి అవరోధంగా వుంది కాబట్టి వెంటనే ఈ G O ను scrap చేయాలి ఇది రైతుకు ప్రోత్సాహం ఇచ్చేదిగా లేదు కాబట్టి ఈ penalties వేసే విధానం తక్షణం మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇక ఎక్కువ పండించటానికి అనేకమైన సూచనలు వస్తూనే ఉన్నాయి పూల మొక్కలు తీసివేసి compound లలో కూరగాయలు పండించినంత మాత్రాన ఏమి అభివృద్ధిరాదు నేను చెప్పేరీతిగా కావలసినంత భూమి ఉంది, Forests ఉన్నవి, బంజర్లు ఉన్నవి అవన్నీ

మిగిలిపోయినస్తే చెఱువు తట్టు భూమి ఉన్నది రకరకాల minor irrigation లు ఉన్నవి నీటి వనరులక్రింద తక్షణం ఫలితాలు వచ్చే schemes ఉన్నాయి. అవన్నీ చేపట్టకుండా పూలమొక్కలబములు కూరగాయలు వేసినంత మాత్రాన అభివృద్ధి సాధించలేం ఈ penalty ల విషయంలో పునరాలోచనచేసి ఏదో ఒక నిర్ణయం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇప్పుడు Tenancy Act చెప్పినారు అది important item Tenancy లో tenant కు ఒక హక్కు రావటం అంటే Tenant నుంచి రావలసినటువంటి Rent అనండి మరేదైనా అనండి ఏ పద్ధతిలో ఎట్లా దేనిపైన ఉండాలి అనేదికూడా కొంచెం చెబుతూ వుండాలి ఊరికే tenancy reform చేయండి అంటే సరిపోదు For instance Tenancy reform తీసుకుందాం ఆ cultivate చేసే tenant కు రక్షణ వుండాలి Land Owner కానివ్వండి tenant కానివ్వండి అతను pay చెయ్యవలసిన rent ఏ విధంగా వుంటే మంచిదోకూడా చెప్పాలి వూరికే land reform అన్నంత మాత్రాన ప్రయోజనం లేదు Tenancy reforms గురించి అంతా అనుకుంటున్నాం But how we want to do ? ఆ rent అనేది land revenue కు multiple గా వుండాలా, land revenue లేకుండా gross yield, net yield ఎట్లా వుండాలి ఎంత వుండాలి దేనిపైన వుండాలి ఎంత percentage ఉండాలి అనేదికూడా చెప్పకపోతే ఎట్లా? We will be still thinking of the problems like that It should be from 25 to 30 per cent of the gross output That is his opinion

శ్రీ ఎస్ వేమయ్య - మేము 25 % యిచ్చి మిగతాది రైతుకు యివ్వాలని చెప్పాం దానిమీద తర్జన భర్జనలు జరిగాయి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అంటే it should be from 25 to 50 % of the gross out put-అదేనా వారు చెప్పింది ?

శ్రీ ఎస్ వేమయ్య —అవునండి 25 % Land owner కి యివ్వమన్నాం అది జరుగలేదు దేవస్థానం భూములు దేనిక్రిందకు రావాలనే దానిమీద వివాదం జరిగింది అదికూడా టెనెంటు క్రిందకు రావాలని మేము చెప్పాం దానిమీదకూడ తర్జన భర్జనలు జరిగాయి

శ్రీ ఏ మాధవరావు (నెల్లూరు) —ఎవరైనా invalids గాని, women గాని వున్నప్పుడు వారికి ఏమి రావాలి ? వారి పరిస్థితి ఎట్లా వుంటుంది అనేది కూడా సమన్వయం చేసి చెబితే ముఖ్య మంత్రిగారు అడిగేదానికి అది సమన్వయం అవుతుందేమో మేము ఆలోచించవలసి వుంటుంది

శ్రీ ఎస్ వేమయ్య —దానిమీద కావలసిన భోగట్టా, అన్ని పార్టీల యొక్క ఉద్దేశ్యాలుకూడా యిందులో యిమిడి వున్నాయి దాన్ని గురించి ప్రత్యేకంగా చర్చించవలసిన అవసరంలేదు మంత్రిగారే దాన్ని వివరించి చెబుతారు నేను చెప్పిన రీతిగా గాని, గవర్నమెంటు చెప్పిన రీతిగా గాని అసలు జరిపిన పాపాన పోలేదు అనేది ప్రధాన విషయం దాన్ని యింతవరకూ

ఎందుకు నానబెడుతున్నారో అర్థం కావడంలేదు దేవస్థానం భూములుకూడా చాలా వున్నాయి వాటిని సక్రమంగా ఉపయోగిస్తే institution కూ లాభంగా వుండి అక్కడ విద్యా విధానాలూ వగైరాలకు ఉపయోగకరంగా వుంటుంది రాష్ట్రంలో దేవస్థానం భూములు చాలా వున్నాయి వాటిన్నిటిని సక్రమంగా ఉపయోగించి, ఆహార పైర్లు పండిస్తే చాలా పంట పండుతుంది కాని అట్లా చేయడంలేదు సాగు చేసినా బాగా పలుకుబడిగలవాళ్లు నామినల్ రేటు మాత్రమే యిస్తున్నారు అంతకన్నా ఎక్కువ యిస్తామని ఎవరైనా యిందుకు వచ్చినా కూడా వారికి యివ్వరు రాష్ట్రంలో ఈ విధంగా చాలా జరుగుతున్నాయి ముఖ్య మంత్రిగారు దీన్ని జాగ్రత్తగా పరిశీలించి ఆహార ధాన్యాలను పండించడానికి యిది ప్రధానమైన భాగంగా తీసుకొని మన రాష్ట్రానికి ఆర్థిక స్థోమతుకు యిది ఒక సోర్సు (source) గా ఉపయోగించుకోవాలని కోరుతున్నాను

ఇక Irrigation విషయంలో-మైనరు యిరిగేషను (minor irrigation) స్కీములకు cut లేకుండా చేయాలి ఇరిగేషనుకు, ఎలెక్ట్రిసిటీకి, పంటల అభివృద్ధికీ కూడా సంబంధం వుంది Electricity ని agricultural operation కు యివ్వాలని చాలా చోట్ల demand వుంది Drought affected areas లో రాయలసీమ లాంటి ప్రదేశాలలో-చాలా భాగం నాన్-డెల్టా (non-delta) ప్రాంతంవారు వారు lift irrigation క్రిందగాని, వర్షాధారం మీదగాని బ్రతికేటటువంటి వారు అటువంటివారికి electricity చాలా అవసరం టాంకులు వున్న ఏరియాలో కూడా electricity యివ్వడానికి ప్రభుత్వం తగిన పథకాలు వేసుకోవాలి వేటికి ముందు యివ్వాలి, వేటికి వెనుక యివ్వాలి అనేది చూసుకుని, lift irrigation ప్రాంతాల విషయం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అట్లాగే subsidy loans, tank repairs యివన్నీకూడా minor irrigation క్రిందకు వస్తాయి వాటన్నిటినీ చేబడితే త్వరగా ఫలితాలు వస్తాయి ఇప్పుడు subsidy wells పలుకుబడి వున్నవాళ్లకు మాత్రమే వస్తున్నాయి గాని చిన్న రైతులకు రావడంలేదు ఈ విషయంలో గవర్నమెంటు చాలా లోతుగా ఆలోచించాలి అందరికీ సహాయం చేస్తామని ప్రభుత్వంవారు చెబుతున్నారుగాని, వారు చెప్పే మాటలకూ చేతలకూ ఏమీ పొసగడం లేదు దీన్నికూడా ప్రధాన విషయాలుగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

మాకు డబ్బు మిగిలే మార్గాలు ఏమైనా చెప్పండి అని మీరు అడుగుతున్నారు ; మేము చెబుతూనే వున్నాం Prohibition ఎత్తేయమని మేము ఎప్పటినుంచో చెబుతున్నాం అలాగే రెవిన్యూ బోర్డును తీసివేయమని యిదివరకటినుంచీ చెబుతున్నాం మళ్లీ యిప్పుడుకూడా అదే చెబుతున్నాం అలాగే Revenue Divisional Offices వున్నాయి అవికూడా తీసేస్తే చాలా డబ్బు మిగులుతుంది ఆ మిగులువల్ల యిప్పుడు మీరు తలపెట్టిన cut చాలావరకూ మినహాయించవచ్చు నిరుద్యోగాన్ని పెంచడాన్ని మేము ఖచ్చితంగా వ్యతిరేకిస్తాం. ఇంకా deficit అయినా ఫరవాలేదుగాని 10 % cut అనేది మాత్రం

తగదని మనవి చేస్తున్నాను కావాలంటే Gazetted cadre లో తీసేయండి గోళ్లు గిల్లుకుంటూ కూర్చునే Gazetted Officers చాలామంది వున్నారు బాగా దర్యాప్తుచేసి అటువంటి ఉద్యోగులను cut చేయండి Joint Secretaries ఎందుకు ఆ joints ఊడగొట్టండి అలాగే Additional Secretaries ఎందుకో కూడా అర్థం కాదు Directors కూడా పెరిగి పోతున్నారు Education Department చూస్తే, Director of Public Instruction, Director of Higher Education, Director of Libraries-ఈ విధంగా అంతా Directors మయం అయిపోయింది ఇటువంటి పెద్ద పెద్ద posts తగ్గిస్తే చిన్న cadre లో ఎక్కువ మందిని నిలబెట్టుకోవచ్చు ఈ Financial Advisors వల్ల వుండేటంత దుబారా మరొకటిలేదు వాళ్లు ప్రభుత్వానికి ఏదో మిగిలిస్తారని అనుకుంటున్నారు కాని వారివల్ల Red Tapism పెరిగిపోయి ఒకొక్క విషయం తేల్చడానికి రెండు, మూడు సంవత్సరాలు పడుతోంది దానివల్ల ఎంత ఖర్చు అవుతోందో ఆలోచించండి వాళ్లు రెండు లక్షల స్కీము తప్పించారని మీరు అనుకోవచ్చుగాని, వాళ్లు ఆ రెండు లక్షలూ మిగల్చడానికి 4 లక్షలు ఖర్చు అవుతుంది ఎంత delay అవుతుందో అంత public money waste అవుతుందో, ప్రజలకు ప్రభుత్వానికి నష్టం వస్తోంది కాబట్టి క్రింద ranks లో వున్నటువంటి వారిని తీసివేయకుండా వీరిని తీసివేసినట్లయితే డబ్బు మిగిలించవచ్చు పనికూడా చక్కగా జరుపుకోడానికి వీలు అవుతుంది తరువాత co-operative department వుంది ఇది ఎంత పెరిగిందో అంత delay అవుతున్నది ఈ department విషయంలో ఏదైనా డబ్బుకట్టి Society ని Register చేయకుండా కాగితాలు మాత్రం కదలవు, కాబట్టి ఈ department విషయంలో ఆలస్యం జరుగకుండా చూస్తారని మనవిచేస్తున్నాను అదే విధంగా Endowment department లో జరుగుతున్నటువంటి ఆలస్యాలు యింతా అంతా కాదు దుబారా ఎక్కువగా వుంది దాన్ని ఏదో విధంగా Reconstitute చేస్తే తప్ప అది బాగుపడదు యిక బోర్డుల విషయంలో ఖాదీబోర్డు ఉంది అసలు ఈ ఖాదీబోర్డు function చేస్తుందా అని నేను అడుగుతున్నాను అసలు దీన్ని తీసివేస్తారో లేదో ఏదో ఒక నిర్ధారణ చేసి చెప్పవచ్చుగదా అందువల్ల ఏ విధంగా ఈ wastage ని తగ్గించి ప్రభుత్వాన్ని పటిష్టం చేయాలని కోరుతున్నాను యిక గవర్నమెంటు ప్రెస్ నుంచి జనరల్ ఎన్నికల తరువాత గెజెటు మాకు రాలేదు యింక ఎలక్షన్ వచ్చిందో లేదో తెలియదు అసలు గెజెటు వస్తుందా అది గవర్నమెంటు ప్రెస్‌లో ప్రింటు చేయబడుతోందా అని నేను అడుగుతున్నాను లక్షలాది రూపాయలు ప్రయివేటు ప్రెస్‌కు యిస్తూన్నారు మనకు కావలసినంత staff వుంది కావాలంటే overtime యిచ్చి చేయించవచ్చుగదా ఎవరిని మేలు చేయాలని యిది ఉద్దేశించబడిందో కాస్త విచారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీన్ని reorganise చేస్తామంటున్నారు యిది మనరాష్ట్రంలో వున్నటువంటి ప్రధాన అంశాలలో ఒకటి కాబట్టి దీన్ని భద్రపరచుకుని wastage లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను. తరువాత మంత్రులు 10 శాతము జీతాలు తగ్గించుకుంటామంటున్నారు కనీసం 50 శాతం తగ్గించుకున్నట్లయితే ప్రజలు సంతోషిస్తారని ఆ విధంగా 50 శాతం

తగ్గించుకుంటారని ఆశిస్తున్నాను యిక ప్రయాణాల విషయంలో ఎటువంటి చిన్నది ప్రారంభోత్సవం చేయాలన్నా ఒక మంత్రి పోతే పరవాలేదు ముఖ్య మంత్రిపోతే మొత్తం 16 మంది మంత్రులు దేవులు ఉత్సవానికి పోయినట్టుగా దేవుని దర్శనానికనో, లేక ఎవరిదో పెళ్ళి అనో మంత్రులు tours కు పోవడం మానుకోవాలి ఏదైనా మీటింగు పెట్టుకోవాలంటే ఏ తిరుపతికో శ్రీశైలంకో పోతుంటారు ఆ మీటింగ్సును యిక్కడే పెట్టుకుంటే కాస్త డబ్బు మిగిలించ వచ్చు అట్లాగే టెలిఫోన్ల విషయంలో మీ యిష్టంవచ్చినట్లు స్వంతానికి మీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని అది మంచి పద్ధతి కాదని మాకు ఆదర్శంగా వుండడానికి ప్రయత్నం చేస్తే మంచిదని భావిస్తున్నాను

శ్రీ సి వి కె రావు — వేమయ్యగారు మంత్రి పదవులకు attraction లేకుండా చేస్తున్నారు

శ్రీ ఎస్ వేమయ్య — ఎంత attraction లేకుండా చేసినప్పటికి ముఖ్య మంత్రిగారికి ఆ తలనొప్పి వుండనే వుంది Budget అయిన తరువాత మంత్రి మండలిని పెంచుతారు ఆ విషయం ముఖ్యమంత్రిగారు చూసుకుంటారు అది మన విషయం గాదు కాని మంత్రి మండలిని పెంచకుండా ఆ శాఖలను ఎవరు విభజన చేయాలని, యింకా తగ్గిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను యిక పన్నుల విషయంలో salestax విషయంలో పటిష్టంగా వసూలు చేయాలి మనం పన్నులు రాబట్టుకోడానికి చేస్తే ఆర్థికంగా మనం బాగుపడవచ్చునని ముఖ్య మంత్రిగారు చెప్పారు కాని వసూలు చేసే విషయంలోనే మీలోపం, వుందని మనవి చేయుచున్నాను పేద రైతులను పీడించి అతని యింటిలో వుండే బిందె తపాలా వేలం వేసే పద్ధతి చాలా దారుణంగా జరుగుతున్నది గవర్నమెంటు నేను జప్తు చేశానని అంటాడు కాని రైతులను కోసుకోనివ్వడు తాను కోసి అక్కడ పెట్టడు అనే పద్ధతి చేయడు ఆ రకంగా ఆ పంటను అక్కడ తయి లోనే నాశనం చేస్తున్నటువంటి ఉద్యోగస్తులు వున్నారు యిది మంచి పద్ధతి కాదు అనేక కేసులు వున్నాయి మీరు Strict గా instructions ఇవ్వాలి మీరు జప్తు చేస్తే దాన్ని సక్రమంగా కోసి ధాన్యాన్ని మీ డబ్బు తీసుకోండి కాని రైతును కోసుకోనివ్వక మీరు కోయక పంటను నాశనం చేస్తున్నటువంటి పద్ధతి మాత్రం మంచిది కాదు పెద్దపెద్ద వాళ్ళను వదలి వేసి పేద రైతులను బాధలు పెట్టే పద్ధతి ఈ రోజున జరుగు తున్నది యిక మీదట అట్లా జరుగ కుండా ఎదైనా కట్టు దిట్టం చేస్తే నే డబ్బువస్తుందని చిన్న వాళ్ళను పట్టుకుని, పెద్దవాళ్ళను వదలి వేసే మీ విధానాన్ని మానుకుంటేనే మీకు శ్రేయస్కరమని, లేకపోత అనతి కాలంలోనే ప్రభుత్వం దెబ్బతింటుందని, కనీసం యితర రాష్ట్రాలను చూసి అయినా మీరు నేర్చుకోవాలని కోరుతున్నాను యిక Forests వున్నాయి Forest Wealth ఎంత వస్తున్నది దాన్ని సక్రమంగా వినియోగించు కుంటున్నారా, యింతదుబారా అవుతున్నదని ఎవరైనా గ్రహించారా అని అడుగు తున్నాను దీన్ని జాగ్రత్తగా ఆలోచించి, యే విధంగాదుబారా అవుతున్నదో పరిశీలించినట్లయితే ఏదైనా లాభం చేకూరడానికి వీలువుంటుందని మనవి చేస్తున్నాను యిక Director of information వుంది దీనివల్ల ఏదైనా

ప్రయోజనం వుందని అనుకుంటారేమోగాని, యిదిఎంతవరకు ఉపయోగపడుతున్నది ఎంతదుబారా అవుతున్నదో గమనించాలి యిటువంటిచోట Cut చేయండి కాని చిన్న చిన్న ఉద్యోగస్తులకు Cut చేయడం మంచిదికాదు Director of Technical Education Office లో చాలా మంది నిరుద్యోగులు వున్నారు Industrial Training Institute, Polytechnic వీటిలో మాత్రం Cut చేయడం మంచిది కాదు యిక్కడ అనేక మంది నిరుద్యోగులు వున్నారు యిక Statistical Department వుంది వీరే Figures gather చేసి యిస్తే అర్థం వుందికాని Original Department యిచ్చే figures ను complet చేసి యిస్తున్నారు తప్పవేరేకాదు ఈ Department చాలా పెరిగింది దీన్ని పరిశీలించవలసిన అవుసరంవుంది యివన్నీ జాగ్రత్తగా ఆలోచించి వృధాగా ఖర్చు అయ్యేటటువంటివాటిని మినహాయించినప్పుడే ఈ రాష్ట్రాన్ని యింకా పటిష్టవంతంగా చేసుకోడానికి వీలువుంటుందని ఆ విధంగా ప్రయత్నం చేస్తారని కోరుతున్నాను

ఇక ప్రణాళికలు ఉన్నాయి ప్రణాళికల విషయంలో మంత్రిగారు చెప్పారు గవర్నరుగారి Speech లో కూడా చెప్పారు మూడవ ప్రణాళికలో మనం ఆశించినటువంటి ఫలితాలు రాకండా పోయినాయని అన్నారు అవి మనకు కళ్లకు కట్టినట్లుగా కనపడుతూనే ఉన్నాయి ఆశించినంత ఫలితాలు రాకుండా పోవడానికి కారణాలు ఏమిటి అనేది దర్యాప్తుచేయాలి. దీనిలో ఎంత wastage జరుగుతున్నది, ఈ సమితుల యొక్క పరిపాలన ఏవిధంగా జరుగుతున్నది, వీటిలో దుబారా ఏవిధంగా జరుగుతున్నది ఈ సమితులలో Staff అంతకూడా వారు దేనికైతే నియమింపబడినారో ఆ నియమావళి ప్రకారం అక్కడ పనులు జరుగుతున్నాయాలేదా ఈ విషయాన్ని గురించి పరిశీలిస్తే, ఇవన్ని కూడా ప్రతి ఒకరు సామాన్యుడు కూడా చెప్పేటటువంటి మాటే, మనము పెద్దగా పుస్తకాలు తిరగవేసి, ప్రత్యేకంగా ఈ శాసన సభనుంచి చెప్పవలసినటువంటి మాటే కాకుండా, ప్రతివారు చెప్పేటటువంటిదే, ఎందుకయ్యా ఈ జీపులు, ఎందుకయ్యా ఈ V L Ws, ఎవరెవరు ఎందుకు, ఎంతమంది ఉండాలి అక్కడ ఏవిధమైన పనులు జరిగినాయి అభివృద్ధి ఏమైనా జరుగుతున్నదా అనేది చూస్తే, ఇదంతా వాస్తిగానె కన్పడుతున్నది. కాని అభివృద్ధి కన్పడదు సరే, ప్రధానంగా ఈ ప్రణాళికలో విషయాలు చూస్తే, అట్టడుగున పడి ఉన్నటువంటి Weaker Section ను అభివృద్ధి చేయడం ప్రధానంగా దీని యొక్క ఉద్దేశమని, అక్కడక్కడ Meetings లో చెప్పడం జరుగుతున్నది అట్టడుగున పడి ఉన్నటువంటి Weaker Section ను బాగుచేయడానికి చేసేటటువంటి పథకాలు సరిగా అమలు జరుగుతున్నాయా అని నేను అడుగుతున్నాను అవి late అయి, ఆశించిన ఫలితాలు లేకుండా పోవడం మీరు చూస్తున్నారు కనీసం, ఈ Scheduled castes, కు 3 percent, Scheduled Tribes కు 15 percent మీరు funds నుంచి ఖర్చు పెట్టండని ఆదేశాలు పంపించారు ఆ funds నుంచి సమితులలో ఎక్కడైనా గాని ఆదర్శంగా అవిధంగా వాళ్లబాగోగులకు ఖర్చుపెట్టారా అనిఅడుగుతున్నాను అది ఎంత వరకు Implement అయింది ? అలు వాళ్ల అభివృద్ధి ఏమైన జరుగు

తున్నదా? గ్రామానికి ఒక రోడ్డు వేశారు అందరికి గ్రామానికంతా జరిపిస్తే, అందరూ బాగానే ఉన్నారని చెప్పుతాడు ఆ విధంగా జరిగేటట్లయితే, ఈ రోజుకు కూడా మన ప్రణాళికలలో 15 సంవత్సరాలు గడచిపోయి ఇప్పుడు నాలుగవ ప్రణాళికలలో మనంఉంటె, మంచినీళ్ళ భావికి కూడా నోచుకోనటు వంటి గ్రామాలు ఇప్పటికీ ఉన్నాయి అంటె ఈ ప్రభుత్వాన్ని హర్షించాలో మరి ఏమి చేయాలో తెలియడంలేదు ఇదంత కూడా ప్రజలు తెలుసుకొంటున్నారు మంచి నీళ్ళ భావికి ఏమీ అక్కడ సమితిలో ఆటంకము లేకపోతే, పంచాయితీ బోర్డులో ఆటంకము వాళ్ళకు భావి కావాలంటె, భావివద్దు అని వ్రాస్తారు ఇందులో అన్నిటికి అతీతంగా ప్రభుత్వము, గ్రామాలలో రాజకీయాలవల్ల గాని, గ్రామాలలో కక్షలవల్ల గాని దానిని ఆటంకపరచడానికి మేము ఎంత మాత్రము సహించము అని మీరు, కనీసం మంచి నీళ్ళ భావిని ఏర్పాటు చేయడానికి మూడు ప్రణాళికలు జరిగిన తరువాత కూడా అనేక గ్రామాలలో, ముఖ్యంగా ఈ Scheduled Castes, Scheduled Tribes కు సంబంధించినటువంటి వాటిలో వెనుక బడిన కులాలకు మంచి నీళ్ళ భావులు లేకుండా అవస్థ పడేటటువంటి గ్రామాలు చాలా ఉన్నాయి ఎందుకు వాటి కొరకు పటిష్టంగా సక్రమంగా చర్య తీసుకోకూడదు కనీసం మంచి నీళ్ళ భావులు అయినా ఇప్పించడానికి వేసినటువంటి ప్రణాళికలు ఎందుకు అమలు జరగలేదు! దానికి ఉద్యోగస్తులు అటంకము వస్తున్నారా లేకపోతే రాజకీయ పార్టీలు అడ్డము వస్తున్నాయా? దీనికి అతీతంగా మీరు ఏదైనా చేస్తేతప్ప, కనీసం నాల్గవ ప్రణాళికలో కూడా మంచి నీళ్ళ భావులు లేనటువంటి గ్రామాలు ఇంకా మిగిలే ఉంటాయని నేను అనుకొంటున్నాను ముఖ్యంగా ఈ Weaker Section ను protect చేసే విషయంలో మాత్రం చర్య తీసుకోకుండా పోతే, దాని ఫలితాలు ఈ ప్రభుత్వము అనుభవించి తీరుతుంది ఇప్పటికే చాలా నిరుత్సాహంగా ఉన్నారు ఆ ప్రజలు స్వాతంత్ర్యము వచ్చి ఇన్ని సంవత్సరాలు అయిన కూడా కనీసం మంచి నీళ్ళ భావికి కూడా నోచుకోకుండా ఉన్నాము అని అడిగినటువంటి గ్రామాలు చాలా ఉన్నాయి నేను కొత్త నియోజక వర్గమునకు పోయినందువల్ల, అక్కడ చాలా గ్రామాలు అటువంటివి చూస్తూన్నాను ఈ Schemes అంత ఎట్లా ఉన్నాయి అంటె, అక్కడ Typist ను Sanction చేస్తారు గాని Type Machine ఏమో రాదు Schemes Sanction చేస్తారు గాని మనుష్యులు ఉండరు దానిని Implement చేసే దానికి ఆ Schemes లెక్కలు తీసుకొంటె, అన్ని Lapse అయిపోయినాయి జరగడంలేదు Type Machine ను కొనడం, Typist ను వేయకుండా ఉండడము తరువాత typists నలుగురు ఉంటె, machines రావు Primary Centres లో కొంత మంది ఉద్యోగులను వేశారు. వాళ్లు పోయి కూర్చొన్నారు మీకేమి పని అంటె మాకేమీ తెలియదు అన్నారు Health Officer ను అడిగితే, వాళ్ళతో ఏమిపనిచేయించాలో అర్థం కావడంలేదు, వాళ్లు ఏదో లెక్కలు Statistics వేయాలని అంటున్నారు, మాకు ఇంతవరకు ఏమీ రాలేదు అంటారు. అంటె వాళ్లకు జీతాలు ఇచ్చి ఊరికే కూర్చొబెడుతున్నారన్న మాట, Primary Health Centres అన్నిటికీ ఉద్యోగులను వేశారు, సరే,

Unemployment ఒక విధంగా తొలగించడానికి అనుకొంటె అర్థం ఉన్నదిగాని ఫలానా Scheme ను Implement చేయడానికని వేస్తున్నాము అనేటట్లయితే, ఇది సత్యదూరము, ఈ విధంగా Planning పేరుతో ఎంతో దుబారా జరుగుతున్నది. ఈవిధంగా జరిగేటట్లయితే ఈసమాజాన్ని బాగుపరచే విధానమే రాదు తప్పకుండా ఈ wastage ని అంతాకూడావారు గమనించాలని, ఆవిధంగా దానిని గమనించి ఆదుబారాను అరికట్టినప్పుడే, ఇది కాస్తపటిష్టంగా జరిగే దానికి వీలు అవుతుంది ఇక Co-operative Societies ఉన్నాయి ఈ Co-operative Movement ఎట్లా ఉన్నదంటె, ఇది Non-Co-operation Movement అనే రకంగా ఉన్నది ఈ Co-operative Movement గురించి, మంత్రిగారు, మేము కూడా కమిటీలలో ఉన్నాము కాబట్టి వారికి బాగాతెలుసు వారు బాగా చక్కగా చెప్పుతారు మనము కొత్త Act తెచ్చుకొన్నాము గానిలో చాలా lacuna లు బయలు దేరినాయన్నమాట ఈ Co-operative సంస్థ ప్రధానంగా మొట్టమొదట మద్రాసులో ఏర్పడినప్పుడు, నాకు తెలుసు, More or less ఇది సోషలిస్టు సమాజ నిర్మాణంలో ఒక భాగంగా కూడా నిర్దేశింప బడిందన్నమాట కాని ఈ Co-operative Movement ఎట్లా ఉన్నదంటె, పెద్ద వాళ్లు, ధనికులు, పెత్తనం గలిగినటువంటి వాళ్లు, ఇటువంటి వారి చేతులలో ఈ Co-operative Institutions అన్నీ పెట్టుకొని సామాన్యమైన వారిని ఏడ్పించి, పీడించి వేస్తున్నారే గాని సామాన్యులకు దాంట్లో లాభాలు రావడంలేదు. కొంత మంది పెత్తనం చేసే వారికే ఇది లాభంగా కన్పడుతుంది ఈ Movement ఎప్పుడు బాగుపడుతుందో తెలియదు నేతిబీరకాయలాగా దీని Co-operative Movement అని పిలుచుకొనే దానికే ఇది పనికి వస్తుంది గాని, ఇంకేమీ దీంట్లో కన్పడడం లేదు. ముఖ్యంగా హరిజనుల గురించి మీరు ఎన్నిలలో సాధారణంగా చెప్పుతారు ఇక్కడ కూడా చెప్పుతూ ఉంటారు. ఈ పుస్తకాలలో కూడా ఇన్ని కోట్లు కేటాయించారని చెప్పుతూ ఉంటారు కేటాయించడం నిజమే మొద్దుగా ఒక figure కన్పడితే, ఓయబ్బా, హరిజనుల కోసం 4 కోట్లు, 5 కోట్లు పెట్టారు, ఇంకా ఎక్కువ వస్తుందేమో, ఈ contingencies కూడా కలపలేదే అని చెప్పవచ్చు కాని అదంతా నిజంగా హరిజనులకు పోతుందా అని ప్రశ్న ఇందులో Scheduled Tribes, Sugalis, Backward classes, scholarships ఇవన్నీ తీసివేస్తే, వాళ్లకు పోయేది ఎంత అని? రూపాయిలో ఎనిమిది అణాలు వాళ్ళకు ముట్టడంలేదు 50 per cent లేక 75 per cent administration కు తీసివేస్తే, రూపాయిలో నాలుగు అణాలు మాత్రమే హరిజనులకు ముట్టుతున్నది హరిజనుల పేరుతో తినేటటువంటి ఇతరులకు పోతున్నాయి, అంటె నాలుగు అణాలు భాగముకూడా కాదు, రెండు అణాలు భాగముమాత్రమే హరిజనులకు పోతుందేమో, strict గా లెక్కలు తీసి చూస్తే ఆవిధంగా నేను అంచనా కడుతున్నాను నాలుగు అణాలు అని కొంత మంది ఇటువైపునుంచి చెప్పుతున్నారు అనుకోండి ఈ విధంగా హరిజనుల పేరు పెట్టుకొని ఆ కేటాయింపులో జరిగేటటువంటి దుబారాగాని, వీళ్ళకు అడ్డు తగిలేటటువంటి భూస్వాములు, పెత్తందార్లుగాని వాళ్లకు మంచినీళ్ల బావులు రాకుండా

చేస్తున్నారు, ఇళ్ళ స్థలాలు రాకుండా చేస్తున్నారు గవర్నమెంటు స్థలాల్లో ఎక్కడైనా కట్టుకొంటే, వాటికి పట్టాలు ఇచ్చే విషయంలోకూడా అనేకమైనటువంటి అడ్డంకులు, ఆక్షేపణలు కలుగజేసి వాళ్లు ఉండడానికి నివాస స్థలాలుకూడా లేకుండా చేసేటటువంటి నిదర్శనాలు అనేకము చూస్తున్నాము చివరకు చస్తే, పూడ్చేదానికి శ్మశానాలుకూడా లేకుండా చేస్తున్నారు ఎక్కడైనా శ్మశానాలుగా పూర్వంనుంచి ఉపయోగించుకొంటూ ఉంటె, అవికూడా వాళ్లు ఆక్రమించుకొని, ఇది పూర్వము మా పెద్దవాళ్ళది, మీకు విక్రయించినట్లు దాఖలా ఎక్కడ ఉంది, చూపించండి అని చెప్పి వాటినికూడా ఆక్రమించుకొని కనీసం చస్తే, పూడ్చడానికి కూడా తావులేకుండా చేస్తున్నారు ఈ విధంగా all schemes are pious schemes అనే విధంగా paper లో కన్పడుతాయి కాని implementation కు వచ్చేటప్పటికి ఇవి సరిగా జరగడంలేదు మేము అనేకసార్లు చెప్పుతున్నాము. మీరు ఒప్పుకుండా ఇదంతా విచారించాలని, ఈ communal G O గురించికూడా, దానిని implement చేయండని చెప్పుతున్నాము ఇతర రాష్ట్రాలలోకూడా చూచి మీరు చేయండి Age restriction విషయంలో ఏ సంవత్సరాలు relaxation ఇచ్చామని అంటున్నారుకాని మైసూరులోగాని, ఇతర రాష్ట్రాలలోగాని ఇంకా కొంచెము liberal గా ఉన్నారు ఆవిధంగా age restrictions లో గాని, ఉద్యోగాలలోగాని, ఈ reservations లో గాని మీరు implement చేయడంలేదు దానిని ఊరికే కాగితాలమీద చూపించి ప్రజలను మభ్యపెట్టేటటువంటి పద్ధతి మంచిది కాదు దానినిగురించి మీరు జాగ్రత్తగా ఆలోచించి, ఇంతకు ముందు సంజీవయ్యగారు ఇచ్చినటువంటి G O ను మీరు strict గా అమలుపరచేదానికి ప్రయత్నం చేయాలని ఆవిధంగా మీరు చేసినప్పుడే కొంత వారికి ఉపయోగము కలుగుతుంది ఇక Public Service Commission లో ఒక హరిజన సభ్యుని వేశాము, హరిజనులకు లాభము కలుగుతుంది అని లోగడ సంజీవరెడ్డిగారు చెప్పిన మాటలు ఉన్నాయి హరిజన సభ్యుని వేయనూ వేశారు. అతను పోనూ పోయాడు మళ్లీ వేస్తారో లేదో మాకు అర్థం కావడంలేదు వీరికి సంబంధించి నటువంటి demands విషయంలో అటు ప్రభుత్వ పక్షమువారికిగాని, ఇటు ప్రతిపక్ష సభ్యులకుగాని ఎవరికికూడా బేధాభిప్రాయాలు ఉండవలసిన అవసరం లేదు, ఇవి common cause కాబట్టి దీనివల్ల మీకేదో చాలా నష్టం వచ్చి, మీ ఆర్థిక పరిస్థితిని తారుమారు చేసేటటువంటి కోర్కెలు ఎవరూ కోరడంలేదు ఇవి ప్రత్యేకంగా కనీసమైనటువంటి కోరికలు ప్రజాశక్తుల విషయంలో weaker section అంతా మేము బాగు చేస్తాము, వాళ్ళను ఆర్థికంగా ముందుకు తీసుకొని వస్తాము అని చెప్పితే, అదంతా సత్యదూరము

ఈ ఆర్థిక వ్యత్యాసాలు తగ్గిస్తామని చెబుతున్నారు ఆదాయం నెలకు నాలుగువేలుకూడ వచ్చేవారున్నారు కంపెనీల డైరెక్టర్లనే పేరుతో లక్షలకొలదీ ఆదాయం వస్తున్నవారున్నారు నెలకు 4 వేలు వచ్చేవానికి, 4 రూపాయలు మాత్రమే వరుంబడి వచ్చేవారికి, కొన్నిచోట్ల అదికూడ రానిదానికి తేడా చూపకపోతే ఏవిధంగా సోషలిస్టు తరహా సమాజం నిర్మిస్తారు? గ్రామాలలో village servants కు ఏజన్సీ ఏరియాలో రూ. 3లు జీతం ఆదాయంలో యింత

లేడా ఉంటున్నప్పుడు యీ వ్యత్యాసాలు మాఫు చేయలేకపోతే సోషలిస్టు తరహా సమాజం స్థాపించి ముందుకు తీసుకపోతామని చెప్పడములో అర్థం లేదు సమాజంలో weaker sections —ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి వారికి ఇళ్ళస్థలాలు మంచినీటి బావులు, శ్మశానాలు —ఈ వసతులు లేకపోవడమేగాక వారికి గ్రామాలలో దారులు లేకుండా ఎగించి అనేక రకాల బాధిస్తూ, యీ weaker sections ను అణద్రొక్కుస్తున్నారు కనీసం వారు మానవులుగా జీవించడానికి సమాజంలో అవకాశం కల్పించకుండ నిర్లక్ష్యం చేస్తున్నారు వ్యవసాయ కార్మికుల కూలీల విషయంలో Minimum Wages Committee వేశారు అందులో నన్నుకూడ వేశారు అది ఎంతకాలం ఉంటుందో తెలియదు ఆ సమస్య నానుతూఉంది 1948 సం॥ లో పాసయిన All India Minimum Wages Act ననుసరించి అమలు చేయకుండ వ్యవసాయ కార్మికుల విషయములో ఎంత నిర్లక్ష్యం చేయాలో అంత చేస్తున్నారు ఇది మంచిది కాదని చాలా అక్రమమని చెబుతున్నాను—తప్పకుండ వ్యవసాయ కార్మికుల విషయములో minimum wages వెంటనే అక్కడ ఉన్న రేట్లు ఆ రీజియన్ దృష్టిలో పెట్టుకొని మినిమమ్ నిర్ణయించాలి అవి ఇంప్లిమెంటు చేయడానికి మెషినరీ ఏర్పాటు చేయాలి మెషినరీ లేకుండా ఇన్ని సంవత్సరాలు నడుపుతూ వచ్చారు వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం తెచ్చి ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నిస్తారని ముఖ్యమంత్రిగారు తృష్ణగా ఆలోచించి సరైన సోషలిస్టు తరహా సమాజ పురోగమనానికి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను

శ్రీమతి టి ఎన్ అనసూయమ్మ (తంబళ్లపల్లి) — అధ్యక్షా, గవర్నరు గారి అడ్రసులో యీ నాల్గవ ప్రణాళికలో రూ 170 కోట్లు విద్యుచ్ఛక్తికి ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలియుచున్నది ఈ బడ్జెటులో కూడ Power కోసము రూ 32 కోట్లు, మైనరు ఇర్రిగేషన్ క్రింద రూ 13 కోట్ల చిల్లర కేటాయించినట్లు ముఖ్యమంత్రిగారి స్పీచ్‌లో తెలుస్తూంది మా నియోజక వర్గము మైసూరు బార్డరుకు ఆనుకొని ఉన్నది చిత్తూరు జిల్లాలో సముద్ర మట్టానికి 2500 అడుగుల ఎత్తులో మారుమూలలో ఉన్న నిరుపేద నియోజక వర్గం మాది అక్కడ ఏలాంటి ప్రాజెక్టులుగానీ నదులుగానీ, నీటి వసతులుగానీ లేవు వ్యవసాయ పరిస్థితులు చాలా బాధాకరంగా ఉన్నవి అక్కడ నదులు ఏవీ లేవు గనుక, యీ విద్యుచ్ఛక్తికి కేటాయించిన రూ 32 కోట్లలో అధిక భాగం మా నియోజకవర్గానికి ఇస్తారని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను, మాకు ఏలాంటి సౌకర్యాలు లేకుండా ఎక్కడ చూచినా దారిద్ర్యము తాండవిస్తున్నది కరువు కాటకాలు శాశ్వతంగా కాపురం చేస్తున్నది ఎద్దుల జత కొనుక్కొని వ్యవసాయం చేసుకోవాలంటే రైతులకు శక్తిలేదు. ఎద్దులను మేపుకొని పోషించుకొనే తాహతులేదు కాబట్టి యీ మైనరు ఇర్రిగేషన్, పవరుకు కేటాయించిన దానిలో ఎక్కువ భాగం మా నియోజక వర్గానికి ఇస్తారని విన్నవించుకుంటున్నాను మా నియోజక వర్గంలో యీ మధ్య ఒక Sub-Station పెట్టారు రెండు మూడు సంవత్సరాలైనా కూడా

ప్రభుత్వానికి అది నష్టములోనే నడుస్తున్నది ఒక్క రైతుకు కూడ సహాయం చేయలేదు ఒక్క బావికి కూడ ఆ Sub-Station నుంచి కరెంటు కనెక్షన్ ఇవ్వలేదు అది పెట్టినప్పుడు మా రైతులు కరువు వల్ల pump sets కొనుక్కొనుటకు డబ్బు లేక కనెక్షన్ తీసుకోలేదు ఇప్పుడు పంటలు పండిన తర్వాత, కనెక్షన్ యివ్వమని అడిగితే funds lapse అయినవని మెటీరియల్ మరెక్కడికో తరలించివేశామని అధికారులు చెప్పారు. ప్రభుత్వం వెంటనే అక్కడి పరిస్థితి గమనించి ఫండ్సు కేటాయించి, అక్కడ రైతులకు కరెంటు యివ్వవలెనని మనవి చేస్తున్నాను మేము మైసూరు బార్డరుకు ఆనుకొని యున్నాము ఆంధ్ర రాష్ట్రములోని కొన్ని పల్లెలకు పోవాలంటే మైసూరు రాష్ట్రం పల్లెలు కొన్ని దాటుకొని పోవాల్సి ఉంటుంది అటు అరఫర్లాంగు దూరంలో ఉండే మైసూరు రాష్ట్ర పల్లెలు కరెంటుతో కళ కళ లాడుతూ దీపాలు దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటే అక్కడి రైతులు ఎలెక్ట్రిసిటీతో పంపులు వేసుకొని వ్యవసాయం చేస్తూవుంటే యిటు అర ఫర్లాంగ్ దూరంలో ఆంధ్ర రాష్ట్ర పల్లెలు గాఢాంధకారంలో కటిక చీకటిలో ఉండటం జరుగుతోంది అక్కడి రైతులు పాతాళ లోకం నుంచి నీరు పైకి తీసుకరావడానికి కష్ట పడుతున్నారు డొక్కలు అంటుకు పోయిన బక్క చిక్కిన ఎద్దుల చేత వ్యవసాయం చేయించుకొనలేక, అతి దీనావస్థలో ఉన్నారు. మన ప్రభుత్వం వెంటనే మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి ఒక Understandingకు వచ్చి మైలు లోపుగా ఆ బార్డరులో ఉండే మన పల్లెలకు మైసూరు ప్రభుత్వం ద్వారా కరెంటు సప్లయి చేయిస్తారని మనవి చేస్తున్నాను

ఈనాడు బంజరుభూముల సమస్య వుంది వీటి విషయంలో జరుగుతున్న గలాటా ఇంతింత అని కాదు కరణాలూ మునసబులూ బి ఫారమ్స్ వ్రాస్తారు 2, 3 ఎకరాలు ఎవరికో ఇస్తారు రాజకీయ బాధితుల పేరుతో అదే మరొకరికి ఇవ్వటం జరుగుతుంది దానితో కాన్ఫ్లిక్ట్సు రావడం, కోర్టులకు, వెళ్ళడం కొట్లాటలు జరుగుతున్నాయి కనుక వీటిని బ్రహ్మానందరెడ్డిగారే స్వయంగా ఈ

సంవత్సరంలోపలే తేల్చాలి ఈ బంజరుభూముల సమస్యను తక్షణ చర్యగా తీసుకొని సంవత్సరంలోపు పరిష్కరించాలని కోరుతున్నాను హరిజనులు, క్రైస్తవులు గురించి అందరూ మాట్లాడుతున్నారు బ్రిటిష్ ప్రభుత్వం వచ్చిన తరువాత క్రిష్టియానిటిలోకి మారుస్తున్నారనే ఉద్దేశంతో హరిజనులు హిందూ మతాన్నుండి మారకుండా వుంటారనే ఉద్దేశంతో వారికి కొన్ని ప్రత్యేక సౌకర్యాలు ఇచ్చారు గాంధీమహాత్ములు క్రైస్తవుల ఆర్థిక పరిస్థితి చూస్తే హరిజనులకు వీరికి తేడా ఏమీ లేదని మనవిచేస్తున్నాను వీరు కూడ హరిజనుల మాదిరి అట్టడుగున తిండి లేక, కూలీ లేక బాధ పడుతున్నవారు వున్నారు కనుక హరిజనులకు కల్పించిన సౌకర్యాలే క్రిష్టియన్సుకు కూడ కల్పించాలని కోరుతున్నాను చేనేత వారి సమస్య వుంది. వారికి 66 లక్షల రూపాయలు రిబేటు రావలసివుంది అసలే చేనేత పరిశ్రమ వెనుకబడివుంది కనుక వారికి అది ఇచ్చి వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె సి శ్రీరంగయ్య (సింగనమల) — అధ్యక్షా, ఆంధ్రదేశంలో బాక్‌వర్డు డిస్ట్రిక్టు అని 1957 వ సంవత్సరంలో ప్రభుత్వం తీసుకు వచ్చింది దురదృష్టవశాత్తూ బళ్లారిజిల్లా మైసూరులో కలిసింది తరువాత అనంతపురం వస్తుంది అనంతపురంజిల్లా ప్రభుత్వ దృష్టిలో వున్నదో లేదో అక్కడ ప్రజలకు అర్థం కావడంలేదు మా జిల్లాకు 16 వందల టన్నుల గోధుములు ఇస్తామని చెప్పి 60 టన్నులు మాత్రం ఇచ్చారు మా జిల్లాకు అవి సరిపోవు కొంచెము మాకు ఎక్కువ సప్లయి చేయాలని కోరుతున్నాను ఎవరికి వారు ఏవేవో కావాలని సభ్యులందరూ కోరారు మిషన్ కుట్టి టైలరింగు ద్వారా బ్రతికే ప్రజలు ఆంధ్రదేశంలో చాలా మంది వున్నారు అయితే వారికి ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు కల్గించడంలేదని నేను భావిస్తున్నాను అనంతపురంజిల్లాలో పేరు ప్రఖ్యాతి గాంచిన పాండి అనే గ్రామం 10 వేల జనాభా గల్గిన గ్రామం అక్కడ 4 వేల మంది మిషన్ మీద ఆధారపడినవారున్నారు మా గ్రామంలో 2 వేల మిషనులు వున్నవి అలా బట్టలు కుట్టి రూపాయి, రూపాయిన్నర సంపాదించు కొంటూవుంటారు ఇదిగో అధ్యక్షా, నా చేతిలోని ఈ గౌను 14 తావల గౌను 3 అంగుళాలు, 12 అంగుళాల పీలికలు తెచ్చి గౌనుగా కుట్టి రూపాయి, రూపాయి పావలాకు అమ్ముకొంటారు గుడ్డపైన టాక్సులేదు కాని గుడ్డను గౌనుగా కుట్టి అమ్మితే టాక్సు వుంది ఎంతో కష్టపడి కట్టిన దానిపై 8 పర్సెంటు టాక్సు వుంది ఎంతో కష్టపడి కుడితే కాని 1-4-0 గిట్టదు అటు వంటి పరిస్థితుల్లో కుట్టిన దానిపై టాక్సు విధించారంటే వారిక ఎలా బ్రతకాలి? కనుక ప్రభుత్వం ఈ రెడీమేడ్ బట్టలపై టాక్సు తీసేయాలని కోరుతున్నాను

ఇక, రంగు అద్దకం పని మొట్టమొదట పాండి గ్రామంలో ప్రఖ్యాతి గాంచింది మంచి కెమికల్స్ మా గ్రామానికి సక్రమంగా సప్లయి కానందు వల్ల దానిపై ఆధారపడిన ప్రజలు చాలా బాధలు పడుతున్నారు కనుక వారికి అవసరమైన కెమికల్స్ సప్లయి చేయించాలని కోరుతున్నాను అనంతపురం తాలూకాలో పామిడికి పెన్న నది అడ్డం వుంది నదికి అవతల హైలెవెల్ కెనాల్,

ఇవతల లో లెవెల్ కెనాల్ పోతున్నది లో లెవెల్ కెనాల్‌కు వాటరీ సరిగా సప్లయి కావడంలేదు. నాల్గురోజులు నీరు ఇస్తారు. నాలుగు రోజులు బంద్ చేస్తారు పంటలు ఎలా పండించాలో అర్థం కావడంలేదు అక్కడ ఎంత పార్షియాలిటీస్ చూపిస్తున్నారో మంత్రిగారు వచ్చి చూస్తే తెలుస్తుంది కనుక అనంతపురంజిల్లా వాసులకు, ముఖ్యంగా గుత్తి తాలూకా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ ఈశ్వర రెడ్డి (తిరుపతి) —అధ్యక్షా, బడ్జెట్టులో రాయలసీమ శాశ్విత కరువుకు సంబంధించి మాట వినబడలేదు రాయలసీమలో అనావృష్టి కారణంగా, 2 3 సంవత్సరాలకు ఒకసారి కరువు ఏర్పడుతుంది అందుకనే ఈ కరువు ఏర్పడినప్పుడు బ్రహ్మాండమైన ఆందోళన చేస్తేను, ఆకలి యాత్రలు చేస్తేను, మహజరులు పంపితేను, ప్రభుత్వం కదిలి, 10 వేలో, 20 వేలో ఖర్చు పెట్టి రోడ్డుపనులు మొదలైనటువంటివి కల్పించి తాత్కాలిక సహాయం చేస్తోంది తాత్కాలిక సహాయంమాత్రం చెయ్యడం జరుగుతుందని బ్రిటిషు ప్రభుత్వం వున్నప్పటినుంచి ఆందోళన చేస్తున్నాం శాశ్వితంగా కరువు ప్రాంతాలకు కరువు వస్తే నిలవరించుకునేందుకు శాశ్వత చర్య తీసుకునే అంశం ఆలోచనాంశంగానే యింతవరకు మిగిలిపోయింది 1957-58 లో అనుకుంటాను పైలట్ స్కీము అని చెప్పి ప్రయోగాత్మకంగా కేంద్ర ప్రభుత్వము సహాయముతో కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో రాయిలసీమలో కొన్ని మైనర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టించే ఆలోచన వుందని, చిన్న చిన్న పరిశ్రమలు పెట్టేటట్లున్నూ దానికిగాని సమగ్రమైన పరిశీలన చెయ్యడం జరుగుతుందని సంజీవరెడ్డి గారి హయాములో ఆ స్కీము వస్తుందని ప్రకటించారు ప్రయోగాత్మకంగా జూన్‌లో చేస్తామని ప్రకటించారు డోన్‌లో పైలెట్ స్కీమ్ అమలు పరిచిన సంగతి తెలియదు అది సఫలం అయిందో విఫలం అయిందో తెలియదు అది అంతటితో ఆగిపోయింది తిరుపతిలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిపి కరువుకు గురియైన ప్రాంతాలలో బ్రహ్మాండమైన ఆందోళన జరుగుతోంది కదిరి తాలూకాలో అయితేనేమి (అనంతపురం జిల్లా) కర్నూలు జిల్లా, ప్రత్తికొండ, ఆలూరు మొదలైన తాలూకాలలో పశువులు మేతలేక, జనం తట్టా బుట్ట తీసుకొని పోతున్నటువంటి సమయంలో ముఖ్యమంత్రుల సమావేశం జరిపి ఎప్పుడో కరువుకు గురి అవుతున్నాం కాబట్టి కేంద్ర ప్రభుత్వం దగ్గరనుంచి కొన్ని కోట్ల రూపాయలు సహాయం పొంది శాశ్వతంగా కరువు ప్రమాదాన్ని తట్టుకొనే పద్ధతులకొరకు ఆలోచన చేస్తామని, తిరుపతి సమావేశంలో ప్రకటనలు చెయ్యడం, దాన్ని పత్రికలలో పెద్ద publicity చెయ్యడం జరిగింది దాన్నిచూసి ఆశపడ్డాం మోక్షం కలుగుతుందని, ఈ బడ్జెట్టులో శాశ్విత కరువు నివారణకు సంబంధించిన అంశమే లేదు నా నియోజక వర్గానికి సంబంధించిన ప్రత్తికొండ, గాజులదిన్నె మధ్యతరహా ప్రాజెక్టువుంది దానిని నిర్మిస్తే కొన్నివేల ఎకరాలకు నీరు పారుదల అవుతుంది రెండవసారి పంటను పండించడానికన్నా, 60, 70 గ్రామాల ప్రజలకు నీరు అందించడానికిన్నీ, 60 వేల ప్రజలకు కరువు కాటకాలకు గురికాకుండా

ప్రతిఘటించడానికి వీలు అయ్యే అవకాశం వుంది ఈ విషయాన్ని గుర్తించాలి 1962 వ సంవత్సరంలో ఎన్నికలకు ముందే సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గాజులదిన్నె ప్రాజెక్టుకు పునాది వేశారు అయిపోతుందని ఉవ్విళ్ళూరాము కాని అయిదేళ్ళు అయినా దాని ప్రసక్తి లేదు అంతేకాదు, మొత్తం కర్నూలు జిల్లా రాయలసీమ సమస్యలను సర్వే జరిపే పరిస్థితిలేదు మొత్తం రాయలసీమ జిలాలను సమగ్రంగా సర్వే జరుపుతూ చిన్నతరహా వనరులను ఏర్పరచుకుంటే కొన్ని వేల ఎకరాలకు నీరు పారుదల చెయ్యడానికి వీలు వుంటుంది ఎన్నో చెరువులు గుంటలు వున్నాయి ప్రాజెక్టులు నిర్మించడానికి అవకాశం వుంది ప్రభుత్వం సమగ్రమైన సర్వే జరిపించడంలేదు పారుదల పథకాలు ఎన్నో చెప్పాం, అనేక మహజరులు సేకరించి ఫలానా గ్రామంలో ఉన్నటువంటి చెరువుద్వారా 4, 5 వందల ఎకరాలకు సరిపోతుంది పారుదల చెయ్యడానికి వీలువుంది అని చెప్పి కొన్ని సూచనలు యిచ్చాం ఆందోళన చేశాం అది అంతాకూడా నిష్ప్రయోజనం అయిపోయింది అయినా నేను కొన్ని సూచనలు యిస్తున్నాను రాయలసీమకు కర్నూలు అనంతపురం జిల్లాలకు electricity విరివిగా supply చెయ్యడం 10% రిమ్యూనరేషన్ రాతేదంటూ అనే పద్ధతి వుంటే మంచిదికాదు మిల్లులు యితర ఫ్యాక్టరీలు పెట్టే వీలులేదు చేతకాదు కేవలం వ్యవసాయానికి, తోటలకు ఉపయోగించుకుంటాం ఇళ్ళకు ఉపయోగించం, పేద ప్రజలంకూడా 10% రెమ్యూనరేషన్ రాదు ప్రత్తికొండ తాలూకాలో కొన్ని గ్రామాలకు తప్ప అనేక గ్రామాలలో నీటి పారుదల వసతులు వున్నాయి 100, 50 బావులు వున్నాయి Oil Engines తెచ్చుకోలేక, తెచ్చుకునేవాళ్లు భరించలేక వున్నారు అందువల్ల తగిన పంటలు పండించడంలేదు కాబట్టి మధ్యతరహా ప్రాజెక్టులకు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు electricity ప్రాధాన్యం వహిస్తుంది ప్రత్తికొండ తాలూకా కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతం electricity supply అయితే తప్ప శాశ్వత కరువు నివారణకు సహాయపడదు 10% రెమ్యూనరేషన్ పద్ధతికి స్వస్తి చెప్పాలి అక్కడి ప్రజలు పేదప్రజలు కాబట్టి యిళ్ళకు తీసుకోరు ఫ్యాక్టరీలకు తీసుకోరు కాబట్టి వ్యవసాయానికి మాత్రమే తీసుకుంటారు కాబట్టి దాన్ని 10% remunerations పెడితే ఏ కొద్ది గ్రామాలకో తప్ప అనేక గ్రామాలకు రాదు కాబట్టి 10% remuneration పథకానికి, వెనుకబడిన తాలూకా అనేటటువంటి దృష్టితో స్వస్తి చెప్పాలని ప్రతి గ్రామానికి యివ్వాలని సూచిస్తున్నాను మంచినీటి విషయం చూస్తే మా జిల్లాలోని ఆలూరు తాలూకాలో 80 గ్రామాలకు మంచినీరు లేదు కరువు వచ్చిందంటే లారీలతో దూర ప్రాంతాలనుంచి మంచినీరు తేవాలి లారీలనుంచి వచ్చేటటువంటి నీరు తగినంతగా లభించక అనేక అవస్థలు పడుతున్నారు ఆలూరు తాలూకాలో మంచినీరు విషయం గురించి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను మంచినీళ్లను గురించి ఎన్నో ఏళ్లుగానో ఆందోళన చేస్తున్నాం, సాధించలేక పోతున్నాం N R W Scheme ఒకటి పెట్టారు ప్రత్తికొండ నియోజకవర్గంలో గోనెకండ్ల, కారుమంచి, దేవరకొండ ఫిర్కాలతో అమలు పరుస్తున్నారు. అంతకుముందు

దిగుడు బావులు, చేదుడు బావులు వుంటే వాటిని మూతవేసి వాటిలో Oil engines పెట్టి pipes ద్వారా protected water supply పెట్టారు ఒకచుక్క నీరుకూడా రావడంలేదు కొంత ధనం ఖర్చు చేశారు అనేక లక్షలు ఖర్చు పెట్టి బ్రహ్మాండమైన స్కీములు లాములు పరిచారు ఒక్క గ్రామానికి నీరు రావడంలేదు మూడు ఫిర్కాల ప్రజలు పాత బావులలోని మురుగు నీరు త్రాగి రోగాలకు గురి అవుతున్నారు మద్దికెరలాంటి గ్రామంలో Care సంస్థ వారు యిచ్చినటువంటి mid-day meals వంట లోపంవల్లో నీళ్లలోపం ఫలితం గానో అనేకమంది పిల్లలు చనిపోయిన విషయం తెలుసు అటువంటి గ్రామాలకు మంచినీటి సదుపాయం కల్పించాలి Social Welfare Scheme పెట్టారు దానిలో హరిజనులకు యిళ్ళస్థలాలు 3, 4 గ్రామాలలో తప్ప 20 ఏళ్ళనుంచి ఆందోళన చేస్తున్నప్పటికీ సాధించలేక పోయాము రిన్యూవల్ చెయ్యడం జరిగింది 20 ఏళ్లు అయినా హరిజనులకు యిళ్ళ స్థలాలు యివ్వలేనటువంటి విద్య సౌకర్యాలు కల్పించలేనటువంటి పరిస్థితి అందువల్ల land acquisition acts ను సవరించి కాలయాపనకు అవకాశం లేకుండా త్వరత్వరగా ఇళ్ళ స్థలాలు యిచ్చేటటువంటి పద్ధతిని ఎందుకు ప్రవేశపెట్టకూడదో నాకు అర్థం కావడంలేదు

శ్రీ కె అంజనరెడ్డి (హిందూపూర్) - అధ్యక్షా! గవర్నరుగారి ఉపన్యాసం, ముఖ్యమంత్రిగారు సమర్పించినటువంటి బడ్జెట్టుచూస్తే నిజంగా యింతక్రితం ఆవడి సమావేశంలో కానియ్యండి, నాగపూరు సమావేశంలో కానియ్యండి, Socialistic pattern of Society, Democratic Socialism ను తెస్తామని సాధిస్తామని అన్నటువంటి విషయాలు ఇందులో ఏ మాత్రం కనుపించడంలేదు సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెటు అనేటటువంటిది నిరాశ నిస్పృహ కల్పిస్తోంది ఉద్యోగులకు రిట్రెంచిమెంటు యిస్తున్నట్లు తెలుస్తోంది, ఆరకమైన నిరుద్యోగులకు భవిష్యత్తు అంధకారంగా వుంటుంది బడ్జెట్టు లెక్కలు చూచినతరువాత మనకు సోషలిజం వస్తుందని అనుకుంటే నేతి బీరకాయ కొంటె నెయ్యి దొరుకుతుంది, కూర దొరుకుతుంది అనుకున్నట్లుగా వుంటుంది ఈ లెక్కలు 'జగ్లరీగా' వున్నాయి ఫలితం మాత్రం ఆశించినంతగాలేదు ఈ సంవత్సరం ఖర్చు 1?3 కోట్ల 10 లక్షల 84 వేల రూపాయలు అనుకున్నా దాని ద్వారా ఎక్కువ అభివృద్ధించుకుందామన్నా, లోతుగా లెక్కలకు వెళ్ళితే క్రితం చేసినటువంటి receipts వసూలు అయిన ఆదాయాన్ని చూసి మనం క్రితం చేసిన బాకీలు చెల్లించడానికి లెక్క సరిపోయి వుండే విధంగా ఆరకంగా తూచిపెట్టారు ఆ రకంగా సరిపోయింది వాస్తవంలో. ప్రజా ఉపయోగానికి ఖర్చుపెట్టే పద్ధతిలో లేదు అందువల్ల దయచూపి కేంద్ర ప్రభుత్వంవారు అప్పును యిస్తే ఈ 27 కోట్ల 41 లక్షల 10 వేల రూపాయలు పూడ్చుకోడానికి అవకాశం ఉంటుంది అని బ్రహ్మానందరెడ్డిగారు వారి ఉపన్యాసంలో చెప్పారు ఈ రకంగా చేసినప్పుడు వ్యవసాయ రగంలో ఖర్చుపెట్టే 6 కోట్ల చిల్లరను Industries పైన ఖర్చు పెట్టినందువల్ల, దానిచూసిన తరువాత అర్థమైనటువంటిది సామాన్య ప్రజానీకానికం భవిష్యత్తు బాగుపడే అవకాశం లేదుఅని అర్థంకొతోంది వ్యవసాయరంగంలో ఖర్చు పెట్టేదానికంటే administration ఖర్చులు ఎక్కువగా వున్నాయి Demonstrtaion plots పై ఖర్చుపెట్టే దానిలో

చూసినప్పుడ ఎక్కువభాగం ఒకచోట maintenance of seed farms and seed stores అనేటువంటి దానిలో contingencies క్రింద, salaries క్రింద ఎక్కువ ఖర్చు పెట్టటం జరుగుతోంది సుమారు 7 లక్షల 96 వేల ఏడువందలు ఖర్చులక్రింద వ్యయం చేస్తూ 7 లక్షలు మాత్రం cultivation క్రింద ఖర్చు పెడుతున్నారు వృధా ఖర్చులు ఎక్కువగా జరుగుతున్నాయి Industries విషయంలో— cottage industries co-operative పద్ధతులలో వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పరచడానికి అవకాశాలు వున్నాయి ఎందుకంటే అనంతపురం జిల్లా తీసుకోండి హిందూపూర్ దగ్గర ఒ industry స్థాపించబడింది ప్రైవేటు పెట్టుబడిదారులు అయితే దానికి అయిన మొత్తం పెట్టుబడిలో ఎక్కువ లాభాలు ఆర్జించాలనే దృష్టితో ప్రారంభించి మెషినరీ తెచ్చి పని ప్రారభించడానికి అవకాశం కల్పిస్తారు కానీ తయారై ఒక సంవత్సరంఅయినా యింతవరకు ప్రారంభం కాలేదు ఎక్కువ మొత్తం వృధా కావడం జరుగుతోంది అంతేకాకుండా బడ్జెటు మూలంగా అనంతపురం జిల్లాలో క్షామానికి గురియైనటువంటి ప్రాంతాలలో ఆహారపరిస్థితి మెరుగుపొతుందనేది వాస్తవంకాదు 19 సంవత్సరాలు గడచినాకూడా ఆహార ధాన్యాల పంపిణీ మెరుగు కాలేదు ఆహార ధాన్యాలను Fair Price Shopsద్వారా supply చేవాలి అనంతపురం జిల్లా క్షామానికి గురిఅయిన ప్రాంతం రాయల సీమలో తరచు క్షామాలు వస్తున్నాయి శాశ్వత నివారణకు ఎలాంటి సూచనలు బడ్జెట్టులో సూచించబడలేదు అంతేకాకుండా electricity పై ఖర్చుపెట్టే విధానంలోకానీ, ఆ ప్రాంతంలో ప్రధానంగా electricity schemes ఇప్పటికే ఎన్నో sanction అయినాయి ఎన్నో పనులు pending లో వున్నాయి అంతే కాకుండా కొన్ని ప్రాంతాలలో sanction అయినా, మోటారు కొనుక్కొని కూడా డబ్బులేక Oil Engines ను అమ్ముకున్న విషయాలు వున్నాయి లోన్సు సరిగా దొరకడంలేదు దీనివల్ల పంటలు పండించడానికి వీలుకలుగుటలేదు శాశ్వత నివారణ జరగాలంటే electricity reduced rates తో గాని, subsidised rates తో గానీ electricity supply చెయ్యడం ఎక్కువగా ఋణాలు యివ్వడం, కొంత subsidy యివ్వడానికి ప్రయత్నంచెయ్యాలి బావులు త్రవ్వడానికి ప్రయత్నాలు జరగాలి రైతులను ముందుకు రప్పించాలి శాస్త్రజ్ఞు లను పంపించి ఎక్కడ నీళ్ళు పడతాయో పరిశోధన చేయించిన తరువాత ఈ subsidy ఖర్చులను ఉపయోగించుకొని నీళ్ళు పడేచోట్లనుంచి లోన్సుయిచ్చి బావులు త్రవ్వించడానికిన్ని, బోర్ వెల్సు వేయించడానికిన్ని ఆపద్ధతులను అను సరించడంద్వారా ఆ ప్రాంతంలో కరువు నివారించడానికి అవకాశంవుంది ఆ ప్రాంతం వ్యవసాయ రంగంలో అభివృద్ధి కావడానికి నీటి వనరులు వున్నాయి కాబట్టి ఆ ప్రాంతమును పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యడానికి ప్రయత్నాలు చెయ్యాలి కొన్ని పథకాలను చేపట్టి ప్రాంతీయ సమస్యలను పరిష్కరించి శాశ్వత కరువునుంచి ఆ ప్రాంతాన్ని రక్షించడానికి ప్రయత్నం జరపాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీ వై సూర్యనారాయణ (పిఠాపురం) — అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంలోగాని, ముఖ్యమంత్రిగారు సమర్పించినటువంటి బడ్జెట్టులోగాని, చిన్న

నీటి వనరులు అనే సమస్య చెప్పినప్పుడు ముఖ్యంగా మా తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం, పెద్దాపురం తుని మొదలైన మెట్ట తాలూకాలలో అయినటువంటి గ్రామాలకు ప్రముఖమైనటువంటి ఏలేరు రిజర్వాయర్ విషయం యిందులో పొందుపరచకపోవడం ఎంతో నిరాశజనకంగా వుందని మనవిచేస్తున్నాను ముఖ్యంగా ఈనాడు ఆహార విధానం గురించి ప్రస్తుత ఆహార కొరత పరిస్థితుల దృష్ట్యా ఏలేరు 'రిజర్వాయర్' ఎంతయినా వినియోగం వుందని మనవిచేస్తున్నాను 4 5 సంవత్సరాలు పంటలు లేక, త్రాగడానికి నీరులేనటువంటి దుస్థితిలో ప్రజలు చాలా కష్టాలు అనుభవిస్తున్నారు చిన్న నీటివనరులకు ఖర్చు చాలా తక్కువ హెచ్చు ఫలితం యిచ్చేటటువంటి ఈ ఏలేరు రిజర్వాయర్ ప్రారంభించినందువల్ల ఇంచుమించు 1‥0 వేల ఎకరాల భూమి సాగులోనికి వచ్చునని మనవి చేస్తూ, దీనివల్ల 4, 5 లక్షల టన్నుల ఆహారధాన్యాలు లభించి, ఈ ఆహార సమస్యను కొంతవరకు పరిష్కరించడానికి ఈ ఏలేరు రిజర్వాయర్‌ను గురించి తప్పకుండా ఆలోచిస్తారని కావలసిన సహాయం చేస్తారని ఆశిస్తున్నాను నా పిఠాపురం నియోజక వర్గంలో ఒక రాయలసీమ వుందని మనవి చేస్తున్నాను గొల్లప్రోలు, ధర్మవరం, రాచపల్లి కొడవలి ఇట్లాంటి గ్రామాలకు కేవలం త్రాగడానికి నీరు లేనటువంటి సమస్య వుంది నేను వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు చెప్పిన విషయం ఇది కనీసం త్రాగటానికి మంచినీళ్ళు తేవడానికి ఏమైనా చెయ్యగలిగితే చాలు చూడు అన్నారు అందుచేత గొట్టపు బావులు Scheme ఒకటి ఏర్పాటుచేసి భూగర్భ శాస్త్రజ్ఞులను పంపించినట్లయితే చాలా ఉపయోగం ఉందని కూడా మనవి చేస్తున్నాను ఆహార ధాన్యాల ఉత్పత్తి అయి, ఆ సమస్యను పరిష్కరించడానికి ఏలేరు రిజర్వాయర్ చాలా ఉపకారి అని మనవి చేస్తూ గౌరవనీయులైన కీ॥ శే॥ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు ఒకసారి వారి ప్రసంగంలో ఎంతచిన్న నీటి వనరులను ఎక్కువగా పనిచేస్తే అంత ఉపయోగం అనికూడా ప్రస్తావించియున్నారు నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ప్రథమభాగంగానే మా ఏలేరు రిజర్వాయర్ కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడ వున్నటువంటి ప్రజల కష్టాలను తొలగించ వలసిందిగా నేను కోరుతున్నాను తక్కువ వ్యయం హెచ్చు పంట నిచ్చేటటువంటి మైనర్ యిరిగేషన్ సౌకర్యాలను ప్రారంభించి ప్రజలతో సహకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాను

ఇంకొక చిన్న విషయం రాత్రి పిఠాపురంనుంచి నామిత్రులు టెలిఫోన్ లో మాట్లాడారు అక్కడ procurement ప్రారంభించి చిన్న రైతులు తాము తిండికి దాచుకున్న ధాన్యాలను కూడా తీసుకుపోతున్నారట—అక్కడి ఉద్యోగులు ఈ సంగతి నాకు టెలిఫోనులో చాలా హృదయ విచారకరంగా చెప్పారు ఇది ఎంత వరకూ సమంజసమో ఆలోచించి ఈ విషయంలో ఏదైనా పరిష్కార మార్గాన్ని అవలంభించ వలసిందిగా ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

ఈ అవకాశం యిచ్చిన తమకు నమస్కారములు అర్పించుకుంటూ, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను —జైహింద్

Mrs M Godfrey (Nominated—Anglo-Indian) —May I suggest one single way of developing economy of the country? I request, Sir, that strict check be kept on the executive staff of every department who are prone to bribery and corruption It is here that the weakness exists This executive should be very particular and correct in executing the orders of the higher-ups It is not enough to see that it is at the lowest cost at which something could be done, but it is important to see that the work done is not undone within a short time If those who are entrusted with the execution of schemes work sincerely and for the welfare of the country and people at large, India should progress by leaps and bounds A Committee should be formed which will check the work that is being carried on in bridges and other industrial enterprises, so that the money that is being invested in those ventures will not be wasted and the people reap long-lasting benefits

Thank you

శ్రీ కె ప్రభాకరరావు (బాపట్ల) —అధ్యక్షా ! బ్రహ్మానందరెడ్డి గారు వేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను

ఎన్నికలు అయిన తరువాత అయిదు సంవత్సరాలు ప్రభుత్వం ఏ పార్టీ చేపడితే, ఆ పార్టీ యొక్క నియమావళిని సూత్రావళిని అనుసరించి పథకాలు వేసుకోబడుతాయి. ఈ అయిదు సంవత్సరాలూ ప్రతిపక్షాలుకూడా వీలైనంత వరకూ వారికి దోహదం యిస్తూ తోడ్పడవలసి వున్నది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీకి ప్రజల మద్దతు ఈ అయిదు సంవత్సరాలు గనుక fair trial యివ్వడం మంచిదేమో అని నా అభిప్రాయం పోతే ఏ Plan వేసుకున్నా, ఎటువంటి కార్యక్రమాలను మనం రూపొందించుకోవాలన్నా peaceful situation దేశంలో కావాలి గనుక దానికోసం మనం అంతా కలిసి పని చేయవలసిన అవసరం వుంది ఎన్నికలకు ముందు ఎన్నో సమ్మెలు జరుగుతూ వచ్చాయి Industrial strikes N G G Os strikes, University లో strikes జరిగాయి అటువంటివి జరగకుండా ఒక క్రమమైన పద్ధతిలో life నడవడానికి సావకాశం యివ్వడం మంచిది పెరుగుతున్న ధరల మూలంగా వస్తున్న strikes అనే vicious circle ను ఆపడానికి ప్రభుత్వం వారు ఒక statutory committee ని ఏర్పాటు చేసి, permanent గా, perpetual గా rising prices ను గమనించి ఎప్పటికప్పుడు ప్రభుత్వం చేయవలసిన పనుల గురించి ఆదేశాలు యిస్తూ strikes చేయవలసిన అవసరం లేకుండా చేయాలి ముఖ్యంగా, strikes చేస్తేనే తప్ప రావలసినవి రావు అనే అభిప్రాయం జనంలో లేకుండా చేయడం కోసం statutory committee ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను

Food production విషయమై చాలా మంది మాట్లాడారు మనం అంతా కూడా అది చేస్తాం, యిది చేస్తాం అని ఎన్నికల్లో వాగ్దానాలు యిచ్చాం కాని యిది యిప్పటి ఆర్థిక పరిస్థితి చూస్తే ఏమీ చేయడానికి అవకాశం లేనట్లు కనబడుతోంది మన ఆర్థిక విధానం, ఆర్థిక పరిస్థితి అట్లా వుంది ప్రభుత్వం వారు చిన్న చిన్న వనరులకు, కొద్దిపాటి ఖర్చుతో, త్వరలో production కు రావ

డానికి సావకాశం వున్న వనర్లకు ప్రాముఖ్యత యివ్వాలని కోరుతున్నాను పెద్ద ప్రాజెక్టులకు కావలసిన వనర్లకు ఎట్లాగో సంపాదించుకుంటాము కాబట్టి చిన్న వనర్లకు చేపట్టాలని నేను మరీ మరీ మనవిచేస్తున్నాను P W D code లో కూడా కొన్ని కొన్ని అవకతవకలు వున్నాయి బ్రిటిష్ కాలం నుంచీ వస్తున్న ఈ codes ను మార్పించి క్రింద లెవెల్ లో తూములు మార్చి యింకొక తూములో ఆయాకట్టు యిచ్చినట్లయితే ఎక్కువ పంట పండించడానికి అవకాశం వుంటుంది కనుక తక్షణ చర్యలు తీసుకోవడానికి వీలుగా కలెక్టరు, concerned Executive Engineer కలిసి local inspection చేసి, నెలా, 2 నెలల లోపుగా decision తీసుకోవడానికి వీలుగా రూల్సు మార్పించడం చాలా అవసరం

Distribution of fertilizer గురించి కూడా చాలా మంది మాట్లాడినారు అసలు ఎరువుల పంపిణీలో అవతవక అంతా కేంద్రంలోనే వుంది ఎందువల్లనంటే—ఒక లక్ష టన్నులు available గా వుంటే 20 రాష్ట్రాలకు—5 వేల టన్నులు ఒక్కొక్క రాష్ట్రానికి యిస్తున్నారు అంతే కాని ఏ రాష్ట్రంలో ఏరకం ఎరువు గావాలనేది చూడ్డంలేదు నుక ఈ విషయంలో యితర రాష్ట్రాలతో తగాదా పడేదానికంటే కేంద్రంతో ఒక విషయమై చర్చించే అవకాశం వుంటుందేమో చూడ్డం మంచిది అదేమిటంటే—freedom of movement ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి fertilizers యొక్క movementపై control లేకుండా చేయడం మంచిది. మన నుండి ఆహార ధాన్యాలు కావాలని గోలచేస్తున్న కేరళ రాష్ట్రం నుండి వందలాది వేగన్లు సరఫరా అవుతున్నాయి, మనతో సమానంగా వారుకూడా ఎరువులు తీసుకుంటున్నారు అవి యితరత్రా మన రాష్ట్రానికి వస్తున్నాయి. వీటిమీద freedom of movement లేకపోవడం మూలంగా అధికారులకు లంచాలు యివ్వడం మూలంగా 35, 40 రూపాయిలు అమ్మవలసిన ఎరువుల బస్తా 80, 90 రూపాయిల అమ్ముతోంది Freedom of movement వున్నట్లయితే యింత ఎక్కువ రేటు వుండేది కాదు. కనుక freedom of movement కోసం ప్రయత్నించాలని కోరుతున్నాను మనం పండించిన ధాన్యాన్ని మార్కెటుకు తీసుకుపోవడానికి సరైన రోడ్డు వసతి మనకు లేదు నేషనల్ హైవేస్ రోడ్లు, స్టేటు హైవేసు రోడ్లు మినహాయిస్తే మిగిలిన రోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో ఒక్కసారి చూస్తే తెలుస్తుంది అందులో చాలా భాగం యిప్పుడు జిల్లా పరిషత్తులకు అప్పగించబడ్డాయి వారికి వున్న నిధులు కొత్త రోడ్లు వేయడానికి కాదుకదా, వున్నరోడ్లు maintain చేయడానికి కూడా సరిపోవు గనుక villages లో వున్న రోడ్లు మినహాయించి మిగతా అన్నీ రోడ్లు Highways Department వారు తీసుకోవాలని కోరుతున్నాను పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలో sugar cess అనేది ఏర్పాటు చేసి దానితో రోడ్లు ఎట్లా వేస్తున్నారో అట్లాగే paddy మీదగాని, dry crops మీదగాని cess వసూలుచేసి గ్రామాలలో రోడ్లు నిర్మించడం మంచిదని సూచన చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఇప్పుడు sugar cess వసూలుచేస్తే general funds లో కలిసి sugar grower కు సంబంధించినంతవరకూ వారికి ఉపయోగపడుతుంది అందులో దానికివేస్తే అది చేయడానికి ఉపయోగ పడుతుంది

శ్రీ కె ప్రభాకరరావు — Sugar cess వేసిన అభిప్రాయం sugar producers కు అవసరం అయిన సౌకర్యాలు కల్పించాలని, అట్లాగే tobacco కు గాని, యితర commodity కి గాని cess వేసిన వాటికి సౌకర్యాలు కలుగజేయాలనే Price control కు centrally sponsored schemes వున్నాయి 50 వేలకు పైబడి జనాభాగల ప్రాంతానికి wholesale societies పెట్టి వాటికి Central Government funds provide చేస్తోంది అట్లాగే అవసరము అయితే 50 వేలు జనాభాకంటే తక్కువగాగల ప్రాంతాలకుకూడా whole-sale గా commodities కొని సరఫరా చేయడానికి కావలసిన సౌకర్యాలు చేసినట్లయితే కొంతవరకూ మనకు ధరలను అదుపులో పెట్టవచ్చు ధరలు పెరుగుతున్నాయని చెప్పినప్పుడు అందరూ ధాన్యంగురించే మాట్లాడుతున్నారుగానీ భోజనానికి కావలసిన యితరమైన pulses గురించి మాట్లాడంలేదు కాబట్టి ఆ pulses ధరలుకూడా control చేయవలసిన అవసరంవుంది ధరల control విషయంలో food stuffs అంటే ఫలానా అని నిర్వచనంచేసి వాటి అన్నింటికికూడా ధరలను నిర్ణయంచేసి ఆ ధరలను అదుపులో పెట్టవలసిన అవసరం వుందని కోరుతున్నాను

శ్రీ ప్రతాపరుద్రరాజు (నాగూర్) — అధ్యక్షా, మా నాగూరు నియోజక వర్గంలో పెదబుడ్డి, లంగనాపురం, రాయివలస మొదలైన పెద్దపెద్ద గ్రామాలు వున్నాయి అక్కడ పెద్దపెద్ద రైతులుకూడా వున్నారు ఆ గ్రామాలకు ఏవైపున చూసిన 4, 5 మైళ్ల వరకూ ఎటువంటి రోడ్డు సౌకర్యాలులేవు ఆ గ్రామాలకు దగ్గరలోవున్న చిరకొండి వచ్చేవరకు ఏ సిధమైనటువంటి రోడ్డు సౌకర్యాలు లేవు వర్షా కాలంలో చాలా ఇబ్బంది పడవలసి వస్తోంది దీన్ని గురించి ప్రభుత్వానికి ఎన్ని పర్యాయాలు విన్నవించుకున్నా అక్కడ రోడ్డు నిర్మాణం జరుగలేదు రోడ్ల నిర్మాణంగురించి మంత్రివర్యులకు దరఖాస్తు చేసుకున్నాము దాన్నికూడా యిప్పుడు పంపిస్తున్నాము తరువాత ఈ నాగూరు నియోజక వర్గం షెడ్యూల్డు ఏరియాలకు చెందినటువంటిది అక్కడ చాలా కొండప్రాంతాలు, చిన్నచిన్న వనర్లు వున్నాయి ఈ కొండప్రాంతాలు బహుశా కురుపం బ్లాకు development లో వున్నవని అనుకోవచ్చు ఆ ప్రాంతాలు కురుపం బ్లాకు development కు సంబంధించిన భద్రగిరికి దగ్గరవున్న గ్రామాలకు supplies సక్రమంగా జరుగుతున్నాయిగాని మొండింకల మురాకిగాని తదితర గ్రామాలకుగాని సౌకర్యాలు ఏమీలేవని తమకు మనవిచేస్తున్నాను ఈ ప్రాంతంలో మొండింకల మురాకు చిన్నచిన్న గడ్డలవనర్లు అనేకం వున్నాయి అక్కడ 20, 30 వేలు ఖర్చుపెట్టినట్లయితే 1,500, 2,000 ఎకరాలు సాగులోకి వస్తుంది తరువాత లోవలక్ష్మీపురం area లో అనేక నీటివనర్లు ఉన్నాయి తరువాత చెరసిల, కురిసిన గ్రామాల ప్రాంతంలో 15 వేలు లేక 20 వేలు ఖర్చుపెట్టినట్లైతే

వేలాది ఎకరాలు సాగులోకి రావడానికి కావలసిన అనేక వనర్లు వున్నాయి పోగా కొమరాడకు దగ్గిర వున్నటువంటి ధంగభద్ర అనే గ్రామంవద్ద ఇదివరకు 50 సంవత్సరాల క్రితం పార్వతీపురం జమీందారుగారు ఒక డాము 30, 40 వేలు పెట్టి కట్టించారు కొంత పని అయిన తరువాత ఆయన చనిపోవడంవల్ల ఆ డాము పని ఆగిపోయింది ధంగభద్ర లగాయితూ కందివలస, కండవలస, రాజలక్ష్మీపురం వగైరా గ్రామాలకు సుమారు 2 3 వేల ఎకరాలకు నీరు supply చేయడానికి వీలు అయిన వనరు అది కాబట్టి ఆ డామును పూర్తి చేసినట్లయితే అక్కడ ప్రజలకు చాలా మేలు జరుగుతుంది రెండవది అక్కడనే వున్న బంజకుర్తి అనే గ్రామానికి దగ్గరలో జీవగడ్డ వుంది దానికి స్వల్పమైన ఖర్చుతో డాము నిర్మించినట్లయితే సుమారు 2 వేల ఎకరాలు సాగుకు అవకాశం వుంది దానికి 50 వేలు రూపాయలు ఖర్చుపెట్టినట్లయితే ప్రజలకు చాలా మేలు జరుగుతుంది కాబట్టి దీన్ని గురించి ప్రభత్వం ఆలోచించి వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను ఇక sechdule తెగలకు చెందిన ఆ area లో 3 వంతల మంది కొండజాతులవారే అయినప్పటికి వారికి Block development లో గాని, గవర్నమెంటు తరఫునగాని ఎటువంటి సదుపాయాలు లేవు తరువాత అక్కడి పరిస్థితిచూస్తే అక్కడి రాజ్యాంగం అంతాకూడా forest dev.lopment, block development వారిదే కాబట్టి అక్కడ వున్నటువంటి బీద హరిజనులకు, గిరిజనులకు తగు సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను మేము పంపించుకున్న దరఖాస్తు కాపీలను మంత్రివర్యులకు పంపిస్తున్నాము వాటిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను

శ్రీ డి వెంకయ్య (మధిర) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన budget ను బలపరుస్తూ తెలంగాణా విషయంలో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను మా తెలంగాణాలో Sub-Registrar Office వున్నదేగాని Co-operative వ్యవహారాల్లో తప్ప యితర వ్యవహారాల్లో Sub collector గారి పరిమిషనుతోగాని తాహశీలుదారు పరిమిషనుతోగాని భూములను registration చేసుకోవలసి వస్తున్నది తరువాత రైతులకు అప్పులు కావాలన్నా యింకా ఏదైనా సౌకర్యాలు కావాలన్నా చాలా చిక్కుగా వున్నది నేను సమితి ప్రెసిడెంటుగా ఉండగా, ఒకసారి ముఖ్యమంత్రిగారు మా సమితికి వచ్చినప్పుడు కూడా వారితో నేను మనవి చేసుకొన్నాను రైతులకు సహాయము చేయాలన్నా చాలా చిక్కులు ఉన్నవి తెలంగాణా భూమి విషయంలో కన్పడుతున్నవి వారి దృష్టికి తేవడం జరిగింది వారు అది పరిశీలిస్తామని చెప్పారు నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది, మేము సరిహద్దు ప్రాంతాలవాళ్లము పూర్వము హైదరాబాదు రాష్ట్రానికి చివరి ప్రాంతము వాళ్లము క్రిష్ణా ప్రాంతానికి సరిహద్దులో ఉన్నాము క్రిష్ణా జిల్లా వారు ఏ సౌకర్యాలు అనుభవిస్తున్నారో ఆ సౌకర్యాలు మేము భూముల ద్వారా అనుభవించలేక పోతున్నాము బంధుత్వము కూడా అక్కడికి ఇక్కడికి ఉన్నది కాని administration విషయంలో తెలంగాణా, ఆంధ్ర అనే తారతమ్యంతో భూమి వ్యవహారం పరస్పర విరుద్ధంగా

ఉన్నది అక్కడికి, ఇక్కడికి మీకు తెలియని విషయంకాదు ఎవరికైనా ఏదైనా అవసరం వచ్చి, వారి భూమిని అమ్ముకోవాలన్నా, తాకట్టుపెట్టుకోవాలన్నా, దానివల్ల ఏదైనా లాభము కావాలన్నా, అది జరిగే అవకాశము కూడా కన్పించడంలేదు అని మనవి చేస్తున్నాను భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడుగా ఒక సంవత్సరంపాటు ఉన్నాను దానిలో కూడా ఇట్లాంటి ఇబ్బందులు తెలంగాణా భూములకు ఉండేది ఏమైతే Revenue Registration Act లో ఆంధ్ర, తెలంగాణా తారతమ్యాలు ఉన్నాయో ఆ తారతమ్యాలు ఇంకా కొనసాగిస్తే, ఆంధ్రలో ఉన్న రైతాంగానికి ఏదైతే మేలు జరుగుతుందో ఆ మేలు తెలంగాణాలో రైతులకు ఎవరికి జరగకుండా పోతుందని నేను మనవిచేస్తున్నాను కనుక నేను ముఖ్యమంత్రిగారితో మనవి చేసేది, తెలంగాణాలో రైతులకు ఏదైనా మేలు జరగాలంటె, ముందు ఈ registration సమస్య ఒకటి వదిలి పోవాలి తరువాత పంచాయితీ సమితుల ద్వారా కానివ్వండి, తాశీలు ఆఫీసు ద్వారా కానివ్వండి రైతాంగానికి ఏ సౌకర్యమైన జరగాలంటె ఈ ద్వంద్వ పరిపాలన వద్దు పంచాయితీ సమితి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఒక మనవి చేశాను రైతు సమితి ద్వారా సమితిలో ఉన్న సహాయాన్ని పొందాలంటె, ముందు రెవిన్యూలో ఉన్న చిక్కులన్నీ వదలిపోవాలని ఈ రెవిన్యూ registration లో ఏవైతే తారతమ్యాలు ఉన్నాయో అవి తొలగించి ఆంధ్రలాగనే తెలంగాణా రైతులకు కూడా వర్తింపచేయువలెనని నేను ముఖ్యమంత్రిగారితో మనవి చేస్తున్నాను తరువాత ఏవైతే, Fertilizers Committees మన జిల్లాలలో వేస్తున్నారో, అవి శాసన సభ్యులకు బొత్తిగా సంబంధంలేదు వాటిలో District Co-operative Registrar, District Agricultural Officer, Collector లేకపోతే జిల్లా పరిషత్ ఛైర్మన్ మాత్రమే ఉంటున్నారు ప్రస్తుతము శాసన సభ్యులు గ్రామాలలో తిరగవలసిన అవసరం ఉంటుంది గ్రామాలలోని అవసరాలు ప్రభుత్వ దృష్టికి తెస్తారు కాబట్టి ఈ జిల్లాలలో వేసేటటువంటి Fertilizers Committees లో శాసన సభ్యులు ఉండేటట్లు చేస్తే బాగుంటుందని నేను ముఖ్యమంత్రిగారితో మనవి చేసుకొంటున్నాను తరువాత కొన్ని ప్రాంతాలలో రోడ్లు సమితి జిల్లా పరిషత్తుల ద్వారా వేసి ఆగిపోయినాయి వాటిని సమితులు, జిల్లా పరిషత్తులు చేసే స్థితిలో లేవు కాబట్టి ప్రభుత్వము మొత్తము అన్ని ప్రాంతాలలో సర్వే చేయించి వాటిని తీసుకొని వాటి maintenance బాధ్యత తీసుకొంటె తప్ప, ఆ రోడ్లు వర్షాకాలములో ఉంటాయనే ఆశ కూడా లేదని మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రిగారితో ప్రత్యేకంగా మా ప్రాంతము విషయం కొంత చెప్పదలచుకొన్నాను మా నియోజక వర్గము చాలా చివరి ప్రాంతము ఆ చివరి ప్రాంతములో ఒకే ఒక P W D Road వ్యాపారానికి సంబంధించిన రోడ్డు, మదిర నుంచి విజయవాడకు వేసుకొన్నాము కాని 15 సంవత్సరాల క్రితం, ఆ రోడ్డు ప్రారంభించబడింది రామకృష్ణరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఆ రోడ్డు ప్రారంభించాము ఈ నాటికికూడా ఆ రోడ్డు బ్రిడ్జ లేకుండా అసంపూర్తిగా మిగిలి ఉన్నది ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు చెప్పుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) —అధ్యక్షా ముఖ్యమంత్రిగారు సమర్పించిన బడ్జెట్ చూస్తే చాలా విచారం వేస్తుంది ఎందుచేతనంటే, మా శ్రీకాకుళం జిల్లాలో ఉండే నదులు, నాగావళి, వంశధార, ఈ రెండు నదులకు election రాగానే ఒక foundation stone వేస్తారు తరువాత మళ్లీ 5 సంవత్సరాల వరకు మరీ ఎవరూ కన్పించరు 1953 లో ఒక foundation stone వేశారు 1962 లో ఒక foundation stone వేశారు కాని ఇంతవరకు ఆనదులకు ఎట్టి ఆనకట్టలులేవు వంశధార సంగతి నాకు చిన్నప్పటి నుంచి తెలుసును నాకు ఇప్పుడు వయస్సు సుమారు 82 సంవత్సరములు ఇంతవరకు దానికి ఆనకట్టలు కట్టలేదు కొన్ని లక్షల రూపాయలు తగల బెట్టారు ఎందుచేతనంటే కొన్ని కొన్ని buildings కూడా కట్టారు వాటిలో ఇప్పుడు కుక్కలు నక్కలు ఉన్నాయి ఎందుకు ఈ విధంగా ప్రభుత్వము సొమ్ము waste చేసి ప్రజలను సంతృప్తి పరచాలని చేస్తున్నారో మాకు అర్థం కావడంలేదు కాబట్టి ఈ వంశధార ప్రాజెక్టు, నాగావళి, నందివాడ ప్రాజెక్టును కట్టించి ఆహార అభివృద్ధికి తోడ్పడతారని ప్రభుత్వానికి తమ ద్వారా మనవిచేస్తున్నాను ఆహార పరిస్థితి ఎట్లా బాగువడుతుంది! ప్రాజెక్టులు కట్టి నీరు supply చేస్తే బాగుపడదా? ప్రకృతి చూస్తే విరుద్ధంగా ఉన్నది వర్షాలు లేవు వర్షాలు లేవుగదా అని ప్రభుత్వం అయినా చిన్న చిన్న నీటి వనరులు బాగు చేస్తారా అంటే అది కూడాలేదు ఏదో control అని పెట్టి బీద వాళ్లను పట్టుకొంటున్నారు ఏదో సామెత మాదిరి అమ్మ పెట్టదు, అడుక్కు తిన్నివ్వద్దు'' అన్నట్లు చిన్న చిన్న మూటలు తెచ్చుకొనేవారిని check posts లో పట్టుకొని బాధపెడుతూ ఉంటారు అనకాపల్లి, తుని ఆ ప్రాంతాలలో ఇటువంటి చిన్న చిన్న వాటికి వాళ్లు పెడుతున్న బాధలు, పోలీసు వాళ్లు పెడుతున్న బాధలు చూస్తే, హృదయము కరిగిపోతుంది ఇటువంటి విషాదకరమైనటువంటివి చూస్తున్నాము ఇటువంటి చిన్న మూటలు, తీసుకుపోయేదానికి ఆటంకాలులేకుండా ప్రభుత్వము తగుశ్రద్ధ తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను, తరువాత ప్రభుత్వానికి ఆదాయం లేదంటారు ఇక అధికపన్నులవల్ల ఎంతోకష్టం అని అంటున్నారు కాని, ఈ మద్యపాన నిషేధము తీసివేస్తే, దానివలన 10, 12 కోట్లు రూపాయలు రాబడివస్తుంది దీనివలన land revenue సర్దుబాటు చేసుకోవచ్చు మైసూరు కాంగ్రెసు ఆ విధంగా తీర్మానం చేసింది అటువంటప్పుడు మన రాష్ట్రములో మాత్రం ఆ prestige question ఎందుకు రావాలో అదిమాత్రం కాంగ్రెసుకాదా, ఇది ఆలోచించవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఇకపోతే, మాకు చీపురుపల్లి తాలూకా వున్నది శ్రీకాకుళం జిల్లాలో చీపురుపల్లి మెరక ప్రాంతము. వనరులు లేవు, ఎక్కువరోడ్ల సదుపాయాలుకూడా లేవు ఇక జిల్లా పరిషత్తులుకు, సమితులు చూస్తే, ఏదో కొద్దిగా 15 వేలు, 18 వేలు రూ॥లు రైతులకు ఇస్తున్నారు ఒక్క ప్రెసిడెంటుకు కావలసిన గ్రామాలకు, ప్రెసిడెంటుగారి అనుచరులకు కావలసిన గ్రామాలకు రోడ్లు వేసుకున్నాగూడా, ఒక రోడ్డుకు 15 వేల రూపాయలు పూర్తిగా అవుతుంది కాబట్టి ఈ మెరక ప్రాంతాలలో కనీసం వచ్చిపోవడానికి రోడ్లకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని

కోరుతున్నాను తరువాత పొందూరు నియోజకవర్గములో సుమారు 2 వేల చేనేత మగ్గాలు ఉన్నాయి ఆ గ్రామాలలో వారు పడుతున్న అవస్థలు చూడడానికి వీలులేదు పొందూరు, రాజాము, పెనుబాగా మొదలైన గ్రామాలలో చేనేతవారు పడుతున్న కష్టాలు, అనేక బాధలు నేను కళ్ళారా చూచినాను ఇది చాలా విషాదకరమైన ఘట్టము వారికి యివ్వవలసిన rebate గురించి ఇందాకా ప్రగడకోటయ్యగారు చెప్పారు నాకు ఈ విషయాలు పూర్తిగా తెలియవు కాని వారు చెప్పిన విషయాలు చూస్తే 66 లక్షల rebate ఉండిపోయిందని తెలుస్తున్నది ఇటువంటి rebate కూడా అటువంటి బీద ప్రజానీకానికి సక్రమంగా యివ్వడానికి కూడా ప్రభుత్వము విముఖత చూపించడం చాలా చాలా విచారకరమైన విషయము సమితులలో S E O S E O (women) వీరిద్దరు అనవసరం పని ఏమీ ఉండదు అవతల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, డి ఇ ఓ, ఉంటారు మరి వీరు ఎందుకో అర్థంకాదు నేను సమితులలో చూస్తున్నాను మా సమితి శ్రీకాకుళం దగ్గరలోనే ఉంది వారు శ్రీకాకుళంలో కాపురం ఉంటారు కాని సమితికి రెడీగావచ్చి నెల జీతాలు తీసుకపోతారు కాబట్టి వీరిని తీసివేసి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఎడ్జస్ట్ చేసుకుంటే సరిపోతుంది దానివల్ల సమితులకు ఆదాయం మిగులుతుంది, పొదుపుచేయడానికి అవకాశం ఉంటుంది

ఎరువులు కోఆపరేటివ్ సొసైటీస్‌కు యిస్తున్నారు కొన్ని credit లేని సొసైటీస్ ఉన్నవి వారు ఎక్కడో పద్దులుపెట్టి డబ్బు తీసుకొని దానితో ఎరువులుతెచ్చి బస్తాకు పైన పదివన్నెండు రూపాయలువేసి అమ్ముతున్నారు ఇది చాల అక్రమం ఇది డిపార్టుమెంటల్‌గా జరిగితే బాగుంటుంది అక్కడకూడ కొన్ని సెంటర్సు తెరచి డిపార్టుమెంటల్‌గా సప్లయిచేస్తే సక్రమంగా జరుగుతుందని మా విశ్వాసం

పంచాయితీలలో డబ్బు కలెక్టు చేయడం కష్టముగా ఉన్నది చిన్నచిన్న పంచాయితీలు సుమారు 500 వెయ్యి జనాభాగలవి సెపరేట్ పంచాయితీలుగా ఉండేటట్లు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని ఆశిస్తున్నాను నాకు యీ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ ఎమ్ ఎ రామచంద్రారెడ్డి (మెదక్) - గౌ॥ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను గౌ॥ వేమయ్యగారు మాట్లాడుతూ మంత్రులు జీతాలలో 10 % తగ్గించారు అది సరిపోదు, 50 % తగ్గించి ఉంటే బాగుంటుందని సెలవిచ్చారు కాని 'charity should begin at home' అన్నట్లు మనం సభ్యులముకూడా 50 % తగ్గించుకుంటే బాగుంటుందేమోనని నా సూచన గౌ॥ మిత్రులు ఎప్పుడూ స్టీల్ ప్లాంటుగురించి మాట్లాడుతూ ఉంటారు మన ఆంధ్రదేశము ముఖ్యంగా వ్యవసాయక దేశం కనుక రసాయినిక ఎరువుల ఫ్యాక్టరీ విషయం ఎవరూ మాట్లాడటం లేదు ఇప్పుడు ఒకటే ఫ్యాక్టరీ కోరమాండల్ ఫర్టిలైజర్సు అనేది

ఉన్నది ఆంధ్రప్రదేశ్‌కు యింకా రెండు ఫ్యాక్టరీలు వేసుకున్నా తక్కువే అని చెప్పాలి మనకు యీ కోరమాండల్ ఫర్టిలైజర్స్ వంటివి తెలంగాణాలో ఒకటి, రాయలసీమలో ఒకటి రావాలని తెలుపుకుంటున్నాను

మా అందోళు తాలూకాలో ఒక దేవాలయం ఉన్నది అది మంజీరానది ఒడ్డుపైన ఉన్నది అక్కడ మహా శివరాత్రికి జాతర జరుగుతుంది ఒక లక్ష 50 వేలమంది వస్తారు కాని 7, 8 సంవత్సరాలనుండి ప్రయత్నం చేసినా ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ తీసుకొనుట లేదు. అక్కడ మూడుమైళ్ళ దూరం నుంచి రోడ్డుపోతుంది అక్కడినుంచి వచ్చే యాత్రికులకు ఒక రోడ్డు వేయమన్నాము వారు త్రాగటానికి నీటి సౌకర్యము కూడ లేదు ప్రజలకు ఎలాంటి సౌకర్యములు కల్గించుట లేదు అక్కడ ఒక Board స్థాపితము చేసి, ఆ దేవాలయమును అభివృద్ధి పరుచాలని కోరుతున్నాము

నాకు ఎక్కువగా స్పోర్ట్సుతో సంబంధం ఉంది కనుక దానికి సంబంధించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను హైదరాబాదులో లాల్ బహాద్దూర్ స్టేడియం అని ఒక స్టేడియం కట్టుకున్నాము, దానికి ఎంత అయినదో నాకు తెలియదుగాని 50 లక్షలని వింటున్నాము మూడు రోజుల ముచ్చటకు 50 లక్షలు ఖర్చు పెట్టుకున్నాము క్రికెట్టు test match మనకు దొరకదు సెకండు రేటు మ్యాచ్ దొరికినా ఆ మూడు రోజులు కొరకే ఉపయోగిస్తున్నారు 1950వ సంవత్సరములో హైదరాబాదు ప్రభుత్వం ఉండగా జెనియార్ జంగ్ P W D Minister గా ఉండినప్పుడు ఒక Stadium Committee నిర్మాణము చేశారు దానితో నేను ఒక non-official member గా ఉన్నాను Composite stadium ఉండాలని సూచించాను అంటే దానిలో అన్ని గేమ్సు ఆడబడుతవి సైకిలింగ్ ట్రాక్, అథెలిటిక్ ట్రాక్ అని అన్ని ఉంటాయి కాని అది దురదృష్టవశాత్తు official group consider చేయకుండా, ఆ విధంగా ఉంటే అన్ని వర్గాలకు చెందుతుంది అనే భయంతో ఒక క్రికెట్టుకు మాత్రమే ఉండాలన్నారు కాని యిప్పుడు ఉన్న లాల్ బహాద్దూర్ స్టేడియం క్రికెట్టుకు కూడా సరిపోదు అన్నారు అటువంటి దానికి 50 లక్షలు ఖర్చు పెట్టారు కాంపోజిట్ స్టేడియం కట్టుకుంటే బాగుండేది ఇపుడు ఖర్చు పెట్టిన దానిపైన ఎట్లా లాభపడాలి అనే దాన్ని గురించి ఒక సూచన చేస్తున్నాను నిజాం కాలేజీ ఎదురుగా వేకెంట లాండు మీద షాప్సు కట్టి, వసతి గృహాల కొరకో లేక రెంటల్సుకో బిల్డింగ్సు కట్టితే లాభం వస్తుంది కాని ప్రభుత్వం దగ్గర డబ్బు లేదనవచ్చును లేనిచో ఎల్ ఐ సి వద్ద అప్పు తీసుకొని కట్టాలని కోరుతున్నాను

Formation of Sports Council విషయంలో కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను Sports Council లో officials ఎక్కువగా ఉన్నారు. non-officials చాలా తక్కువగా ఉన్నారు ఇపుడు ఇద్దరే non-officials ఉన్నారు అయితే అక్కడ మంత్రిగారిని పెద్దగా పెడితే non-officials 'yes men నే' గాని వ్యతిరేకముగా మాట్లాడ లేరు అట్లాంటి పరిస్థితుల్లోను

కొన్ని దౌర్జన్యాలు జరుగుతునాయి స్విమ్మింగ్ అసోసియేషన్‌కు నేను ప్రసిడెంటును మా సెక్రటేరీని, చైర్మెన్ మినిష్టరుకునూ పడక, ఒకనాటి రాత్రి దాడిచేసి మా వద్ద ఉన్న రూ 5 6 వేల కప్పు మెడల్సు దొంగిలించి తీసుకు పోయారు ఇట్లాంటి దౌర్జన్యాలకా యీ sports council నిర్మాణము చేసినది? ప్రతి సంవత్సరం కొన్ని లక్షల రూపాయలు sports మీద ఖర్చు పెడుతున్నాం కాని అది వినియోగం లేకుండా పోతోందని ఇట్లాంటి దౌర్జన్యాలకు తోడ్పడు తోందని మనవి చేస్తున్నాను దానిలో non-official ను ఎక్కువగా పెట్టి Official ను తక్కువచేసి Sports Council పెట్టితే బాగుంటుందని మనవి చేస్తున్నాను Education విషయములో ఎట్లామనం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటామో అట్లా Sports విషయంలోకూడ ఎక్కువశ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత యీ House పైన ఉన్నదని అనుకొంటున్నాను నాకు యీ సమయము యిచ్చినందుకు అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకొంటున్నాను

శ్రీ ముదిలి బాబూపరాంకుశం ( ఉనుకూరు ) — అధ్యక్షా, గౌ ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ నాలాంటి కొత్తవారికి నిరాశ నిస్పృహ కలిగించిందని తమద్వారా తెలియజేస్తున్నాను ఈ కొత్త బడ్జెటులో శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన చిరకాల వాంఛితమైన వంశధార ప్రాజెక్టు రిజర్వాయర్ గురించిన ప్రసక్తి లేదు ఐదేండ్ల క్రిందటప్పటి మంత్రి అయిన సంజీవయ్య గారు పససనందివాడ దగ్గర నాగావళినదిపై శంఖుస్థాపన చేశారు ఒక మంత్రివర్యులు శంఖుస్థాపన చేసినటువంటి ఆ నందివాడ ప్రాజెక్టు నిర్మాణం ఇంతవరకు ప్రారంభం కాకపోవటానికి కారణం ఏమిటో తెలియటం లేదు ఈ బడ్జెట్‌లోకూడ దాని ప్రసక్తి లేకపోవటం చాలా విచారకరంగా ఉంది కొత్త ప్రాజెక్టుల నిర్మాణం గురించి ప్రసక్తి లేకపోతే పోయింది ఆ జిల్లాలో ఉన్న చిన్న నీటి వనరుల గురించి ప్రత్యేకమైన శ్రద్ధ యీ బడ్జెట్‌లో చూపబడిందా అని చూస్తే, అది కూడ నాకు ఏమీ కనబడలేదు ఈ జిల్లాలో నాయిన్నఛానల్, నేరాపల్లి ఛానల్, మంగళాపురం ఛానల్, శిరునాయుడు ఛానల్, వెంకంఛానల్ అని—అనేక రివర్ ఛానల్స్ ఉన్నవి అందులో ఒక్క నాయన్నఛానల్‌కు మాత్రం ప్రభుత్వం కొద్ది వేల రులు ఖర్చుపెట్టి మరమతు చేస్తునదితప్ప — మిగతా రివర్ ఛానల్స ఏవీ ఆ జిల్లాలో పనిచేయక పోవటంవల్ల అక్కడ మొదటిపంట, రెండవపంట కూడ మరీ దెబ్బతింటున్నది ఆ పని రైతులు సకాలములో చేయలేక పోవటంవల్ల, ప్రభుత్వము చేయలేక పోవడంవల్ల వేలకొలది ఎకరాలలో ఉత్పత్తి కావలసిన ఆహారధాన్యాలు దెబ్బతింటున్నవి ఈ బడ్జెట్‌లో అట్లాంటి చిన్న నీటివనరులు బాగుచేయడానికి 50 వేలు రులు కేటాయిస్తే ఆ జిల్లాలో ఉన్న ఆహారపరిస్థితి మెరుగుపడటమే కాకుండా, రైతులు ఆర్థికంగా బాగుపడగానికి అవకాశం ఉంటుంది ఈ బడ్జెట్‌లో పేర్కొన్న నీటివనరులను కూడా సక్రమంగా మరమ్మతు చేయటంలో ప్రభుత్వం శ్రద్ధ వహించటంలేదని అధ్యక్షులద్వారా ముఖ్యమంత్రి గారికి మనవిచేస్తున్నాను నాగావళి నదిపైన సంకిలివద్ద రహదారులకు అత్యంత ముఖ్యమైన ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగింది. ఆ బ్రిడ్జికి గౌ సంజీవరెడ్డిగారు శంఖు

స్థాపన, ప్రారంభోత్సవం చేశారు కాని, ఆ బ్రిడ్జి పటిలో కొట్టుకుపోయి పది సంవత్సరాలు అయినది దానిని తిరిగి ఎందుకు నిర్మించలేదో దానికి ఎవరు బాధ్యులో తెలియదు రహదార్లకు అత్యంత ముఖ్యమైన యీ బ్రిడ్జిపోతే పది ఏండ్లు అయినా కూడ తిరిగి దాని నిర్మాణం ప్రభుత్వం ప్రారంభించకపోవటం- ఇప్పటికీ, యీ బడ్జెట్‌లో ఆ బ్రిడ్జి గురించి ఎట్టి సూచన, ప్రసక్తి లేకపోవటం చాలా విచారకరము, ఇది అక్కడి నియోజకవర్గ ప్రజలకు చాలా నిరుత్సాహం కలిగిస్తున్నదని నేను తమద్వారా మంత్రులకు మనవి చేస్తున్నాను ఈ బడ్జెట్‌లో హరిజన గిరిజనుల సంక్షేమం కోసం కొంత ధనం కేటాయించినట్లు కనుపిస్తున్నది కాని, పాలకొండ పార్వతీపురం తాలూకాలలో హరిజనులు ఇండ్లస్థలాల కోసం పదిఏండ్ల నుండి దరఖాస్తులు పెట్టుకొంటున్నా ఇంతవరకు ఆ దరఖాస్తులు శాంక్షన్ కావటం లేదు లఘునాపురం, దళాయిపేట, సీతారామపురం మొదలైన అనేక గ్రామాలలో దరఖాస్తులు పెట్టటం జరిగి దిశప్ప, అవి శాంక్షన్ కావటంలేదు హరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం ఒక్కొక్కరికి 50 రులు మాత్రమే కేటాయిస్తే అది ఎటూ సరిపోదని చెబుతున్నాను ప్రభుత్వానికి హరిజనులకు సహాయం చేయాలని ఉంటే, కనీసం 200 రులు అయినా వారికి ఇండ్లు కట్టుకోటానికి శాంక్షన్ చేయవలెనని నేను తమద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను పేదలు తమకు బంజర్లకు పట్టాలు ఇవ్వమని పదిఏండ్లనుండి దరఖాస్తులు పెట్టుకొన్నా, అందుకు అర్హులైనవారు ఉన్నప్పటికీ, బంజర్లు ఉన్నప్పటికీ, వారు ఎంతో కాలం నుండి వాటిని సాగుచేసుకొంటున్నప్పటికీ నేటికి వారికి పట్టాలు ఇవ్వ పోవటం చాలా విచారకరమైన విషయం కొన్ని జిల్లాలలో ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని వేసి దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేశామని చెప్పింది కాని చివర ఉన్న, వెనుకబడిన ఉన్న శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకమైన సిబ్బందిని ఎందువల్ల వేయలేదో నేను ఊహించలేకుండా ఉన్నాను ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే శ్రీకాకుళం జిల్లాలాంటి వెనుకబడిన జిల్లాలలో ప్రత్యేక సిబ్బందిని వేసి కనీసం ఆరు నెలలలో పేదలకు పట్టాలిచ్చే కార్యక్రమాన్ని అక్కడ పూర్తి చేయించాలని కోరుతున్నాను చాలా రాష్ట్రాలు భూమిశిస్తు రద్దు చేస్తున్నవి కాంగ్రెస్ అధ్యక్షులైన కామరాజ్‌గారు కూడ యీ భూమిశిస్తు రద్దు చేయాలనే అభిప్రాయాన్ని ఎన్నికల ముందు వెల్లడించారు భూమిశిస్తును రద్దుచేయాలని నేను మనవిచేస్తున్నాను కాంగ్రెస్ పక్షంవారికి, అన్నిపక్షాల వారికి, అందరికి తెలిసిన సత్యం ఒకటి ఉన్నది మద్యపాననిషేధం పూర్తిగా విఫలమైనదనేదానితో యీ సభలోని ప్రతి ఒక్క సభ్యులు ఏకీభవిస్తారని నేను భావిస్తున్నాను. విఫలమైన యీ మద్యపాన నిషేధాన్ని వెంటనే రద్దుచేసి రాష్ట్రఆదాయాన్ని పెంచుకోవాలని తమద్వారా ముఖ్యమంత్రి గారికి నేను మనవిచేస్తున్నాను సమితులలో జీపులకొరకు, వాటి పెట్రోలు, మరమ్మతులకొరకు వేలకొలది రూపాయలు ఖర్చుపెడుతున్న దానిని కూడా చెక్ చేసినందువల్ల ఎంతో ఆదాయం మిగులుతుంది నూటికి పదిపాళ్లు ఖర్చు తగ్గించే విషయంలో, తాత్కాలిక సిబ్బందిని తొలగించే బదులు, ప్రభుత్వం అన్ని రంగాల్లో చేస్తున్న ఖర్చులలో నూటికి పదిపాళ్లు తగ్గించి, దుబారాగా చేస్తున్న ఖర్చులు తగ్గించాలని కోరుతున్నాను ఉద్యోగులను తగ్గించటం అన్న అభిప్రాయాన్ని

ప్రభుత్వం విరమించుకొని, ఉద్యోగులను అలాగే ఉంచుతూ, ఖర్చులు, జరుగుతున్న దుబారా తగ్గించేదానికి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని తమద్వారా నేను కోరుతూ విరమిస్తున్నాను ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు నా నమస్కారములు

శ్రీ జి సైదయ్య (గజ్వేల్) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను నేను ఐదు సంవత్సరాలనుండికూడ మాకు ఎలక్ట్రిసిటీ కావాలని కోరుతూ ఉన్నాను గజ్వేల్లి తాలూకాలోని గ్రామాలలో ఇంజన్‌లకు ఎలక్ట్రిసిటీ ఇవ్వటానికి అక్కడ ఐదు బావులు మాత్రమే ఉన్నవి కొన్ని గ్రామాలలో ఇదివరకే పోల్సుపాతి కూడ యింతవరకు ఎలక్ట్రిసిటీ ఇవ్వలేదు అక్కడ పని పూర్తి చేయటంలేదు ఇదివరకు ఎలక్షన్‌లముందు నేను గ్రామానికి పోలేదు ఈ పర్యాయము ప్రతి పల్లె తిరిగి వాళ్ళ కష్టాలు అన్నీ చూసి వచ్చాను చెరువులు, కుంటలు మంచిగా లేక చాల ఆయాసపడుతున్నారు మెదక్ జిల్లా, గజ్వేలు తాలూకా పూర్తిగా వెనుకబడినదని అందరికి తెలిసినటువంటి విషయమే హరిజనులు గిరిజనులు అని కాకుండా ఆ బీదల కష్టాలు తీసివేయాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు తెచ్చిన demand ను నేను బలపరుస్తున్నాను 5 సంవత్సరాలుగా గజ్వేలు తాలూకాలో రాచకట్ట గురించి estimate చేశారు ఇంకా అవుతుంది, అవుతుంది అనుకుంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారు మొన్నటి వర్షంలో కొద్దో గొప్పో బావులక్రింద పండిన వరిచేలమీద రాళ్ళుపడి చాల నష్టం అయింది ఇంతో అంతో పండుతూ ఉంటేనే వారు చాల బీదగా ఉన్నారు ఇప్పుడు ఇలాంటి దరిద్రంతో ఎట్లా బ్రతుకుతారో తెలియదు గజ్వేలు తాలూకాలో ఉన్నటువంటి నల్లవాగు, దాచారం పిడిచేడు సింగవటం, ఇక్కడ మాకు ఆనకట్ట ఇస్తున్నాము అని మూడు, నాలుగు సంవత్సరాలుగా సర్వేచేసి estimate చేసినా పని పూర్తి చేయలేదు బావులు, చెరువులు, కుంటలకు కరెంటు ఇచ్చినట్లైతే మన దరిద్రం పోతుందని చెప్పి వచ్చినాను కనుక పై level లో ఉన్న పెద్దలు కుంటలు, చెరువులు బాగుచేయించి బావులకు కరెంటు ఇవ్వవలెనని కోరుతున్నాను అది బీదల తాలూకా ఆ తాలూకా నేను ఉన్నమాదిరిగానే ఉన్నది ఇటువంటి పనులు చేసినట్లయితే వాళ్ళు కష్టం చేసుకొని బ్రతకగలుగుతారు మనకు పేరు వస్తుంది హరిజనులకు కొన్ని గ్రామాలలో ఆశలుపెట్టి తిరిగి గుంజుకున్నట్లుగా ఉన్నది మాకు ఇళ్ళులేవు, మాకు ఇళ్ళు కాలేదు అని చెపుతున్నారు గుడిసెలు కూలిపోకుండా పైకప్పు వేసుకొనే వసతి లేకుండా ఉన్నది కొంత కాలం ఇచ్చారు నేను ఉన్నవూరికి, తాలూకాకు ఈ ఎలక్షన్‌లలో వెడితే మాకు డబ్బులు లేవయ్యా, కొంతకాలం ఇచ్చినారు అని చెప్పినారు ఇండ్ల స్థలాలకుకూడ హరిజనులు అప్లికేషన్‌లు పెట్టారు చాల కాలంనుంచి ఇలాగే జరుగుతున్నది B D O ను అడగమంటారు, తాసిల్దారును అడగమంటారు, పట్టాదారును అడగమంటారు కొన్ని గ్రామాలలో చూస్తున్నాము సంగారెడ్డి మీటింగుకు పోయినప్పుడు వాళ్ళను నేను అడిగితే B D O లనుంచి report వచ్చినట్లయితే డబ్బు sanction చేస్తాము అన్నారు ఇంతవరకు వాళ్ళకు ఇళ్ళ

కట్టుకొనేందుకు స్థలంకూడ తొందరగా ఇవ్వడంలేదు పట్టాలు ఇచ్చేవిషయం వాళ్ళకు తొందరగా పట్టాలు ఇప్పించవలెనని కోరుతున్నాను పది ఏండ్లనుంచి చాల గడబిడవల్ల మమ్ములను ఇట్లా తీసుకుంటున్నారు, ఇట్లా తీసుకుంటున్నారు అని వాళ్ళు చెపుతున్నారు, వాళ్ళకు తొందరగా పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేయవలెనని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను ఇంకా ఏమి చెప్పాలో నాకు తోచకుండా ఉన్నది అధ్యక్షులవారికి నమస్కారములు చేస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —పట్టాలు ఇస్తాము ఈ సంవత్సరం లోపుగా పూర్తి కావలెనని నిర్ణయం తీసుకొన్నాము సైదయ్యగారు చాల కష్టపడే మనిషి గజ్వేలు తాలూకాలో అందరి విశ్వాసం పొందినవారు Electricity విషయం, హరిజనుల భూముల విషయం తప్పకుండా చేస్తాము అని మనవి చేస్తున్నాను

శ్రీ బి రామారావు (విజయనగరం) — మాననీయ అధ్యక్షా ఇంతవరకు నాకు మాట్లాడే అవకాశం దొరకలేదు, ఇప్పుడే ఇచ్చారు మొట్ట మొదటగా నేను చెప్పేది ఆహారం గురించి ఇలాంటి పరిస్థితి సంభవించినప్పుడు స్వర్గీయ కిద్వాయిగారు ఏ పద్ధతి అనుసరించారో అది అనుసరించినట్లయితే రవాణాకు పంపిణీకి సంబంధించినంతవరకు కొంతవరకు సర్దుబాటు కావచ్చుననే అభిప్రాయం ఉన్నది పంట పూర్తిగా లేకపోలేదు ఉన్నది అయితే పంపిణీ విషయంలో చిక్కులు ఏర్పడుతున్నాయి రేషన్ ఉన్నటువంటి area విశాఖ పట్టణం రేషన్ లేనటువంటిది విజయనగరం, ఈ రెండింటి మధ్య bus service జరుగుతున్నప్పుడు check posts ఎంత సక్రమంగా పనిచేస్తున్నాయో ఒక చిన్న దృష్టాంతం చెపుతున్నాను లారీలలో బియ్యం వెడుతున్నప్పుడు check posts దగ్గర ఎవ్వరు అడ్డుపడరు హిందూ సాంప్రదాయం ప్రకారం తలంబ్రాలు ఎంత ముఖ్యమైనవో తమకు తెలుసు పెండ్లికి వెడుతూ తలంబ్రాలు బియ్యం మూటకట్టి ఒస్సుపైన వేసుకొని వెడుతూ ఉండగా, check post దగ్గర లారీలకు checking లేదుగాని ఈ బియ్యంమాత్రం దించారు Check posts ఏ విధంగా పనిచేస్తున్నాయో చెప్పడానికి ఒక చిన్న దృష్టాంతం మనవిచేశాను. పంటలకు సంబంధించినంతవరకు రైతులగురించి మిత్రులు చాలమంది చెప్పారు దానిని గురించి ఎక్కువ చెప్పనుకాని ఒక సూచనమాత్రం చేస్తాను ఎరువులు ఒకి రకంగా supply అవుతున్నాయి ధాన్యంగాని, చోడి, గంటి, జొన్న ఇలాంటివి మా ప్రాంతంలో తినే వస్తువులు పండించే రైతుకు ప్రభుత్వ పరంగాగాని, agencies పరంగాగాని అక్కడ పండిన పంటకు ఒక నిర్ణీతమైన ధర ఉన్నది. ఎరువులకుకూడ ప్రభుత్వం నిర్ణయించిన ధర ఉన్నది దానికి దీనికి సమన్వయ పరచి పుట్టెడో, గరిసెడో (మా ప్రాంతంలో ఉండే పద్ధతి ప్రకారం) యిన్ని వస్తువులకు, ఇంత ఎరువు ఇచ్చే పద్ధతి పెట్టినట్లయితే ప్రభుత్వం ఏ రైతునుగాని అట్టే నిర్బంధ పెట్టకుండా పంట పండించేదానికి ఎరువులు ఇచ్చినట్లయితే ప్రోత్సాహకరంగా ఉంటుందని సూచన చేస్తున్నాను దీనిని ప్రభుత్వం ఆలోచించ వలసిందిగా ప్రార్థిస్తున్నాను.

ఇంక మా నియోజకవర్గం అంటే విజయనగరం నియోజకవర్గమునకు సంబంధించి నంతవరకు అక్కడ రాస్తాలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది చెరువులు, నీటివాగులు ఎన్నో వున్నాయి మధ్యలో గనుక నలుగురైదుగురు మనుషులు నడిచేవిధంగా రోడ్డు ఏర్పాటు చేసినట్లయితే యిటు రాస్తాగాను, అటు చెరువులకు ఆయికట్టుగాను వుండి రాకపోకల సౌకర్యం ఏర్పడడం, నీరు సక్రమంగా అందడం జరుగుతుందని మనవి జేస్తున్నాను ఆహార ధాన్యాలకు సంబంధించి నిర్బంధం లేకుండుటకుగాను జోన్‌గా మూడు జిల్లాలు కలిపిపెట్టారు అయితే యీస్టు గోదావరి జిల్లా కలెక్టరుగారు వారి ప్రజల క్షేమం కొరకు అక్కడ నుండి రాకుండా అడ్డేస్తున్నారు అక్కడ నుండి వర్తకులు ఏమీ తెచ్చుకొనడానికి వీలు లేకపోతున్నది ఇక్కడ కలెక్టరుగారికి రిపోర్టు చేస్తే ఏమి చేయమంటారు, నా చేతిలో ఏమీ లేదంటారు ప్రభుత్వం యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకుని పరిస్థితులను ఒక క్రమపద్ధతిలో వుండేట్లు చూడవలసినదిగా కోరుతున్నాను ధర్మవరం అనే గ్రామం నాది. జామి అనే గ్రామమునకు సమీపములోనున్నది అక్కడి వర్తకులు స్పష్టంగా చూపించారు, చెప్పారు, మేముకూడా చూశాము

ఇంక మిగతా విషయాలు చాలా వున్నాయి విద్యా విధానం గూర్చి కూడా చాలా చెప్పవలసివున్నది హరిజనులు, వెనుకబడిన జాతులు, నిమ్నజాతులు అనే పేర్లు పెట్టి వారిని యింతకాలమూ సెపరేట్‌గా చేస్తూ వచ్చాముగాని, వారిని మనలో కలిసేవిధంగా ఎటువంటి ప్రయత్నాలూ చేయడంలేదు గ్రామానికి బౌండరీగా వుండే ప్రదేశములో వారికి ఖాళీగా వుంటే స్థలాలను ఏర్పాటు చేస్తున్నారు తప్ప మునిసిపాలిటీలు, పంచాయతీల క్రింద ఊరిమధ్యలో అందరివలె ఖాళీగా వుండే ప్రదేశాలు మాత్రం వారికి ఏమీ యివ్వడంలేదు ఇటువంటి పరిస్థితి ఎంత త్వరగా పోగొడితే అంతమంచిదని నేను మనవి జేస్తున్నాను ధైర్యంచేసి ఎక్కడా యిటువంటి పనిచేయడం లేదు ప్రభుత్వం కూడా వారికి ఎటువంటి సహకారమునూ యివ్వడము లేదు వారిని అనేక మతాలలో కలిసిపోతున్నారని అనడం వలన ప్రయోజనంలేదు బావులలో నీరు తెచ్చుకునే పరిస్థితిని కూడా వారికి మనం యింతవరకూ కలుగజేయలేకపోయినాము ఇంక దేవాలయ ప్రవేశం సంగతి సరేసరి అది చట్టంగా వుంటుంది తప్ప, ఆచరణలోకి మాత్రం రావడం లేదు క్రియాపూర్వకంగా యివన్నీ అమలు జరిగేట్లు చూడవలసిన అవసరమున్నది

ఇంక సేల్సు టాక్సుకు, ఇన్‌కం టాక్సుకు మొదటి నుండి అవినాభావ సంబంధం వుంచుతున్నారు కొనేటప్పుడు, అమ్మేటప్పుడు కూడా రెండు విధాలుగానూ పన్ను వేయవద్దని నేను ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను ఏదో ఒకచోటనే వేయండి దీనిగూర్చి తప్పక ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

ఇంక ప్రణాళికలు వున్నాయి ఇందులో లోపాలున్నాయని ప్రతిపక్షంవారు అంటారు. అవునని ప్రభుత్వ పక్షంలో వారు అంగీకరిస్తూ వుంటారు సామాన్య మానవుడి స్వప్నాలను యివి ఎంతవరకు ఆచరణలోకి తీసుకువస్తున్నాయో గట్టిగా యోచించి, లోపాలు ఎక్కడ వున్నాయో కనుక్కొని వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి గోవిందదాస్ (ఆలూరు) — అధ్యక్షా! రాయలసీమ ప్రాంతంలో కర్నూలుజిల్లా కూడా చేరివుందనే విషయంతామందరికీ తెలిసినదే రాయలసీమలోని పడమటి ప్రాంతంలో ఆలూరు తాలూకా వుంది అక్కడ నీటి కొరత విపరీతంగా వుంటుంది ప్రతి మాఘ, పుష్య మాసముల నుండి వర్షాకాలం వచ్చేంతవరకూ లారీలతో నీళ్ళు తెప్పిస్తున్నారు అయితే, ఒక లారీ ఒక గ్రామం యొక్క నీటి అవసరం తీర్చగలదా? అని నేను అడుగుతున్నాను ఆ విధంగా 23 గ్రామాలు నీటకొరతతో ఘోరంగా బాధపడుతున్నాయి పశువులకు అసలు నీళ్లు లేవు, మనుషులకు ఏమాత్రం చాలవు ఒక లారీ నీళ్ళు ఒక గ్రామానికి ఎంతవరకూ సరిపోతాయో అది కార్లకే తెలియాలి ఈ ప్రాంతం నీటికొరతతో ఏవిధంగా బాధపడుతున్నదో ముఖ్యమంత్రిగారికీ మా జిల్లా నుండి వచ్చిన మంత్రిగారికీ తెలిసినదే అక్కడ ఎంత తవ్వినా ఉప్పునీళ్ళు తప్ప మంచినీళ్ళు పడవు ప్రభుత్వం యీ ప్రాంతం గూర్చి ఏమీ పట్టించుకున్నట్లు లేదు కొండపై ఒక రిజర్వాయరు కట్టి నీటి పారుదల చేయిస్తాం ఆ స్కీము యీ ప్రణాళికలో చేర్చాము అంటూ వుంటారు ఎప్పుడూ ప్రణాళికలోకి అది రావడానికి అయిదు సంవత్సరాలు పట్టింది. యింక ఆచరణలోకి రావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఆ భగవంతుడికే తెలియాలి గాలి భగవంతుని దయవలన వీస్తున్నది ఇంక నీళ్లు యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని అడుగుతున్నాను నీళ్లు లేనిదే మానవుడు ఏ విధంగా జీవిస్తాడు అనే విషయం కూడా మన ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా లేదు పంటలు లేకపోయినా నీళ్లయినా వుంటే ఎలాగో బ్రతుకుతారు హైలెవెల్ కెనాల్ వుంది అనంతపురం జిల్లాలో పేడేకల్లుకు సమీపంలోకి తీసుకువస్తే ప్రజలకు సౌకర్యంగా వుంటుందని నేను భావిస్తున్నాను ఇదిగో అది వచ్చేస్తుంది అంటున్నారు తప్ప యింతవరకూ కనబడడం లేదు సంవత్సరం క్రిందట ముఖ్యమంత్రిగారు మా తాలూకాకు వచ్చినప్పుడు మళ్లీ ఎలక్షన్సు వచ్చేటప్పటికి మీరు కొళాయిల్లో నీళ్లుత్రాగి ఓట్లు వేయవలసివస్తుంది అన్నారు ఇప్పటికీ లారీ నీళ్లుకూడా సరిపోక అక్కడ ప్రజలు అవస్థపడుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినప్పటికి మా బాధలు పట్టించుకోకపోతే యింకేమి చేయాలో తెలియడం లేదు ఈ సంవత్సరం మా ప్రాంతంలో పంటలేమీ పండలేదు కొర్ర, జొన్న, శనగ, పత్తి ఏమీలేదు. మేము మా పరిస్థితి గూర్చి ఎవరికి చెప్పుకోవాలి? రెండు మూడు నెలలనుండి మా జిల్లాకు కలెక్టరుకూడా లేడు ప్రతి నిత్యం 200 సంచులు జొన్నలు దొరికితే చాలు అక్కడ ఈ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకోవలసినదిగా ప్రత్యేకంగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

గోధుమ, బియ్యం అక్కరలేదు పేదలకు కావలసిన జొన్నలు అయినా సప్లయిచేస్తే ఎంతో పుణ్యం వుంటుందని మరీమరీ విన్నవిస్తున్నాను ఈ ధాన్యం నెలకు కనీసం 6 వేల సంచులు అయినా కావాలి గుంతకల్ గోడౌనులో ఇప్పటికి ఎన్నో టన్నులు పుచ్చుపట్టి, పందికొక్కులుతిని, నష్టమైపోతున్నదని వింటున్నాము వాటిని సప్లయి చేయడానికి ఎవరు అడ్డం పడుతున్నారో దేవుడికే తెలియాలి మనుషులకు కూడు లేకుండా చేసి, ఆ ధాన్యాన్ని పశువులు తినడానికికూడ పనికి

లేకుండాచేసే పరిస్థితులు వున్నాయి ఇది చాలా అన్యాయం ప్రభుత్వం తగిన సహాయం చేయకపోతే ప్రజలు ఊళ్లు వదలిపెట్టి వెళ్లిపోయే పరిస్థితి వస్తుంది రెండు మూడు ఎకరాలు వున్నవారు, పిల్లా పాపలను ఒకటి రెండు పశువులుంటే వాటినీ వదలి వెళ్లడం చేతకాక వుండిపోతున్నారు ప్రభుత్వం యీ పరిస్థితి గమనించి తగిన సౌకర్యాలు చేయాలని విన్నవించుకుంటున్నాను భూముల విషయంలో— ఫారెస్టునుంచి విడదీసి యిప్పటికి 10 సంవత్సరాలయింది, ఇంత వరకు పట్టాలకు యివ్వలేదు ఇదేమి ధర్మమో ఆ పరమాత్మునికే తెలియాలి 1500 ఎకరాల భూమి హరిజనులు అనుభవిస్తున్నారు గుత్త కట్టుతున్నారు, కాని ఇంతవరకు వారికి పట్టాలమీద యివ్వలేదు ఏ మనిషికైనా ఇది నా సొంత సొత్తు అనేభావం కలిగినప్పుడే కష్టపడి ఎక్కువ పండించడానికి అవకాశం వుంటుంది లేకపోతే ప్రభుత్వం ఇది మాకేకావాలి అని తీసుకుంటే, వారిగతి ఏమి కావాలి? 30 సంవత్సరాలనుంచి అనుభవిస్తున్న భూములు అవి ఇదివరకు సంజీవయ్యగారి మంత్రివర్గం వున్నప్పుడు పట్టాలు యివ్వాలన్నారు, కాని సంజీవ రెడ్డిగారి మంత్రివర్గం వచ్చిన వెంటనే పట్టాలు ఇవ్వడం తాత్కాలికంగా నిలపండి, అవి మిలిటరీవారికి కావలసి వుంటుంది అనడంవల్ల అవి యింతవరకు పట్టాలు కాలేదు అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని ఏ విధంగా నిందిస్తున్నదీ ప్రభుత్వానికి తెలియని విషయం కాదు కాబట్టి వెంటనే పట్టలు యిప్పించాలి మా జిల్లాలో 130 హాస్టల్సు వుంటే 30 హాస్టల్స్‌కు రికగ్నిషను తీసేశారు సరైన మేనేజిమెంటు లేకపోతే ఆ సెక్రటరీనో, ఆ కమిటీనో తీసేసి, వేరేవారికి యివ్వాలి కాని రికగ్నిషనే తీసేస్తే మళ్లా రావడం కష్టం కదా సరిగా నడవని హాస్టల్స్ ప్రెశిడెంట్లను, కమిటీని తొలగించి వేరేవారికియిచ్చి ఉద్ధరించాలనికోరుతూ సెలవుతీసుకుంటున్నాను

شری سلطان صلاح الدین اویسی (چارمینار) مسٹر اسپیکر سر - آج ایوان میں جو بحث پیش ہوا ہے - اوس سلسلہ میں میں شہر حیدرآباد کے تعلق سے کہونگا - اس بحث میں شہر حیدرآباد جو آندھرا پردیش کا پایہ تخت ہے اسکے تعلق سے کسی قسم کا ذکر کیا گیا ہے نہ اس کی ترقی کے بارےمیں اور نہ اس کی مشکلات کو حل کرنے میں کسی قسم کی رہنمائی ہوتی ہے - شہر حیدرآباد جو بیروزگاری کا شہر ہےیہاں پر ۲۵ ہزار رکشا چلتے ہیں جس سے اندازہ ہوتا ہے کہ غریب عوام کا واحد روزگار کا ذریعہ رکشا چلانا رہ گیا ہے - اس لعنت کو دور کرنے میں اتنک کانگریس حکومت ناکام رہی اور اس تعلق سے شہر میں جو بیروزگاری کو دور کرنے کے نام سے اسکیمیں چلائی گئیں اور جو رقمیں رکھی گئیں وہ کانگریس کا الکشن فنڈ بن گئیں - اس سے زیادہ اور کوئی کام نہیں ہوا -

دوسری طرف شہر حیدرآباد کی عام حالت کو دیکھا جائے تو یہ ایسی ابتر ہے کہ جگہ جگہ مہینوں تک سڑکوں کی لائٹ نہیں کھلتی - بار بار توجہ دلانے کے باوجود محکمہ برقی کسی قسم کا انتظام کرنے سے قاصر ہے - اس طرح شہر حیدرآبا

میں پانی کی قلت کا سامنا کرنا پڑ رہا ہے۔ آندھرا پردیش بننے کے بعد یہاں کی آبادی میں اضافہ ہوا لیکن افسوس کی بات ہے کہ ایک ایک بوند کے لئے لوگ ترس رہے ہیں۔ پانی کا ناقص انتظام ہے۔ شہر کے اندر جتنا پانی مل رہا ہے اوس سے یہاں کے لوگ انتہائی پریشانی کے عالم میں مبتلا ہو گئے ہیں۔

تیسرے یہ کہ تمام اسٹیٹس میں اٹھاون سال وظیفہ کی عمر مقرر کی گئی ہے لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ آندھرا پردیش ایک ایسا صوبہ ہے جہاں پچپن سال کی عمر رکھی گئی ہے۔ اس سال جو لوگ وظیفہ لینے والے ہیں ایسے دیکھا جائے تو معلوم ہوگا کہ گویا یہ سال مسلمانوں کے وظیفہ کا سال ہے۔ شاید حکومت چاہتی ہے کہ مسلمانوں کے چھٹ جانے کے بعد اس میں اضافہ ہو۔ ایک طرف حکومت یہ کہتی ہے کہ ہم بیروزگاری کو دور کر رہے ہیں۔ اور دوسری طرف پالیسی کا عجیب تضاد ہے کہ وظیفہ کی عمر میں اضافہ نہیں ہوتا ہے۔ اس طرح دوسرے صوبوں کے مقابلہ میں تناسب کے لحاظ سے ہمارے پاس کچھ نہیں کیا گیا یہ بات کھلکر ہمارے سامنے آتی ہے۔

اسکے علاوہ اس فسادات کے تعلق سے جو خبر اٹھ رہی ہے اسکو رفع کرنے کے لئے کسی قسم کی کوشش نہیں کی گئی۔ شہر حیدرآباد میں ہنگامے ہو رہے ہیں۔ گڑبڑ کی فضا پیدا ہو گئی ہے اس کو ختم کرنے کے لئے کوئی اقدام نہیں کیا جاتا۔ بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ شراب خانے اور جوے خانے عام ہو چکے ہیں۔ اس کو رفع کرنے کے لئے حکومت کی طرف سے کسی قسم کا کام نہیں کیا گیا جس کا نتیجہ یہ ہے کہ آج ہنگامے ہو رہے ہیں۔ اڈمنسٹریشن کا یہ حال ہے کہ بازار گھاٹ میں گڑبڑ ہوتی ہے تو پولیس چار پانچسو غنڈوں کو ساتھ لیکر مکانات کی تلاشی لیتی ہے۔ تلاشی لینا ہو تو لے لیکن چار پانچسو غنڈوں کو ساتھ لیکر نہیں۔ ان واقعات کی روک تھام پورے طریقہ سے ہونی چاہئے۔ اور مجھے یہ دیکھکر بڑا افسوس ہوتا ہے کہ ان واقعات کے باوجود ایسے لوگ جن جنکو پارٹی کی بنیاد پر نہیں پکڑا جاتا۔ بیروزگاری سے شہر حیدرآباد کے عوام پریشان ہو چکے ہیں اور آپ نظر اٹھا کر دیکھیں تو یہ معلوم ہوگا کہ بیروزگار سیاستدان جو نچلے حصہ میں رہتے ہیں یہ کانگریس سے تعلق رکھتے ہیں اور ان ہی کی وجہ سے ہنگامے ہوئے۔ بازار گھاٹ میں آخر کون لوگ تھے۔ انکے روزگار اور آمدنی کا ذریعہ کیا ہے۔ انکے بیوی بچوں کا پیٹ کیسے پلتا ہے جبکہ انکو ایک پیسہ کا روزگار نہیں ہے۔ صرف یہی گڑبڑ اور ہنگاموں سے ان کو کچھ ملتا ہے۔ یہ سلسلہ اگر زیادہ دن رہے تو کوئی آدمی اس شہر میں رہنے کیلئے بھی راضی نہ رہے گا۔ اس لئے میں سمجھتا ہوں کہ حکومت کو چاہئے کہ اس کی فوری طور پر روک تھام کرے اور اس کے ساتھ ساتھ جن لوگوں کو نقصان پہنچا ہے انکو معاوضہ دیا جائے۔ یہ تو کوئی بات نہیں کہ جن کو نقصان پہنچا ہے انہیں معاوضہ نہ دیا جائے جبکہ یہاں گڑبڑ ہوئی ہے۔ ٹھیلے والے

جو بورے سچے والے ہیں وہ قرض سود سے لیکر دھندہ کرتے ہیں وہ کسطرح اس کو برداشت کرسکینگے -

ایک اور اہم بات یہ ہے کہ شہر حیدرآباد میں سود کا دھندہ ہو رہا ہے - کمشنر صاحب پولیس اس میں کوئی ایسی لاپروائی برت رہے ہیں - پہلی تاریخ ہوتے ہی ہر محکمہ کے پاس یہ منظر دکھائی دیتا ہے - آخر یہ پنجاب سے آئے ہوئے لوگ کیا حیدرآباد میں صرف اس لئے آئے ہیں کہ حیدرآبادیوں کو تباہ و تاراج کریں اور شریف آدمیوں کو لوٹا پیٹا جائے - ان تمام چیزوں کو میں سمجھتا ہوں کہ ختم ہونا چاہئے -

శ్రీ జి కృష్ణంనాయుడు (గొంప) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ మా నియోజకవర్గంనుంచి చెప్పవలసిన విషయాలను మనవి చేస్తున్నాను నా నియోజకవర్గం చాలా పెద్దది మూడు డివిజన్లకు సంబంధించిన నియోజక వర్గం, నాలుగు తహసిల్దారులు, నాలుగు బ్లాకులకు సంబంధించిన నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతంకూడా, ఆ ప్రాంతాన్ని ఇంతకుముందు పెద్దలెవ్వరూ చూసి ఉండలేదు నీటి వసరులు సరియైన స్థితిలో లేవు అంతా మెరకప్రాంతం అక్కడ చాలా కాలువలున్నాయి వాటిని సరియైన స్థితిలో పెడితే ఆ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవడానికి అభ్యంతరం ఉండదు ప్రజలందరు చాలా వెనుకబడి ఉన్నారు ఈ ప్రాంతం వెనుకబడడానికి కారణం దీనిని చూసినవారేలేరు గత మూడు ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు ఎన్నికలైన వెంటనే మరలచూడలేవని మొన్న ప్రచారంలో నాకు తెలిసిన భోగట్టా ప్రస్తుత మంత్రిగారు శ్రద్ధ తీసుకుని ఈ ప్రాంతాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను కోరుకొండ ఫిర్కాలో కళ్యాణపరం రిజర్వాయరు, చింతలి ఫిర్కాలో రాచకట్ల ఈ మధ్య ప్రారంభించారు చాలా ఫిర్కాలలో చాలా గడ్డలున్నాయి వాటికి తగిన శ్రద్ధ తీసుకని కృషి చేయాలి ఈపునకెలవద్ద పెద్ద గడ్డ ఉన్నది దానికి అడ్డుకట్టితే 1000 ఎకరాలు సాగుకు వస్తాయి అంచనాలు వేస్తున్నారు, గొంప గుదువ ప్రాంతంలో ఒరిగడ్డి స్కీము ఉన్నది దానికి కట్టకడితే సుమారు రెండు వేల ఎకరాలు సాగుకు వస్తుంది చిరువాడవద్ద గడ్డకు కట్టకడితే రెండు మూడు వేల ఎకరాలు సాగుకు వస్తుంది వీటి విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను అక్కడకు రహదారులు ఏమీలేవు ఒక గ్రామంనుంచి మరొక గ్రామం వెళ్లాలంటే బాధాకరంగా ఉంది రావికట్టనుంచి కర్నిపాలెం వెళ్లాలంటే పదిమైళ్లదూరం కాని 30 మైళ్లు సుమారు తిరిగి వెళ్ళవలసి ఉంటుంది జగ్గంపేట శివారు నాయుడుపల్లినుంచి కొత్తకొండ అయిదు మైళ్లు దూరం ఆ గ్రామం వెళ్ళాలంటే, 20, 25 మైళ్లు తిరిగి వెళ్ళవలసి వస్తుంది ఈ విధంగా రావిపత్తినుంచి చింతల వెళ్ళాలంటే 5 మైళ్లుదూరం, 22 మైళ్లు తిరిగి వెళ్లవలసి ఉంటుంది సీతయ్యపేటనుంచి కొత్తకొండమీదుగా తాళ్లపాలెం వెళ్లాలంటే 8 మైళ్ళ దూరం, 30 మైళ్లు తిరిగి వెళ్లవలసి ఉంటుంది అక్కడ

ఆసుపత్రులు లేవు ఉన్న ఆసుపత్రులకు వెళ్ళాలన్నా ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారు ఇవన్నీ సమితులలో జరిగే పనులుకావు. అక్కడ ప్రజలు వరి అంటే ఎరుగని పరిస్థితిలో ఉన్నారు, పండగనాడు అన్నంతినడం తప్ప మిగతా రోజులలో తిండి ఉండదా అని చాలా మంది అడిగారు అక్కడ నీటి వనరులు చేకూర్చి సస్యశ్యామలం చేయాలని కోరుతున్నాను అక్కడ హరిజన ప్రాంతం చాలా ఉన్నది వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించాలి, లచ్చన్నగారు ఇండ్లు కాలిపోయినపుడు ఇచ్చేదానిని గురించి చెప్పారు ఇల్లు కాలిపోతే రూ 30 లు ఇస్తున్నారని చెప్పారు కాలిపోయిన ఇల్లు క్రొత్తగా కట్టుకోవాలంటే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించాలి రూ 200 లైనా క్రొత్తగా ఇల్లు కట్టుకోడానికి సమకూరిస్తే బాగుంటుంది మిగతాది ప్రశ్రమదానం వల్లనో పని పూర్తి చేసుకోగలరు ఎలక్ట్రిసిటీ విషయంలో ఒరుకొండ ఫిర్కాలో ఇనుమిండ, కొత్తూరు, పురందర పాలెం, మర్రి వలస గ్రామాలలో ఇంతకు ముందే సర్వే చేశారు. ఇంత వరకు action తీసుకోలేదు మేడివాడ ఫిర్కాలో అజ్జాపురం, చినకాశర, పెదకాశర, చడ్డిపర్ల గ్రామాలకు సర్వేలు అయినాయి, ఇంతవరకు శ్రద్ధతీసుకోలేదు గొంప ఫిర్కాలో గొంప, గుడివాడ, సింయ్యవరం, తుర లఫాడి, చిట్టెయ్య పాలెములను ఇంతకు ముందే సర్వే చేశారు ఇంతవరకు ఏమీ action తీసుకోలేదు అలాగే తాళ్లపాలెం ఫిర్కాలో పన్నూరపాలెం, అడిగెర్ల, అడ్డం గ్రామాలలో నేను పర్యటించడంలో మూడు సంవత్సరాలుగా సర్వే చేసినప్పటికీ action తీసుకోలేదని తెలిసింది అక్కడ ఎలక్ట్రిసిటీవస్తే మోటపెట్టుకొని పంట పండించగలరు వాటిని గురించి తగిన శ్రద్ధతీసుకొని చేకూరుస్తారని ఆశతో విరమిస్తున్నాను

శ్రీ కె కృష్ణమూర్తి (హరిశ్చంద్రపురం) —అధ్యక్షా, నాకు ఇదే మొదటి సారిగా లభించిన అవకాశమైనందున ఏకగ్రీవంగా ఈ సభకు స్పీకర్‌గా ఎన్నుకోబడిన సుబ్బారెడ్డి గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు గవర్నరుగారి ప్రసంగం రెండు కూడా చాలా అసంతృప్తికరంగా ఉంది అది చప్పగాఉందని అనుకోవడం పరిపాటి అయిపోయిందని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు బడ్జెటు ప్రసంగం అంతా రెండు చప్పగా ఉందని మనవి చేస్తున్నాను మనకు ఉన్న resources బట్టి అవసరాలను బట్టి బడ్జెటు సాధారణంగా తయారుచేసుకోవాలి తలకుమించిన బడ్జెటుకాని అవసరాలకు సరిపడని బడ్జెటుకాని పనికి రాదని మనవిచేస్తున్నాను శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి చాలాకాలంగా అనుకుంటున్న వంశధారా ప్రాజెక్టు గురించి బడ్జెటులో ప్రస్తావన లేకపోవడం చాలా శోచనీయమైన విషయం నీటివనరుల విషయంలోనైనా వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వబడ్డంలేదు. అధిక ధరలనేవి మన రాష్ట్రంలోనే కాకుండా దేశంమొత్తం మీద ఉంటూఉన్నవి అధిక ధరలు అరికట్టడానికి ఏ చర్యలు తీసుకోవాలనేది ముఖ్యమైన విషయం ఉత్పత్తిచేయాలని ప్రభుత్వం చెబుతోంది ఉత్పత్తి పెంచడానికి కావలసిన అన్ని సదుపాయాలు కలిగించే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది ముఖ్యమైన నీటి సదుపాయాలు, ఎరువులు రైతులకు కావలసిన అప్పులు సరిగా అందేటట్లుగా

ప్రభుత్వం చూడాలి ఈ నాడు కో-ఆపరేటివు వ్యవస్థ సక్రమంగా పనిచేయలేదని యే వ్యక్తి అయినా శాసన సభ్యులలో కొంత మంది అయినా చెప్పగలరని అనుకుంటున్నాను కో-ఆపరేటివు సొసైటీలు సక్రమంగా యెవరికి డబ్బు అవసరం ఉందో వారికి అందచేయలేదు యెక్కువ స్థోమతు ఉన్నవారికే పరపతి కలిగినవారికే పరపతి సంఘాలు పనిచేస్తున్నాయి సాధారణవ్యక్తికి పనిచేయడం లేదు, ఉత్పత్తి పెంచాలని ఊరికే నినాదాలు యివ్వడం వల్ల ఉత్పత్తి పెరగదు ధరలను అరికట్టడం అసంభవం ప్రభుత్వంలో ఉన్న ప్రతి సంస్థకు చెందిన మంత్రి వర్యులు చాలా జాగ్రత్తగా పని చేయాలని నేను మంత్రులందరిని ప్రార్థిస్తున్నాను ముఖ్య మంత్రిగారు తమ బడ్జెటులో పరిశ్రమలకు చాలా తక్కువగా ప్రాధాన్యత యిచ్చినట్లు బడ్జెటు చెబుతున్నది ముఖ్యంగా చేనేత పరిశ్రమకు, మత్స్య పరిశ్రమకు ప్రాధాన్యత యివ్వాలి శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు చాలా సముద్రతీరం ఉంది మత్స్యపరిశ్రమ అభివృద్ధికి శ్రీకాకుళం జిల్లా ప్రత్యేకస్థానం వహించగలదని భావిస్తున్నాను యెందుకంటే శ్రీకాకుళం జిల్లాలో శ్రీకూర్మం నుంచి సోంపేట వరకు సముద్రతీరంతో మత్స్యపరిశ్రమకు అనుకూలం అయివుంది ప్రభుత్వం వెంటనే మత్స్యపరిశ్రమ అభివృద్ధికి లోన్సు యిచ్చి వలలు—తెప్పలు కొనడానికి ఆర్థిక స్తోమతు కలిగించాలి ఆ ప్రాంత ప్రజలు వోటరు లిస్టులో పేర్లు ఉన్నప్పటికి పోలింగు నాటికి వోటర్లు కనిపించలేదు ఎందుకంటే అక్కడ ఉన్న కరువుకాటకాలలో పనిచేయలేక భిలాయి, కలకత్తా మొదలగు ప్రాంతాలకు వలసపోయినారు. దానికి కారణం అక్కడ ఉన్న కరువుకాటకాలని నేను ప్రభుత్వానికి చెబుతున్నాను కాబట్టి ప్రభుత్వం తొందరగా శ్రీకాకుళం జిల్లా కోస్టలు ప్రాంతం సంబంధించినంతవరకు యెక్కువగా ఫ్యామిన్ రిలీఫ్ చర్యలు వెంటనే ప్రారంభించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇప్పుడు యీ బడ్జెటులో కొన్ని తలకు మించిన విషయాలు కనిపిస్తున్నాయి ఇప్పుడు కొంత మంది కాంగ్రెసు సభ్యులు, ముఖ్యంగా అనసూయమ్మగారు సూపరు బజారు కల్పలత అని చెప్పారు నిన్న నేను సూపరు బజారు వెళ్లడం తటస్థించింది అక్కడ ఉన్నటువంటి రేట్లను పరిశీలిస్తే పైన ఉన్న రేట్లకు పెద్ద వ్యత్యాసం కనిపించలేదు అక్కడ ఒక ప్రయివేటు అధ్వర్యాన ఉంచితే యింతమంది పనులు చేసే వర్కర్సు ఉండవలసిన అవసరం లేదు ప్రయివేటు వ్యక్తికి యిచ్చినట్లయితే యింతమంది ప్రత్యేకమైన సిబ్బంది అవసరం ఉండేది కాదు ఇప్పుడు బిల్లు వ్రాయడానికి ఒక గుమాస్తా చొప్పున ఉన్నారు సిబ్బందిపైన నెలకు 44 వేల రూపాయలు ఖర్చు పెట్టారని గుర్తించాను సిబ్బంది జీతాలు క్రింద 44 వేల రూపాయలు పోతే లాభం యెంత ఉంటుందో ప్రభుత్వం గుర్తించుకోవాలి ఇటువంటి సూపరు బజారులను పెట్టినంతమాత్రాన ధరలు తగ్గించలేము, సామాన్య ప్రజలకు ఉపయోగపడదు అని మనవిచేస్తున్నాను ఇంకొక విషయము బంజరు భూములను పంచాలని 15 సంవత్సరాలనుండి నినాదాలు వినిపిస్తున్నాయి. ఎంతవరకు పంచారో ప్రభుత్వానికే తెలియాలి, శ్రీకాకుళం జిల్లాలో పేద ప్రజలు, హరిజనులు, గిరిజనులు బంజరు భూములు ఇచ్చినటువంటి ప్రజలు చాలా తక్కువని నేను ప్రభుత్వానికి చెబుతున్నాను మరొక విషయం

చెప్పి నేను ముగిస్తున్నాను పరిపాలనలో అత్యధికమైన దుబారా జరుగుతోందని ప్రతివారు గుర్తిస్తున్నారు దుబారా అరికట్టడానికి కొన్ని చర్యలు తీసుకోవాలి మలేరియా యిరాడికేషను ఉంది అది యెందుకు పెట్టారో అర్థం కావడంలేదు యిరాడికేషను వచ్చిన తరువాత దోమలు యెక్కువయినాయని ప్రతివారు ఒప్పుకోవచ్చు ప్రొహిబిషను, మలేరియా యిరాడికేషను తీసివేస్తే చాలా మంచిదని మనవిచేస్తున్నాను దానిని మునిసిపాలిటీలలో ఉన్న హెల్తు డిపార్టుమెంటుకు అప్పచెబితే యిరాడికేషను ప్రోగ్రాం లేకుండా పొదుపుకి కొంత అవకాశం ఉంటుంది ప్రభుత్వం మనిషికి కావలసిన బేసిక్ నీడ్స్ తినడానికి తిండి, కట్టడానికి బట్ట ఉండడానికి యిల్లు యివి దొరికేటట్లు చేసి సామాన్య మానవుని జీవిత ప్రమాణాన్ని పెంచడానికి వెంటనే చర్య తీసుకోవాలని నేను వినయ పూర్వకంగా ముఖ్యమంత్రి గారిని ప్రార్థిస్తూ యీ అవకాశం యిచ్చిన అధ్యక్షుల వారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ విరమిస్తున్నాను

శ్రీ ఎస్ రాఘవరెడ్డి (నక్రేకల్) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెటులో ఒక దిక్కు గవర్నరు ప్రసంగంలో రాష్ట్రంలో అనావృష్టివల్ల పంట దెబ్బ తింది, యితర రాష్ట్రాలకు యెగుమతి చేసేది తగ్గింది, ధాన్యసేకరణ కూడా తగ్గిందని చెప్పారు కాని అనావృష్టివల్ల యేర్పడిన పరిస్థితులకు యేమి నివారణోపాయములు చేసినది చెప్పలేదు నల్లగొండ జిల్లా గత మూడు సంవత్సరాలుగా కరువుకు గురి అవుతున్నది పోయిన సంవత్సరం అక్కడ శిస్తులు మాఫ్ చేశారు పంటలు చాలా దెబ్బ తిన్నవి పశువులు మేత లేకుండా 25 వేలు పశువులు చనిపోయాయి ప్రభుత్వం దాని విషయంలో శ్రద్ధ తీసుకోవాలి గ్రామాలలో ధాన్యం సప్లయిలేమి ఆ విషయం కలెక్టరు గారి దృష్టికి తెస్తే 500 రేషను షాప్సు ఓపెన్ చేస్తామని 500 గ్రామాలలో ఓపెన్ చేశారు ప్రతి తాలూకాలోను 120 రేషను షాప్సు ఉంటే 10 షాప్సు పని చేయడం లేదు ధాన్యం సప్లయి యెట్లా ఉంది అంటే మనిషి ఒక్కంటికి రోజుకు 200 గ్రాములు చొప్పున యిస్తే వెయ్యి జనాభా గలిగిన గ్రామానికి 200 క్వింటాల్సు కావలసి ఉండగా మూడు నాలుగు వేల జనాభా గలిగిన గ్రామాలకు 20 క్వింటాల్సు యిచ్చి మన పని పూర్తి అయిపోయిందనుకొంటే యిప్పుడు రూపాయినుండి రూపాయపావలాకు కూడా బియ్యం దొరకని పరిస్థితి ఉంది ఆ జిల్లాలో 20 వేల వరకు మోటలు గల వ్యవసాయ బావులున్నాయి బావులలో నీరు లేక యిప్పుడున్న స్టాండింగు క్రాపు 10 వేల యెకరాల పంట దెబ్బ తిన్నది, యెండిపోయింది అని అక్కడ అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికి దానిపైన యే విధమైన సహాయంగాని సహాకార చర్యలు గాని తీసుకోబడ లేదు మంచి నీటికి కూడా యిబ్బంది పడవలసి వస్తోంది మైళ్ల కొద్దీ వెళ్లి మంచినీటిని తెచ్చుకొనవలసి వస్తున్నది నేషనల్ హైవేస్ మీద ఉన్న నార్కట్‌పల్లి వగ్గర బస్సులకు నీళ్లు దొరకకపోతే బండ్లపైన తెప్పించి పోయడం జరుగుతున్నది ఈ విధముగా గ్రామాలలో మంచినీటి కొరత చాలా తీవ్రంగా ఉంది ఆహారధాన్యాల కొరతవల్ల ప్రతి గ్రామం నుంచి 50 మంది వంద కుటుంబాలు వలసపోతున్నారు. తక్షణమే కరువు సమస్యకు

సహాయం చేయకపోతే చాలా పెద్ద నష్టం జరిగేటటువంటి పరిస్థితి అక్కడ ఉంది ప్రతి సంవత్సరం ఫ్యామిన్ రిలీఫ్ వర్క్సు గురించి జిల్లా పరిషత్తుకు 12 లక్షలు యిచ్చింది రిలీఫ్ వర్క్సు చేయడానికి 20 లక్షలు శాంక్షను చేశారు వర్కు జరిగింది 12 లక్షలు పేమెంటు చేశారు 8 లక్షలు పేమెంటు లేకుండా ఉన్నది జనం పనిలేకుండా ఉన్నారు గత సంవత్సరం బాకీ ఉన్న 8 లక్షలు చెల్లించాలి ఇప్పుడు పని లేకుండా ఉన్నవారికి పని కల్పించడానికి యేమి ప్రయత్నం చేస్తారో అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను

Famine relief works క్రింద యిచ్చిన డబ్బు రోడ్సు వేయడము కొరకు ఖర్చు పెట్టినా 8 లక్షల రూపాయలలోను సగము కూడా కూలీలకు చెందలేదు కంట్రాక్టర్లకు పోయే పద్ధతిగా వుంది Famine relief క్రింద యిచ్చిన డబ్బు ఆ జిల్లాలో వున్న 20 వేల బావులను లోతు చేయడానికి ఉపయోగించిన యెడల 10 వేల ఎకరాలలోని పంట ఎండి పోకుండా వుండేది రైతులకు తక్కావీ ఋణాల రూపములో ఇచ్చినా చెల్లించడానికి రైతులు సిద్ధముగా వుండెవారు కొంతమంది కంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వర్క్సు అని చెప్పి ఏదో కొంత మట్టి పోసిరి వర్షము వస్తే కొట్టుకొని పోయే విధంగా పనులన్నీ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వము గుర్తించి బావులు లోతు చేయడానికి డబ్బు ఇస్తే food problem solve అవుతుంది Labour ని feed చేయడానికి అవకాశము వుంటుంది ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది ప్రభుత్వము వెంటనే కరువు ప్రాంతాలలో సహాయము చేయకపోతే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వుందని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తూ ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెల్పుతూ శలవు తీసుకొంటున్నాను

سری ام - ایم - هاسم - ( آصف نگر) حناب صدر - حیف منسٹر صاحب نے حو نحٹ بیس کیا ہے مں اسکی تائید کرتے ہوئے حید باس هاور کے سامنے لانا حاهتا هوں -

حناب صدر - آح تقریباً دو تیں سال سہر حیدر آباد میں حاگیرداریاں اور منصب کے حانے کے بعد حب بیرورگاری بڑھگئی تو هماری سرکار نے اولڈ ایج پنشن کی منطوری دیکر نے بس لاچار محبور اور بے سہارا لوگوں کے لئے رندگی کا سہارا فراهم کیا - اسکی وجه سے سہر حیدر آباد میں حو تصورات اور حو احساسات پیدا هوئے وه یه هوئے که هر عریب هماری سرکار کو دعائیں دے رها ہے مگر آح وه رقم کس وجه سے رکی هوئی ہے معلوم نہیں - باره سو لوگ ایسے هیں حںکو ابتک وه رقم نہیں ملی ہے - بہت سے لوگ ایسے هیں حںکو ملنا حاهئے مگر ابتک نہیں ملی ہے - مں سدت کے ساتھ ریکویسٹ کرونگا که حلد سے حلد اس رقم کی احرائی کی منطوری دیکر ان عریب و بے سہارا لوگوں کی رندگی کو سہارا دیا حائے - اگر حلد منطوری هوحائے تو ان عریبوں کی رندگی کا سہارا هوجائیگا - ان امپلائمنٹ کو دور کرنے کیلئے کئی سنٹرس شہر میں کھولے گئے

ہیں - لگانے بنانے کیلئے اور مقویے کا کام کئی محلوں میں ہورہا ہے مگر معلوم ہوں کہ بد قسمتی سے پھر سے کیوں رکاوٹ آرہی ہے اس کام کو سب سے زیادہ سے زیادہ رقم دیکر کیا جائے تو اسکے رزلٹس اسکے نتائج اچھے ہونگے - دوسری چیزوں کے لئے ہماری سرکار جو زیادہ سے زیادہ پیسے دی ہے ٹھیک کام نہ ہونے کی وجہ سے وہ رقم خراب ہوگئی ہے مگر یہ سٹرس جو کام کررہے ہیں اسکے نتائج بہتر پیدا ہورہے ہیں - اسلئے ایسے سٹرس کو مزید پھیلانا چاہئے کیونکہ وہ بیروزگاری کو دور کرنے کا باعث بن رہے ہیں - بیروزگاری کی وجہ سے کافی محلوں میں لوگ متاثر ہیں جلد سے جلد کوئی ایسا قدم اٹھانا چاہئے جس سے بیروزگاری کا انسداد ہو ورنہ لوگ اس بات کو ایسے مسائل کو لیکر بڑھے ہیں

میں کہونگا کہ شہر حیدرآباد میں جو ہنگامے ہوئے ہیں اسکے بارے میں سرکار کے سامنے ادھکسا کے سامنے کہونگا کہ اس قسم کی فرقہ پرستی کو دبانا چاہئے۔ غیر ذمہ دار قسم کی جو تقریریں ہو رہی ہیں اسکے نتائج اچھے نہ ہونگے۔ چھوٹے چھوٹے جھگڑے ہوتے ہیں - چھوٹے چھوٹے معمولی واقعات غیر کمیونل ٹائپ کے ہوتے ہیں تو کم زور خیال کے لوگ لڑ لیتے ہیں - اسکے بعد جب اس قسم کی تقریریں ہوتی ہیں تو شہر میں ایک فضا پیدا ہوجاتی ہے کہ یہ فرقہ وارانہ لڑائی ہے - جب ایسا شور و غل ہوتا ہے تو بڑے بڑے بیانات اخبارات میں آتے ہیں - اسکے بعد مسلمانوں کی طرف سے کوئی وکیل بنکر کھڑے ہوجاتے ہیں اور ہندوؤں کی طرف سے کوئی وکیل بنکر کھڑے ہوجاتے ہیں - ادھکسا میں کہونگا کہ مسلمانوں کی طرف سے کسی وکیل کی ضرورت ہے اور نہ ہندوؤں کی طرف سے کسی وکیل کی ضرورت ہے بلکہ سرکار خود موجود ہے پولس خود موجود ہے - چاہے ہندو ہوں چاہے مسلمان ہوں جو کوئی بد امنی پھیلائے اسکو گرفتار کرکے سزا دینی چاہئے ورنہ فرقہ پرست اٹھیں گے اور مسلمان ہے تو ہندو کی زیادتی ہے کہیگا اور ہندو ہے تو مسلمان کی زیادتی ہے کہیگا - ایک طرف فرقہ پرست تو دوسری طرف سے بھی کوئی فرقہ پرست اٹھیگا اسلئے اسکو دبانا چاہئے -

پرسوں ہی بازارگھاٹ میں جو واقعہ ہوا پولس کے ساتھ میں رات کے تین بجے تک وہاں رہا ہر ایک کی حفاظت کرتے ہوئے وہاں ساتھ تھا - وہاں جن سکھوں کی طرف سے کوئی تھے اور نہ اتحاد المسلمین کی طرف سے کوئی تھے - میں اور لا اینڈ آرڈر کے منسٹر باتیڈو ساتھ پھرتے ہوئے اچھی طرح سے انتظامات کئے ہیں - خلوص پرسنل طریقہ سے کیا گیا ہے - اس مقام پر ویریا وستیا کے ہاتھ سے اسٹیبنگ ( stabbing ) کیجارہی ہے - وہاں نیوٹرل اٹماسفیر پیدا کیا گیا ہے -

شہر میں بھی اس قسم کے واقعات کی کوشش کیگئی ہے - ہماری سرکار کے سامنے یہ چیز لاونگا کہ پولس کی طرف سے اور سرکار کی طرف سے جو اس کے انتظامات کئے جارہے ہیں اسمیں کسی جماعت کو دخل دینے کی ضرورت نہیں ہے ورنہ اس قسم کا شور و غل پیدا ہوگا (The bell was rung) -

پانچ منٹ مجھے اور دئے جائیں تو مناسب ہے - اس قسم کی

श्री जगा रेड्डी।(परकाल) —हाशम साहब श्रीमानजी न अपने भाषण मे यह कहा कि जिस समय यह शोर गुल हुआ न वहा जनसघ था न मुसलिम लीग थी। इस प्रकार उन्हो ने भाषण किया है और जनसघ को कम्युनल रूप में अध्यक्ष महोदय के सामने रवा है। वासतव मे देखा जाये तो वहा एक बजे तक हमारे दो एम एल मीज और हमारे सगठन के काय दर्षी थे। हाशम साहब भी थे। दोनो को एक जगह करके वहा का वहा छोड दिये है। इस प्रकार जनसघ को कम्युनल रूप मे पेश करना यह कहा तक सच है मैं इसके लिये पई ट आफ आरडर (Point of order) पेश करता हू।

سری ایم - ایم ہاشم - ادھکشا - میں یہہ کہہ رہا تھا کہ ایسی صورتوں میں فرقہ پرست ابھرتے ہیں - چاہے وہ جن سنگھ ہوں یا اتحادالمسلمین ہوں - کوئی ہو یا ہم خود کیوں نہ ہو - ایک شخص ختم ہونے کے بعد ایک عورت بیوہ ہونے کے بعد - اسکا سہاگ لٹنے کے بعد ایک شخص تباہ ہونے کے بعد کیا اسکے گھر میں چین نصیب ہوسکتا ہے محض بحث کرنے سے مسائل حل نہیں ہونے والے ہیں - یہہ مسئلہ حل کرنا چاہتے ہیں تو دلوں میں جو دشمنی ہے - دلوں کی گھرائیوں میں جو نفرت آئی ہے اسکو نکالنا چاہئیے - ہم آپ چاہیں ان کے دلوں سے اس دشمنی اور نفرت کو دور کرسکتے ہیں - بڑی بڑی تقریریں کریں اور ایک دوسرے پر الزامات لگائیں تو مسائل حل ہونے والے نہیں ہیں - مثلاً "الف" ہے تو وہ "ب" پر کمیونلیزم کا الزام لگائے اور "ب" "الف" پر کمیونلزم کا الزام لگائے تو اس سے فائدہ نہیں ہے - کمیونلزم کو دور کرنے کی بجائے اس پر گھاس پر تیل ڈالکر آگ لگائیں تو کمیونلزم دور نہیں ہوسکتا - اس کی راہ ہموار کرنے کی کوشش کرنی چاہئیے - میرا مقصد یہہ ہے کہ بڑی بڑی تقریریں کرنے سے کام نہیں چلتا چاہے وہ کسی جماعت کی طرف سے کیوں نہ ہو - اسطرح کمیونلیزم کو دور نہیں کرسکتے - دلوں کو نفرت کو دور کرنے کیلئے کام کرنا چاہئیے - انکے دکھہ درد کا وہ خیال رکھیں - آپکو یہہ خیال رہے کہ ان پر کوئی ظلم نہو - انہیں یہہ خیال رہے کہ آپ پر کوئی ظلم نہو - انکے تکالیف کا آپکو احساس ہو - آپکے تکالیف کا انکو احساس ہو ایک فرقے کے بارے میں شور و غل کریں تو دوسرا بھی متاثر ہوتا ہے - او

حوالاً اسطرح کا شور و غل وہ بھی شروع کرتا ہے - اس طرح یہہ طویل کہانی کبھی ختم ہو گی - غریبوں کی زندگی، عورتوں کا سہاگ برباد کرنے کی کوشش نہ کرنی چاہئیے - ایسے لوگوں کو چاہے کسی فرقے کے ہوں - کسی جماعت کے ہوں خود ھاسم کیوں نہ ہو اگر غلط کام کررہا ہے تو گرفتار کرکے اسکو سزا دینی چاہیے - ورنہ ہوگا یہہ کہ ایک طرف ھاسم چلائیگا تو دوسری طرف دوسرا چلائیگا -

(The Bell was rung)

میں ممنون ہوں کہ آپ نے مجھے تقریر کا موقع دیا -

శ్రీమతి ఆర్ రత్నమ్మ (రామాయంపేట) — అధ్యక్షా, రామాయంపేట గ్రామానికి ఇంతకు ముందు ఎన్నికల సమయంలో ఎలక్ట్రిసిటి సబ్ స్టేషన్ ఇచ్చారు, అది ఇచ్చి 5 సంవత్సరాలు అయినది వైర్స్ తెచ్చి ఈ గ్రామం నుండి ఆ గ్రామానికి, ఆ గ్రామాన్నుండి ఈ గ్రామానికి త్రిప్పుతారు కాని పని జరగడంలేదు ఈ సబ్ స్టేషన్ కొరకు నేను చీఫ్ ఇంజనీర్ గారిని కలవటానికి సంగారెడ్డి వెళ్లాను రామాయంపేటకు 2 ఫర్లాంగుల దూరంలో నార్సింగ్ అనే గ్రామం వుంది అక్కడినుంచి వెల్దుర్తి అనే గ్రామానికి ఎలక్ట్రిసిటి ఇచ్చారు కాని అక్కడ బావులకు ఇవ్వలేదు బావులకు ఇవ్వాలని నేను ముఖ్యమంత్రిగార్కి చెప్పాను అక్కడ రెండు బావులకు శాంక్షన్ చేశారు కాని మిగిలిన గ్రామాలలో 50 బావులు వున్నాయి అక్కడ షెడ్స్ వేసుకొని ఆయిల్ ఇంజన్స్‌తో నడుపుకొంటుంటే ఎక్కువ ఖర్చు అవుతున్నది. సమితి ప్రెసిడెంట్స్‌కు చెబితే వినిపించుకోవడంలేదు అక్కడ ప్రతి గ్రామానికి విద్యుచ్ఛక్తి అవసరమని ప్రతిసారీ మనవిచేస్తున్నాను రామగుండం నుండి సబ్ స్టేషన్ వస్తుందని పెద్దలు చెప్పారు మెదక్‌కు నిజాంసాగర్ నుండి వచ్చింది మెదక్‌కు రామాయంపేటకు వున్నదూరం చాలా తక్కువ మెదక్‌కు దగ్గరగా వున్న మాచారం గ్రామానికి వచ్చి అక్కడకు 2 ఫర్లాంగుల దూరంలో వున్న మా గ్రామానికి రాకపోవడానికి కారణం ఏమిటో తెలియదు జె వి నరశింగరావు గారున్నప్పుడు వారితో వెళ్లి చెప్పుకొన్నాను అయినా మా గ్రామానికి రాకపోవడం మా దురదృష్టమేమో మాకు అర్థం కావడంలేదు డిఫెన్స్‌కు ఒక ప్రోగ్రాం పెట్టి ముఖ్యమంత్రిగారిని రామాయంపేట తీసుకువెళ్లాము ఇందిరాగాంధీగారు వచ్చినప్పుడుకూడా చూశారు ఆ గ్రామానికి విద్యుచ్ఛక్తి రాలేదని వారికీ తెలుసు నరశింహారెడ్డిగారు చనిపోయిన తరువాత నేను అన్ని గ్రామాలకు తిరగలేకుండా వున్నాను మొన్న ఎన్నికలప్పుడు ప్రతి గ్రామం చూశాను ప్రతి గ్రామంలోనూ ఇబ్బంది వుంది వ్యవసాయదారులు దెబ్బ తింటున్నారు వారు వ్యవసాయం చేయలేకుండా వున్నారు వారికి ఏమి సమాధానం చెప్పాలో నాకు తెలియడంలేదు వెల్దుర్తి గ్రామంలో 20 బావులకు ఎలక్ట్రిసిటీ ఇస్తే ఎంతో మంది వ్యవసాయం చేసుకొని బాగుపడతారు వెల్దుర్తి గ్రామానికి ఇచ్చి కొరివిపల్లి గ్రామానికి ఆపేశారు అక్కడ గిర్నికి ఇచ్చి మిగిలిన వాటిని వదిలేశారు నిజాంసాగర్ నుండి వచ్చే విద్యుచ్ఛక్తి రామాయంపేటకు సప్లయి

కాదని చెప్పారు మాచారం గ్రామానికి అవుతుందని చెప్పారు రామగుండం నుండి వచ్చేది రామాయంపేటకు, సిద్దిపేటకు వస్తుంది వైర్స్ లేవని, ట్రాన్స్ ఫార్మర్స్ లేవని ఆ గ్రామాలకు ఇవ్వకుండా ఆపడం మంచిది కాదని మనవిచేస్తున్నాను మెదక్‌లో గోపాలస్వామి దేవాలయం వుంది సదాలక్ష్మిగారు మంత్రిగా వున్నప్పుడు దానికి ఎక్కువ డబ్బు కేటాయించారు అక్కడే పంచ ముఖ హనుమాన్ గుడి వుంది అది 30 గ్రామాలకు మధ్యలో వుంది. దానికి కూడ డబ్బు ఇవ్వవలసిందని సదాలక్ష్మిగారిని అడిగితే ఇవ్వను అని అన్నది అది చాలా శ్రేష్టమైన గుడి శిథిలావస్థలో వున్నది ఇదివరలో లక్షలాది ప్రజలు ఉత్సవాలు చేసేవారు అది పాడై పోయిన పరిస్థితిలో వుండబట్టి ఇప్పుడు మానేశారు దాని విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను ప్రతి నియోజకవర్గంలోనూ హరిజనులు, బీద ప్రజలు వున్నారు వారికి ఇండ్లు లేవు కాలిపోయిన ఇండ్లకు 50 రూపాయల చొప్పున ఇవ్వబడి ఇప్పుడు ఆపేశారు అప్పుకు తెచ్చుకొన్న డబ్బుకు వడ్డీ కట్టలేక బాధపడుతున్నారు కనుక వారి ఇండ్ల కొరకు సహాయం చేయాలని కోరుతున్నాను ఇంకా అనేక మంది గుడ్డివారు దిక్కులేనివారు, అనాథలు వున్నారు వారికి బ్లాకుల నుండి డబ్బు ఇస్తారంటారు మేము పై ప్రెసిడెంట్స్‌ను అడిగితే మీరు శాసనసభలో అడగరాదా అంటారు కాని వారు డబ్బు ఇవ్వడం లేదు ఎందుకు ఇవ్వరని అడిగితే మాకు డబ్బు రావడంలేదని అంటున్నారు ప్రజలు మాత్రం ఎమ్ ఎల్ ఏ, లు తింటున్నారని అనుకొంటున్నారు ఇదివరకు వారికి 18 రూపాయలు ఇచ్చేవారు దానిని ఎక్కువ చేసి వారికి సక్రమంగా డబ్బు అందించే ఏర్పాట్లు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి రామారావు (సికిందరాబాద్ – కాంటోన్‌మెంట్) —అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన Budget ను బలపరుస్తూ, ఆ Budget పైన కొంత చర్చించాలని అనుకొంటున్నాను ఆ Budget నా నియోజక వర్గమైన Cantonment కు ఎంతవరకు అందుబాటులో ఉన్నదో ఆలోచిస్తే ఆ Budget Cantonment area కు ఏవిధమైనటువంటి సహాయంగా లేదు. Cantonment area Military area Cantonment ప్రజలు అటు Municipal areaలో లేరు ఇటు జిల్లా పరిషత్తులో లేరు Cantonment areaలో ఉన్న లక్షలాది జనాభా, ఎన్నో సంవత్సరాలనుంచి, వారిబాగోగుల కోసం బాధపడుచున్నారు అదీగాక Cantonment Budget, Deficit Budget దానికి గవర్నమెంటు Level నుంచి ఏవిధమైన సహాయం లేకపోవటం వల్ల, అక్కడి ప్రజలకు, ఏవిధమైన సౌకర్యాలు లేవు కాబట్టి Cantonment areaలో ఉన్న ప్రజలను Municipal areaలో కలిపితే చాలా బాగా ఉంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎప్పుడో British వారి కాలంలో ఉండే Jurisdiction అంటే 1954 Act ఇంకా అమల్లో పెట్టడమా? అక్కడి పరిస్థితి ఎట్లా ఉన్నదంటె ఇల్లు కట్టుకోడానికి permission దొరకదు కట్టె మీద కట్టె పెడితే Cantonment areaలో crime అవుతుంది Cantonment area ప్రజల బాధ ఇంతింత కాదు అందుచేత, ఆ ప్రజలను

మొత్తంగా Municipal areaలో అయినా కలపండి, లేకపోతే జిల్లా పరిషత్తు areaలో అయినా కలపండి ఏదో ఒక Jurisdictionలోకి తేవాలి, లేకపోతే, Cantonment areaకు ప్రత్యేకమైన Budget గవర్నమెంటు కేటాయించి ప్రతి సంవత్సరం Cantonment area authoritiesకి ఒప్పగించి ఏదో ఒక సహాయం చేస్తేనే అక్కడి ప్రజలకు క్షేమం కలుగుతుంది తర్వాత హరిజన Welfare విషయంలో ప్రభుత్వం దృష్టికి కొన్ని తీసుకురావాలి నిజంగా ఈ దేశంలో ఉన్నటువంటి హరిజన జనాభా దాదాపు 50 లక్షల మంది ఉన్నారు ఈ 50 లక్షల మంది అభివృద్ధి కొరకు గవర్నమెంటు, First Plan, Second Plan and Third Planలలో కొన్ని కోట్లు ఖర్చు పెట్టింది ఈ ఖర్చు అయిన డబ్బు అంతా కూడా వారికి ఏవిధంగా, ఏప్రకారంగా ఉపయోగించబడ్డది వారి Socio-Econamic Survey ఎప్పుడైనా ప్రభుత్వం conduct చేసిందా? ఈ హరిజన జనాభాలో ఎంత వరకు Education Sector పెరిగింది Agriculture Sector పెరిగింది Indistrial Sector పెరిగింది Housing Sector పెరిగింది ఎంత వరకు ఇతర జాతుల Level వరకు వచ్చింది అనేటటువంటి Survey గవర్నమెంటు చేయకపోవటం విచారకరమైన సంగతి, Socio-Economic Survey ప్రతి సంవత్సరం కూడా గవర్నమెంటు Conduct చేయాలి ఈ Statistics మొత్తం పైన ఈ జాతిని చూడాలి ఈసారి చేయిస్తాం, ఈసారిచేయిస్తాం అని చెప్పటమేగాని, ఇంతవరకు ఏమిచేయలేదు. చేయించలేదు గవర్నమెంటు ఈ జాతిని ఎంత వరకు ముందుకు తీసుకుపోతున్నది Social Welfare Department ఒక్క Education facility మాత్రమే వారికి ఇస్తున్నది ఎన్ని రంగాలలో వీరు హరిజన జాతిని ముందుకు తీసుకు పోతున్నారు ఎంత డబ్బు ఖర్చు పెట్టుతున్నారు కేవలం Educationకి మాత్రమే Social Welfare Department ద్వారా డబ్బు ఖర్చు పెట్టుతోంది Econamic Point of viewలో చూస్తే ఇంకా డబ్బు తక్కువ చేయాలంటే,— Social Welfare Depatment వారు Establishment క్రింద 14, 15 లక్షలు ఖర్చు చేస్తున్నారు ఇదంతా నిష్ప్రయోజనమని చెబుతున్నాను Paper Transaction తప్ప, ఈ Social Welfare Department ఏమీ Executive Work చేయటంలేదు ఈ డబ్బు అంతా కూడా Education Departmentకి కేటాయించి, ఈ హరిజనులకు Scholarships ఇస్తే, ఈ Establishment Charges అన్నీ తగ్గిపోతాయి. Land Acquisitionకు 80 లక్షల రూపాయలు కేటాయించారు అది Revenue Departmentకి అప్పగిస్తే, ఆ Revenue Department హరిజనులకు భూములు కేటాయిస్తారు ఈ Social Welfare Departmentని కేటాయిస్తే, గవర్నమెంటుకి ఎంతో లాభం ఉంటుందని చెబుతున్నాను నిజంగా Social Welfare అంటారా — అన్ని రంగాలలో హరిజన, గిరిజన, ఈ వెనుకబడినవిమోచన జనాన్ని బాగుచేయాలని అనుకొంటారా —గవర్నమెంటు declare చేసిన Policy ఏది అయితే ఉన్నదో— 15 % Budget పైన ఖర్చు పెడతాం అని declare చేసింది. అదే విధంగా Agriculture Sector నుంచి 15 %. Housing Sector నుంచి 15%.

Industrial Sector నుంచి 15 % అదే విధంగా అన్ని Departments నుంచి 15 % తీసి Social Welfare Departmentకు ఇస్తే. అప్పుడు Social Welfare Department 15, 20 కోట్ల రూపాయిలు పెట్టుకొని, ఈ పడి పోయిన జాతులకు సేవ చేయగలుగుతుంది ఏదో Eductionకు కొంత డబ్బు Social Welfare Departmentకు ఇస్తే, అది ఏమీ చాలదని. దాని కోసమే Social Welfare Department అనవసరం అని భావిస్తున్నాను.

Prohibition విషయంలో కొంత చెప్పాలని అనుకొంటున్నాను Prohibition తీసి వేయాలని కొంత మంది మిత్రుల అభిప్రాయం Prohibition తీసివేయాలని చేసిన సంతకాలలో నాసంతకం మాత్రం లేదు నిజంగా పడిపోయిన జాతులు త్రాగు తున్నటువంటి డబ్బే ఈనాడు ప్రభుత్వానికి వస్తున్నాటువంటి ఈ రూ 12, 13 కోట్ల డబ్బు

"లక్షాధి కారులు భిక్షాధి కారులు అయిరి, ఈ మద్య పానకంబు మహిమ వలన" అనేటటువంటి పద్యం మనకు ఉంది హరిజన, గిరిజన, పడిపోయినటువంటి వారు తాగిన డబ్బు ఇది నిజంగా Prohibition లేదు అమల్లో లేదు దానికి ప్రభుత్వమే జవాబుదారి ప్రజల యొక్క జవాబుదారి కాదు Illicit drinks ఎట్లా increse అవుతున్నదంటే. మీరు చూచి కూడా చూడకుండా, విని కూడా విన కుండా ఉంటున్నారు కాబట్టి Prohibition అనేది ఆంధ్రలో ఎలా ఉన్నదో, అదే ప్రకారంగా తెలంగాణాలో కూడా పెట్టాలని చెబుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ సి జంగారెడ్డి —అధ్యక్షా, చాలామంది సభ్యులు మాట్లాడారు వ్యవసాయ రంగాన్ని గురించి 2 మాటలు చెప్పి ఊరుకుంటాను వ్యవసాయ రంగానికి ప్రప్రథమముగా నీరు అవసరం, దానికి చిన్న నీటివనర్లు ఎంతైనా అవసరం కాని మనదృష్టిఅంతా పెద్దప్రాజెక్టులమీద ఉంది పెద్ద projects సరిఅయిన Timeకు పూర్తిగాక, దానిమీద పెట్టిన డబ్బుకు వడ్డీ పెరుగుతూ, అది complete గాక నానా ఇబ్బందులు పడుతున్నాం, కాబట్టి చిన్ననీటి వనర్లవైపు దృష్టి మళ్లించి 15, 20 సంవత్సరాల క్రిందట తెగిపోయిన చెరువులు కుంటలు వైపు మనదృష్టిని మళ్లించనట్టయితే, చిన్న మొత్తంలో దాదాపు 10, 20 వేలతోటి మాతాలూకాలో ఉన్న 5, 6 చెరువులు బాగుచేస్తే దాదాపు వేయి ఎకరాల వరకు సాగు చేసే వీలు కలుగుతుంది కాపుపల్లి అనే గ్రామంఉంది ఆ గ్రామములో ఒక 5 వేలుపెట్టి ఒక మోట కట్టినట్లు అయితే, దానిక్రింద 2వందల ఎకరాలు సాగు అవుతుంది మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత పరకాల తాలుకాలో ఉన్న చలవాగు ప్రాజెక్టు నిర్మించారు ఆ చలివాగు ప్రాజెక్టువల్ల 5 గ్రామాల ప్రజలు నిరాశ్రయులై కేవలం ఇళ్లు మాత్రము ఉండి పండించు కొనడానికి భూములులేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాజెక్టు 1962 లో ప్రారంభమై 64కి పూర్తి అయింది వాళ్ల భూములన్నీ మునిగిపోయాయి వాళ్లు సాగుచేసుకోడానికి భూములు లేవు గవర్నమెంటుకూడా compensation ఇవ్వక పోవడాన నానా

బాధలు పడుచున్నారు కాబట్టి వెంటనే అ కాత్రవల్లి మోట అని ఏది అయితే ఉన్నదో దానిని పూర్తిచేసి, అక్కడ భూములు మునిగిపోయిన ప్రజలకు Compensation గా డబ్బుఇచ్చి ఆ భూములు ప్రభుత్వం రేటుకు వారికి ఇవ్వాలని కోరుతున్నాను అదేవిధంగా ఎరువులగురించి చాలామంది మాట్లాడినారు ఎరువుల పంపిణీ విషయంలో, ప్రభాకరరావుగారు చెప్పిన సలహా ప్రకారం, ఉన్నటువంటి ఎరువులు ఏరైతుకైతే అవసరమో వానికి ఇస్తే అసలు అవసరము అయిన రైతులకు అవి అందడానికి అవకాశము ఉంటుంది ఈనాడు ఎరువులు పంపిణీ ఎట్లా జరుగుతోంది వరంగల్లుకు ఆరు లారీలు వస్తే తాలూకాకు ఒక లారీ చొప్పున పంపిణీ చేశారు ఏ తాలూకాలో ఏ పంట పండిస్తారు అనే ఆలోచన లేకుండా పోతోంది అదే విధంగా కేంద్రము పంపిణీలో లక్షలటన్నులు ఆంధ్రరాష్ట్రానికి ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లనుంచి యూరియా బస్తాలు బ్లాకుమార్కెట్టు రూపములో వస్తున్నాయి మాదగ్గరనుంచి బియ్యాన్ని మధ్యప్రదేశ్ కంట్రోలు ధరకు తీసుకు పోతున్నారు అక్కడనుంచి ఎరువులు వస్తున్నాయి వాళ్లకు అక్కరలేనటువంటి ఎరువులను కేంద్రప్రభుతము సరఫరా చేయడం మూలంగాను మనకు అవసరం అయినటువంటి ఎరువులను యివ్వకపోవడం వల్లను, ఇక్కడి ప్రజలు, గోదావరి, కృష్ణా నదులమీద తీసుకు రావడం జరుగుతుంది, ఈ పరిస్థితులను పరిశీలించడానికి అన్ని పార్టీలకు సంబంధించిన ఒక కమిటీని ఏర్పాటుచేసి ఏ గ్రామానికి ఎరువు కావాలో పరిశీలించాలి మిరపకాయవేసే రోజులలో వరినాట్లకు సంబంధించిన ఎరువులు, వరినాట్లకు కావలసిన సమయంలో మిరపకాయకు వేసే ఎరువులు వస్తున్నాయి. ఏ తాలూకాకు ఏ ఎరువు అవసరమో నిష్పత్తి ప్రకారంగా విభజించితే బాగుంటుంది ఉన్నటువంటి ఎరువులను సమానంగా పంచితే సరిపోతుందని చెపుతున్నాను విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో మన కాంగ్రేసు ప్రభుత్వము పక్షపాత వైఖరిని అవలంబిస్తోంది ఊళ్ళోనుంచి పోల్సు పోతాయి ఊళ్ళోనుంచి level K V lines పోతాయి 5, 10 మైళ్ళ దూరంలో పోతూవుంటే, ఏ పెత్తందారో అయితే వారి గ్రామానికి కరెంటు యిస్తారు మావూరుకు కరెంటు వస్తుందేమోనని చూస్తే రాదు వైర్సు వేసినా కరెంటురాదు. ఈ విధంగా పక్షపాత వైఖరి చూపిస్తున్నారు ఆహారరంగంలో పక్షపాతవైఖరి పనికిరాదు పండించేది జనసంఘంవాళ్లు అయినా, కాంగ్రేసువాళ్లు అయినా, కమ్యూనిస్టులు అయినా, ఎవరైనాసరే అటువంటి వైఖరి పనికిరాదని మనవి చేస్తున్నాను చేనేత సహకార సంఘాలను గురించి రిబేటు యివ్వాలని చెప్పారు మొన్న శ్రీ ప్రగడ కోటయ్యగారు 2 లక్షలు బకాయీలు వున్నాయని చెప్పారు అది రెండులక్షలో, 80 వేలో వారు చెప్పారు రిబేటును బందుచేసి complete గా రద్దుచేసి కేవలం 86 అంగుళాల పన్నా కలిగినటువంటి బట్టను మిల్లులకు కేటాయించకుండా అవిధంగా నివారించినట్లు అయితే బాగుంటుంది